


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**వైఎస్ఆర్ కడప అన్నమయ్య**

పేజీలు 8

ఆదివారం | 1 మార్చి 2026


# గల్ఫ్ దేశాలకు అక్రమ పద్ధతిలో వెళ్ళడం నేరం

**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** జీవనోపాధి, ఉద్యోగం, వ్యాపారం ఇతర ప్రయోజనాల దృష్ట్యా గల్ఫ్, ఇతర దేశాలకు వెళ్ళదలచుకున్న కడప జిల్లా వాసులు అక్రమ ఏజెంట్లు చెప్పిన మాటలు విని మోస పోవద్దని, ప్రభుత్వం ద్వారా నమోదు, రిజిస్టర్డ్ కాబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా యస్.పి నచికేత్ విశ్వనాథ్, ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో యేటా కొన్ని వేల మంది అమాయకులు కువైట్, సౌదీ, ఖతర్ ఇతర దేశాల నందు గృహ కార్మికులుగా ఇంటి పనిమనిషిగా ఇతర ఉపాధి కోసం అక్రమ పద్ధతుల ద్వారా పంపుతున్నారని ఈ విషయంలో అక్రమ ఏజెంట్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. తద్వారా వెళ్ళిన వారు విదేశాలల్లో సరియైన వసతి, భోజనం, జీతం వంటి సౌకర్యాలు అందక, విదేశాలల్లో ఉపాధి కల్పించిన వారి నుండి శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్నారన్నారు. అక్రమ పద్ధతిలో అక్రమ ఏజెంట్ల ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్ళిన వారు ఆ దేశ వీసా నియమ నిబంధనల గురించి సరియైన అవగాహన లేకపోవటం వలన అక్రమ ఏజెంట్ల వలలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.



మిగతా 2లో

# తంబళ్లపల్లికి "శంకరన్న"







**-తంబళ్లపల్లి టిడిపి పగ్గాలు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ కే..**

**-ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్న పార్టీ అధిష్టానం**

**- నియోజకవర్గంలో పార్టీకి మహర్దశ ఖాయమంటున్న తెలుగు తమ్ముళ్లు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :**

అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీలో నెలకొన్న గందరగోళానికి తెరపడింది. నియోజక వర్గం తెలుగుదేశం పార్టీపగ్గాలను మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్‌కు అప్పగించేందుకు అధిష్టానం ఎట్టకేలకు నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు అధికారికంగా ఆదివారం ప్రకటనకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని పార్టీ మండల అధ్యక్షులు,క్లస్టర్ ఇన్ ఛార్జీలకు అధిష్ఠానం నుంచి ఫోన్ల ద్వారా కబురు అందింది.ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయానికి ఆదివారం ఉదయం 10 గంటలకు చేరుకోవాలని సూచించారు.నియోజకవర్గం లోని పార్టీ మండల అధ్యక్షులు,క్లస్టర్ ఇన్చార్జిల సమక్షంలో శంకర్ యాదవ్ ఇన్చార్జి నియామకం ప్రకటన జరుగనుంది. తంబళ్లపల్లి నియోజకవర్గం నుంచి 2009లో తెదేపా ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రవీణ్ కుమార్ రెడ్డి కొంతకాలానికి వైకాపాలో చేరారు.ఆ తర్వాత 2014 ఎన్నికల్లో జి.శంకర్ యాదవ్ తెదేపా రంగంలోకి దింపగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.ఆ తర్వాత 2019లో ఎన్నికల్లో శంక యాదవ్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనలేదని,కార్యకర్తలకు అందుబాటులో ఉండరనే కారణాలతోపాటు ఇతరత్రా పరిణామాల నేపథ్యంలో గత సాధారణ ఎన్నికల్లో తెదేపా జయచంద్రా రెడ్డిని రంగంలోకి దింపగా అధిష్ఠానం స్వయం కృతాపరాధంతోపాటు వైకాపా చేతిలో ఓటమి పాలయ్యారు.ఆ తర్వాత నకిలీ మద్యం కేసులో

మిగతా 2లో

# టిడిపి జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న బద్వేల్ ఇన్‌చార్జి



**బద్వేల్ మేజర్ న్యూస్:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కడప జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో బద్వేల్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ కే రితేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ, ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు లభించేలా అనుబంధ కమిటీలను పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి, పులివెందుల ఇన్-ఛార్జ్ బీటెక్ రవి మరియు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా పాల్గొన్నారు.

## నేటి దిన పత్రిక సూర్య వార్తకు స్పందన

# కదిలిన రైల్వే అధికారులు

**-అండర్ బ్రిడ్జి నిర్మాణంలోగల లోపాలను పరిశీలన**

**-మూత పడ్డ నూతనఅండర్ బ్రిడ్జి**



**నందలూరు మేజర్ న్యూస్:** ఈ నెల 27న నేటి దిన పత్రిక సూర్య లో వచ్చిన లికోట్ల రూపాయలు తో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జలో నాణ్యత ఎక్కడ..? అనే వార్తకు శనివారం రైల్వే ఉన్నతాధికారులు రైల్వే అండర్ బ్రిడ్జి నీ పరిశీలించారు. లోపాలు ఉన్నట్లు గుర్తించి కాంట్రాక్టరు పనులు పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. దానికి అనుగుణంగా శనివారం నుండి రైల్వే అండర్ బ్రిడ్జి ను మూత వేయడం జరిగింది.

మిగతా 2లో



# గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- రూ 1.09 కోట్ల రూపాయల సిమెంట్ రోడ్లకు భూమిపూజ**

**- టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**సంబేపల్లి మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో నీటి వసతి, డ్రైనేజ్ కాలవలు, సిమెంట్ల రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నారాయణరెడ్డిపల్లి గ్రామం పిఎన్ కాలనీ గ్రామాలకు మంజూరైన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి

మిగతా 2లో

# దువ్వూరులో అక్రమ క్లినిక్ సీజ్

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**-డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మల్లేష్**

**దువ్వూరు, మేజర్ న్యూస్:**మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న తిరుమల రావు క్లినిక్‌ను వైద్యారోగ్యశాఖ అధికారులు శనివారం సీజ్‌చేశారు.

మిగతా 2లో



సూర్య www.suryaa.com
YSR KADAPA / ANNAMAYYA
వైఎస్ఆర్ కడప/అన్నమయ్య

## దువ్వూరులో అక్రమ క్లినిక్ సీజ్
## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు



**(మొదటి పేజీ తరువాయి)** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం క్లినిక్‌పై అధికారులు ఆకస్మిక దాడి నిర్వహించారు. తనిఖీ సమయంలో క్లినిక్ నిర్వహణకు సంబంధించి కనీస అధికారిక పత్రాలుగానీ, రిజిస్ట్రేషన్ ఆధారాలుగానీ నిర్వాహకులు చూపలేకపోయారు. ప్రజారోగ్యాన్ని పణంగాపెడుతూ, ఎటువంటి అర్హతపత్రాలు లేకుండా వైద్యసేవలు అందిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, తక్షణమే క్లినిక్‌ను మూసివేసి సీజ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి అనధికారిక క్లినిక్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తప్పవని డాక్టర్ వి.మల్లేష్, డిప్యూటీ డియంహెచ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హెచ్.సురేష్, డాక్టర్ బి.శివప్రసాద్ రెడ్డి. యంపి హెచ్‌వో.పి.రాజగోపాల్, హెల్త్‌సూపర్‌వైజర్లు కె. వీరాంజనేయులు, ఎం. శివ గంగా రాజు, డి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనే
## కూటమి ప్రభుత్వ లక్ష్యం





**(మొదటి పేజీ తరువాయి)** మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో రాయచోటి నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే చేపట్టామన్నారు. దేవాలయాల అభివృద్ధికి నిర్మాణాలకు రాష్ట్రంలోని ఏ జిల్లాకు రాని నిధులు మన జిల్లాలోని రాయచోటి నియోజకవర్గంలో మంత్రి సహకారంతో కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా పార్టీకోసం అహర్నిశలు కృషి చేస్తూ ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి కూడా అధినాయకత్వం గుర్తించి పలువురికి పదవులు కేటాయించడం జరిగిందన్నారు. రాబోవు స్థానిక సంస్థలో ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త శక్తివంచన లేకుండా పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు, సింగల్ విండో చైర్మన్ శివప్రసాద్ రెడ్డి, మాజీ ఉప మండల అధ్యక్షులు పొత్తూరి రవీంద్రనాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మట్లి శ్రీనివాసులు నాయుడు సర్పంచ్ మోహన్, మాజీ సర్పంచులు శశిధర్ రెడ్డి, గోపాల్, గిడ్డయ్య మైనార్టీనాయకులు మునాప్, టిడిపి నాయకులు నూరుఎకరాల రంగారెడ్డి, సహదేవరెడ్డి, భాస్కర్, సుబ్బారెడ్డి, మురళి పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నేటి దిన పత్రిక సూర్య వార్తకు స్పందన
## కదిలిన రైల్వే అధికారులు

**(మొదటి పేజీ తరువాయి) కదిలిన రైల్వే అధికారులు:** పత్రికలో వచ్చిన కథనానికి రైల్వే అధికారులు శనివారం నందలూరు మండల నకు వచ్చి నూతనంగా నిర్మించిన అండర్ బ్రిడ్జి నిర్మాణం పరిశీలించడం జరిగింది.

**అండర్ బ్రిడ్జి నిర్మాణంలోగల లోపాలను పరిశీలన**

అండర్ బ్రిడ్జి నిర్మాణంలో చాలావరకు సమస్యలు ఉన్నాయని అధికారులు నిర్ధారించారు. గోడలో నీళ్ళు లీకేజీ మరియు రోడ్డు మొత్తం గుంతలు పడి ఉండడం పరిశీలించారు.

**మూతపడ్డ నూతన అండర్ బ్రిడ్జి**

ఈ నెల 12వ తేదీన ప్రారంభం అయిన అండర్ బ్రిడ్జి ట్రైల్ రన్ కోసం పెట్టగా అందులో ఉన్న సమస్యలు ప్రజలు, పత్రికలో అధికారులకు అర్జీలు వెళ్లగా అండర్ బ్రిడ్జినీ మూసివేశారు.

**పూర్తి స్థాయిలో పనులుచేసి వాహనాలకు అనుమతులు ఇస్తామని హామీ**

రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రజల సౌకర్యం కోసం ఎంతో ఖర్చుచేసి నిర్మించారు రైల్వేశాఖ వారు పనుల్లో లోపాలు ఉన్నాయని వచ్చినమాటను అంగీకరించారు. అందువల్ల ప్రజల అవసరాలకు అనుగుణంగా చేసి వాహనాల రాక పోకలు కల్పించామని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ప్రజల భద్రత ముఖ్యం అని మరోసారి రైల్వే అధికారులు రుజువు చేశారని మండల ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## గల్ఫ్ దేశాలకు అక్రమ పద్ధతిలో వెళ్ళడం నేరం

**(మొదటి పేజీ తరువాయి)** అక్రమ పద్ధతిలో విదేశాలకు వెళ్ళిన వారిలో కొంత మంది విదేశీ జైళ్లల్లో శిక్ష అనుభవిస్తున్నారు, మరి కొంతమంది భారత రాయబార కార్యాలయాల నందు ఆశ్రయం పొందుతున్నారు. జీవనోపాధి, ఉద్యోగం,వ్యాపారం మొదలగు ప్రయోజనాల దృష్ట్యా గల్ఫ్ లేదా విదేశాలకు వెళ్ళదలచుకున్న వారు పి జి ఈ (ప్రొటెక్టర్ జనరల్ అఫ్ ఏమైగ్రేంట్స్) ద్వారా నమోదు రిజిస్టర్డ్ కాబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ప్రణాళికకు సంబంధించి వీసా, స్టాంపింగ్ ప్రాసెస్, పి.సి.సి., మెడికల్ ప్రాసెస్, విమాన టికెట్ ఇతరత్రా విషయాలన్నీ కూడా ప్రభుత్వం ద్వారా నమోదు రిజిస్టర్డ్ కాబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే పూర్తి చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. అక్రమ ఏజెంట్లు అమాయకపు మహిళలను మోసం చేసి వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి, వారికి గల్ఫ్ దేశాలల్లో మంచి జీతంతో వసతి కల్పిస్తూ గృహ కార్మికులుగా ఇంటి పనిమనిషిగా ఉపాధి ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి విదేశాలల్లో వుండే ఏజెంట్లకు అమ్ముతున్నారని ఎస్పీ వివరించారు. వీసాకు బదులు టూరిస్ట్ వీసా మీద పంపుతున్నారని ఇలాంటి అక్రమ ఏజెంట్లకు సంబంధించి చట్టపరమైన చర్యలు ఇప్పటికే మొదలుపెట్టామని కావున, జిల్లా వాసులు అక్రమ ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, అక్రమ ఏజెంట్లకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిసిన యెడల మిమ్మల్ని ఎవరైనా మోసం చేయాలని ప్రయత్నిస్తున్నట్లు గమనించినట్లయితే సదరు సమాచారాన్ని స్పెషల్ బ్రాంచ్ అధికారుల సెల్ నెంబర్ 9121100504 కు లేదా 9121100652 కు తెలియచేయాలని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్, సూచించారు.

## తంబళ్లపల్లికి "శంకరన్న"

**(మొదటి పేజీ తరువాయి)** జయ చంద్రారెడ్డి నిందితుడు కావడం,పార్టీ నుంచి సస్పె న్షనుకి గురికావడంతో ప్రత్యామ్నాయ నేత కోసం పార్టీ అన్వేషణ చేపట్టింది. గత తప్పిదాలను క్షమించి తనకు అవకాశం ఇవ్వాలని శంకర్ యదవ్ పార్టీ అధిష్టానానికి పలుమార్లు విన్నవించుకున్నారు. సామాజిక సమీకరణాలు,నియోజకవర్గంలో పరిచయాలు ఉండటం తదితర కారణాలను దృష్టిలో పెట్టుకుని ఓ అవకాశం ఇవ్వాలని పార్టీ యోచిస్తోంది. ఈ మేరకు ఆయన నియామకంపై అధికారిక ప్రకటన వెలువడనుంది.

**ఇంచార్జిగా జి.శంకర్ యాదవ్ నియామకం లాంఛనమే**

నియోజకవర్గంలో బలమైన క్యాడర్ కలిగి ఉన్న జి.శంకర్ యాదవ్ టిడిపి ఇన్చార్జ్ గా నియామకం లాంఛమేనని తెలుస్తోంది. ఆరు మండలాలకు చెందిన మండల ఇన్చార్జిలు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఇప్పటికే పలుమార్లు జి.శంకర్ కి తిరిగి పార్టీ బాధ్యతలు అప్పగించాలని అధిష్టానం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన విషయం విధితమే. అంతేకాకుండా గతంలో ఎమ్మెల్యేగా ఆయన చేసిన అభివృద్ధి పనులు గురించి చెప్పనవసరం లేదు. వీటిని పరిగణనలోకి తీసుకుని జి.శంకర్ యాదవ్ పట్ల అధిష్టానం సదాభిప్రాయంతోనే ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగునన్న నేపథ్యంలో అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో అనుకూలంగా మారుతుందని తెలుగు తమ్ముళ్లు అభిప్రాయపడుతున్నారు. 2024 శాసనసభ ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్రఇబ్బందులు పడ్డారు. తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సతమతమయ్యారు. గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు,దౌర్జన్యాలకు ఎదురొడ్డి అక్రమ కేసులను ఎదుర్కొని మానసిక క్షోభను అనుభవించారు. 2024 ఎన్నికలలో టిడిపి కొత్త అభ్యర్థిని బరిలోకి దింపిన వ్యూహం బెడిసి కొట్టింది. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ జయచంద్రారెడ్డే ఏడాది పాటు పార్టీ కార్యపాలను ముందుకు నడిపించారు. ఆయన విధానాలతోనూ తాము నష్టపోతున్నామని అధిష్టానం ముందు వాపోయారు. ఇన్ని పరిమాణాలు జరిగిన అనంతరం పార్టీ కొత్త ఇన్చార్జి నియామకం కోసం కసరత్తు మొదలెట్టింది. ఎన్నోపేర్లు పరిశీలించిన్నప్పటికి జి.శంకర్ యాదవ్ సరైనోడిగా నిర్ణయించింది. ఆయన సారథ్యంలో పార్టీ పూర్వవైభవానికి సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**తంబళ్లపల్లి "శంకరన్న"దే**

నిజమైన నాయకునికి మరోసారి తెలుగుదేశం తంబళ్లపల్లి పగ్గాలు అప్పగిస్తుంది. 2024 ఎన్నికల్లో జయ చంద్రారెడ్డికి టికెట్ కేటాయించడం, ఆయన ఓటమి చెందడం, తర్వాత పరిణామాలతో ఢీలా పడ్డ తెలుగు తమ్ముళ్లు అధిష్టానం నుండి వస్తున్న సంకేతాలు సూచనలు నిర్ణయంతో తంబళ్లపల్లిలో పూర్వవైభవం టిడిపికి వస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా దిగాలుగా ఉన్న టిడిపి క్యాడర్కు శంకర్ యాదవ్ నియామకం ఖరారు కావడంతో ఆయన అనుచరులు, టిడిపి శ్రేణులు సంబరాలకు సిద్ధమవుతున్నారు. మొత్తానికి స్థానిక ఎన్నికలే లక్ష్యంగా, తంబళ్లపల్లి టిడిపి భవిష్యత్తును గాడిలో పెట్టే నాయకునిగా అధిష్టానం శంకర్ యాదవ్ పట్ల మొగ్గుచూపుడంతో ఇక తంబళ్లపల్లిలో శంకర్ యాదవ్ మరోసారి నియోజకవర్గంలో తన సత్తా చాటుతారని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి తంబళ్లపల్లి లో టిడిపికి సరైన దిశా నిర్దేశం రానున్నది.

# బి.యన్ తాతిరెడ్డిపల్లి పంప్ హౌస్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో రైతుల ఆవేదన

**-మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో**

**కర్ణాటక నుంచి ట్రాన్స్ఫార్మర్ రాక, ఇంకా కనెక్షన్ పెండింగ్**

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని బి.యన్ తాతిరెడ్డిపల్లి పంప్ హౌస్ వద్ద ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి దాదాపు నెల రోజులు కావస్తోంది. ఈ పంప్ హౌస్ ద్వారా తాతిరెడ్డిపల్లి, లోపట్నూతల, కోమనూతల, కే.చెర్లోపల్లి, ఎగువపల్లి, దిగువపల్లి, మురారి చింతల, గుణకణపల్లి గ్రామాలకు సాగునీరు మరియు త్రాగునీరు సరఫరా అవుతోంది. ట్రాన్స్ఫార్మర్ పనిచేయకపోవడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు పలుమార్లు అధికారులను సంప్రదించి ట్రాన్స్ఫార్మర్‌ను మరమ్మతు చేయాలని కోరగా, కనీసం 15 రోజులు సమయం పడుతుందని అధికారులు తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో సాగునీరు లేకపోవడం, తాగునీటి కొరత తీవ్రంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అరటి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇటీవల పులివెందుల పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి వై . ఎస్. జగన్ మోహన్ రెడ్డి ను తాతిరెడ్డిపల్లి, కోమనూతల, ఎగువపల్లి, దిగువపల్లి, మురారి చింతల, లోపట్నూతల గుణకన్నపల్లె, గ్రామాల రైతులు కలిసి సమస్యను వివరించారు. మార్చి నెలలో నీటి అవసరం అధికంగా ఉంటుందని, కొత్త బోర్లు వేయాలంటే లక్షల రూపాయల ఖర్చవుతుందని తెలిపారు. పార్నపల్లి డ్యాం లో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ, ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో నీరు పంపింగ్ జరగడం లేదని విన్నవించారు. ఈ విషయంపై ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డితో చర్చించి ట్రాన్స్ఫార్మర్‌ను తక్షణమే మరమ్మతు చేయించి రైతులకు నీటి సరఫరా పునరుద్ధరించాలని జగన్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రాష్ట్రంలో అందుబాటులో ట్రాన్స్ఫార్మర్ లేకపోవడంతో కర్ణాటక నుంచి 1250 హెచ్ పి.ట్రాన్స్ఫార్మర్ తెప్పించి శనివారం మధ్యాహ్నం బి.యన్ తాతిరెడ్డిపల్లి పంప్ హౌస్ వద్ద దించారు. అయితే ట్రాన్స్ఫార్మర్‌కు కనెక్షన్ ఇచ్చి మోటార్లు ఆన్ చేయడంలో అధికారులు వెనుకడుగు వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి ట్రాన్స్ఫార్మర్ తెప్పించారని కారణంగా ఆలస్యం జరుగుతోందని గ్రామస్తులు అంటున్నారు. ఒకటే పైప్ లైన్ నుంచి దాదాపు 8 గ్రామాలకు వెళ్లాలి కనీసం కనీసం ఒక్కొక్క చెరువు నింపేకి దాదాపు 20 రోజుల నుంచి నెల అవుతుంది. ఈ ఆలస్యం వల్ల రైతులు ఎంత ఇబ్బందులు పడుతున్నారో ఒకసారి అధికారులు ఆలోచన చేయాలని రైతులు విన్నపిస్తున్నారు. రైతులు మాత్రం తక్షణమే ట్రాన్స్ఫార్మర్‌ను బిగించి మోటార్లు ప్రారంభించి తాగునీరు, సాగునీరు విడుదల చేయాలని ఆదివారం లోపు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# యంగ్ ఇండియా సేవఫౌండేషన్ ఉచిత వైద్యకి స్పందన



**పెద్ద తిప్పసముద్రం మేజర్ న్యూస్:** యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైదేహి హాస్పిటల్ వారి సహకారంతో పెద్ద తిప్ప సముద్రం బూర్లపల్లిలోని స్థానిక జెడ్పీ హైస్కూల్ నందు శనివారం ఉచిత వైద్య శిబిరం యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ ఏర్పాటుచేసిన ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య ఉచిత వైద్య శిబిరంలో క్యాన్సర్. గుండె. బి.పి, షుగర్. కీళ్లు. ఎముకలు. కిడ్నీ గ్యాస్ట్రో ఎంట్రాలజీ. ఈ.ఎన్.టి వ్యాధులతో బాధపడుతున్న వారు మరియు (ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్నవారు) హాజరై వైద్య నిపుణులతో చికిత్సను పొందారు. అదేవిధంగా ఈ. సి.జి. క్యాన్సర్ స్కానింగ్. బిపి. ఆర్‌బిఎస్ టెస్ట్‌లు ఉచితంగా నిర్వహించారు. దాదాపు 100 మంది ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు ఇందులో 15 మందికి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని డాక్టర్ లోకేష్ భరణి తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 100 మందికి ఉచితంగా చికిత్స చేసి మందులను పంపిణీ పంపిణీ చేసినట్లు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బూచ్చిగారి సుబ్బిరెడ్డి. ఆశా వర్కర్లు పద్మ. సునీత. లలిత. యంగ్ ఇండియా సేవ ఫౌండేషన్ రెడ్డి భాష. రవి పాల్గొన్నారు. శిబిరానికి హాజరైన వైద్యులకు భోజన సదుపాయం జి.శాంతమ్మ ఏర్పాట్లు చేశారు.

# కార్యకర్తలతో ఇంటింటికి పెన్షన్ అందించిన మండల అధ్యక్షులు నాగార్జున నాయుడు



**చిట్వేలి మేజర్ న్యూస్:** చిట్వేలిలో ఒకటవ తేదీ రాకముందే పండుగ వాతావరణం ఏర్పడు తుంది. ప్రతి నెల ఒకటవ తేదీకి అందించాల్సిన పెన్షన్ ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చిట్వేలి మండలం టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, మండల కమిటీ సభ్యులతో కలిసి మండల పరిధిలోని మార్గోపల్లి, మైలపల్లి, పంచాయతీలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం ద్వారా ప్రతినెల వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించే కార్యక్రమం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో కూటమి ప్రభుత్వానికే ఈ ఘనత దక్కిందన్నారు. ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్ ఇస్తుంటే అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం కనబడిందన్నారు. మేము సైతం అంటూ పెన్షన్ పంపిణీలో పాల్గొనడం మాకు ఎంతో గర్వకారణం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బాలు రామానుజన్ నాయుడు, వెంకటేష్ రాజు ,కట్ట గిరిబాబు, సుధీర్ రెడ్డి, దేరంగుల భాను ప్రకాష్, వెంకటేష్, శంకర్ రాజు, ఆయా ప్రాంతాల సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టైలర్ షేక్ మహబూబ్ అలీ కి సత్కారం

**కడప టౌన్, మేజర్ న్యూస్:** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా దాదాపు 30 సంవత్సరాల పాటు విదేశాలలో టైలర్‌గా సేవలందించి ప్రస్తుతం అమ్మవారి శాల వద్ద టైలరింగ్ షాప్‌లో టైలర్ దర్జీ సేవలందిస్తున్న ఆలీకి గౌస్‌నగర్ టిడిపి మైనార్టీ నాయకులు షేక్ ఆమానుల్లా పూలమాలతో ఘనంగాసత్కరించిస్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ సందర్భంగా ఆయన మనకు నచ్చిన విధముగా మనము కోరిన విధంగా మన బట్టలను తయారుచేసి ఇచ్చే టైలర్స్ సేవలు అభినందనీయము అని ఆమానుల్లా కొనియాడారు. అలాంటి వారిని రాబోవు రోజులలో ప్రభుత్వం చేయూత అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. కే. రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ షేక్ కరీముల్లా. గంగయ్య. షరీఫ్. బాషా తదితరులు పాల్గొన్నారు.



# పంట పొలాలకు పగటిపూటనే ఎనిమిది గంటలు విద్యుత్ ఇవ్వాలి

**- సబ్ ఇంజనీర్ నరేంద్ర రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన రైతులు**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** వ్యవసాయ మండల పరిధిలోని దువ్వూరు స్టేషన్ నందు వివిధ గ్రామాలకు చెందిన రైతులు కలిసి విద్యుత్ శాఖ అధికారికి ఒక డిపోటనే 8 గంటల విద్యుత్ సరఫరా చేయాలని సబ్ ఇంజనీర్ నరేంద్ర రెడ్డికి శనివారం వినతి పత్రం అందించారు. మండల పరిధిలోని సంజీవరెడ్డిపల్లె,పుల్లారెడ్డిపేట, చిన్నసింగన పల్లె, రాజుపాలెం మండలంలోని వాసుదేవపురం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు వినతిపత్రంలో పగటిపూట ఏడు గంటల మాకు విద్యుత్ సరిపోవడం లేదని, పగటిపుటనే మరో గంట పెంచి ఎనిమిది గంటలు ఇవ్వాలని రైతులు అధికారులను కోరారు. ఏ గ్రూపు తెల్లవారుజామున మూడు గంటల నుంచి 11 గంటలకు వరకు, బి గ్రూపు మూడు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు మోటార్లకు విద్యుత్ సరఫరా ఇవ్వాలని రైతులు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల మేరకు ఈ గ్రూపు ఏర్పాటు చేయడం జరిగిందని, నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సమస్యలు రాకుండా గ్రూపు ఏర్పాటు చేసి పగలు 7 గంటలు రాత్రి రెండు గంటలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు వినతి పత్రంలో సూచించిన విషయాలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తానని నరేంద్రరెడ్డి వివరించారు. ఈ వినతి పత్రంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామ స్వర్ణవార్డ్‌పై ప్రజలకు అవగాహన అవసరం

**-తిరుపతి జిల్లా అధికారి జీవి నారాయణరెడ్డి**



**చిట్వేలి మేజర్ న్యూస్:** జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డ్ పై ప్రజలకు పూర్తి అవగాహన అవసరమని చిట్వేలి మండల గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులతో ప్రభుత్వం స్వర్ణ గ్రామం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై వివరించడం జరిగిందని. తిరుపతి జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డ్ అధికారి జీవీ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం, చిట్వేలి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతోసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి అధికారులతో ప్రస్తుతం ప్రభుత్వం స్వర్ణ గ్రామం ద్వారా చేపడుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర, ఈ కేవైసీ, ఇంటి పన్నులు వసూళ్లు, మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఫ్యామిలీ సర్వేని స్వర్ణ గ్రామ సిబ్బంది తప్పకుండా గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. అలాగే అక్షరాంధ్ర వాలంటరీ రిజిస్ట్రేషన్ వెంటనే పూర్తి చేయాలని తెలియజేశారు. అలాగే సిటిజన్ ఈ కేవైసీ పూర్తి చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు మరియు స్వర్ణ గ్రామం సిబ్బంది ఇంటి పన్ను వసూలు విషయంపై ఇంటి పన్నును నగదు రూపంలో కాకుండా ఆన్లైన్ ద్వారా ఫోన్పే ద్వారా మాత్రమే ఇంటి పన్ను చెల్లించాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగదు రూపంలో ప్రజలు ఎవరికీ చెల్లించరాదని తెలియజేశారు. ఆన్లైన్ ద్వారా లేదా ఫోన్ పే ద్వారా ఇంటి పన్ను చెల్లించిన వారికి రిసిప్ట్ కూడా ఆన్లైన్ ద్వారానే పొందవచ్చు అని కూడా తెలియజేశారు. పన్ను వసూలు కార్యక్రమం ప్రజల్లో అవగాహన నింపి ఆన్లైన్ సేవలు వినియోగించుకునేలా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కే శ్రీనివాసులు, మండల స్వర్ణ గ్రామ అధికారి ఎం అనిల్ కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తపస్య పాఠశాలలో సైన్స్ డే దినోత్సవం



**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి మండలం కే రెడ్డి వారి పల్లి నందు గల తపస్య పాఠశాలలో సైన్స్ డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ కొత్త కొత్త ప్రయోగాత్మక నమూనాలను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. రాబోయే కాలంలో నీటిని ఇంధనాలను కొరత లేకుండా ఎలా వినియోగించుకోవాలో వినూత్న పద్ధతుల్లో నమునాలు తయారు చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రకరకాల యంత్రాలను తయారు చేసి వాటిని ఎలా ఉపయోగించాలో తెలియజేశారు. సౌర వ్యవస్థ పని తీరుకు సంబంధించి ప్రయోగాత్మక నమూనాల చక్కగా వివరించారు. సూర్యరశ్మిని విద్యుత్ శక్తిగా మార్చే పద్ధతులను అద్భుతంగా వివరించారు. సాధు జంతువులను, క్రూర జంతువులను అవి పెరిగే ప్రదేశాలను గురించి తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా నమూనాలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం రామాంజులు నాయుడు, ఎం శివప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మాధవి, ప్రేమలత మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**CHANGE OF SURNAME**

I, HEMA MALINI KOTTA (Old Name), W/o. KOTTA REDDAIAH SETTY, residing at D.No. 9/140-10-8-1, Sri Krishnadevaraya Nagar, Saipeta, Kadapa, YSR Kadapa District hereby declare that I have changed my surname as KONDA HEMA MALINI (New Name).

**CHANGE OF NAME**

I, SHAIK KADARBASHA (OLD NAME), R/O. H.NO. 9/668, RANGANAYAKULAPET, VTC: RLY. KODUR (M), TIRUPATI (DT), A.P., HEREBY CHANGED MY NAME SHAIK KHADAR BASHA (NEW NAME), S/O. MADAR SAHEB

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో కేవిపల్లిలో సైకిల్ ర్యాలీ



**కేవిపల్లి, మేజర్‌న్యూస్;** కేవిపల్లి పోలీసులు ఆధ్వ ర్యంలో మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతోశుక్రవారం పట్టణంలో అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏపీ మోడల్ స్కూల్,కాలేజ్‌కుచెందిన విద్యార్థినులు పాల్గొని మహి ళల పట్ల గౌరవం, సమానత్వం, భద్రతపై ప్రజల్లో చైతన్యంకల్పించారు. ఈసందర్భంగా ఎస్సై వెంకట శివకుమార్‌మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనల మేరకు మరియు జాతీయ మహిళా దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని, పాఠశాల పిల్లల కోసం సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. విద్యార్థులకుమంచి స్పర్శ మరియు చెడు స్పర్శ, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, మహిళలపై నేరాలు మరియు సైబర్ భద్రత గురించి వివరించడంజరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థి నులు "స్త్రీ లేనిదే మానవ సృష్టి లేదు", "మహిళా సాధికారతే దేశాభివృద్ధి" వంటి నినాదాలు చేస్తూ మహిళల ప్రాముఖ్యతను తెలియజేశారు.పట్టణప్రజలుర్యాలీని వీక్షించి విద్యార్థి నులను అభినందించారు.మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని అన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, హింసలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మహిళల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు అధికసంఖ్యలోపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈకార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కహానీయోన్ కా కారవాన్' కార్యక్రమం విజయవంతం

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట నారా యణ స్కూల్‌లో 'కహానీయోన్ కా కారవాన్' అనే సాహిత్యసాంస్కృతిక కార్యక్రమం ఘనంగా నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ స్కూల్స్ ఎజిఎం ఫణికుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా మాట్లా డారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు భాషా నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఆంజనేయులు కోఆర్డినేటర్స్ తహసీన్, జ్యోతి, రెడ్డిశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, రూబీ, జయచంద్ర,ఎఓ ఆంజనేయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కథలు, ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులలో సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.చివరిగా, కార్యక్రమం



విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అతిథులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.



# ప్రజల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమమే ప్రజా దర్బార్..

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కొరకునిర్వహిస్తున్న ప్రజా దర్బార్ అని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా స్థానిక టిడిపి కార్యాలయం నందుమా మాతృమూర్తి బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి విజయమ్మ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో అధిక శాతంసామాన్య ప్రజలకు, అన్నదాతలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలవడమే మా బిజివేముల కుటుంబం బాధ్యతగా భావి స్తుందిఅని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. మా ఆఫీస్ వాకిలి తట్టి వచ్చిన ప్రతి ఫిర్యాదును తమ కుటుంబ సభ్యుని సమస్యగా స్వీకరించి స్వయంగా పరిశీలించి, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాము అన్నారు. ప్రజా సమస్యల విషయంలో రాజీ పడకుండా,పాలననుమీ ముంగిటకే తీసుకురావడమే మా సంకల్పంఅని ప్రజలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు మరియు మాపై నమ్మకంతో ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ సేవలందించేందుకే వీరారెడ్డి కుటుంబం కృషి చేస్తుందని ఆ వయ సందర్భంగా తెలిపారు.



# ఆర్యవైశ్య ఐవిఎఫ్ కడప జిల్లా మహిళా విభాగ్‌లో బద్వేల్ మహిళలకు ఉన్నత పదవులు

- జిల్లా వైస్ ప్రెసిడెంట్ దేవతి లలిత – సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి
- సహాయ కోశాధికారి చింతకుంట ధనలక్ష్మి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్ ) మహిళా విభాగ్ కార్య వర్గంలో బద్వేల్ పట్టణానికి చెందిన మహిళలకు ఉన్నత పదవులు వివరించాయి. వివరాల్లోకి వెళితే నూతనముగా ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కడప జిల్లామహిళ అధ్యక్షురాలుగా కోట జ్యోతిని నియమించారు. ఈ సందర్భంగా కడప జిల్లా మహిళా విభాగ్ కార్యవర్గంలోకి బద్వేల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహిళా మండలి మాజీ అధ్యక్షులకు పదవి విరమణ చేసిన మహి ళలకు జిల్లా ఉపాధ్యక్షురాలుగా దేవత లలిత



,సహాయకార్యదర్శిగా దేవతిలక్ష్మీదేవి ,సహాయ కోశాధికారిగా చింతకుంట ధనమ్మ నియమించినట్లు కడప జిల్లా విభాగం అధ్యక్షురాలు కోట జ్యోతి తెలిపారు. కడప జిల్లా మహిళా విభాగాలు ఉన్నత పదవులుపొందినఆర్యవైశ్య మహిళలు జిల్లా మహిళా విభాగ్ కార్యవర్గంలో పనిచేసేందుకు అవకాశం కల్పించినజిల్లాఅధ్యక్షురాలుకోటాజ్యోతికి ధన్య వాదాలు తెలిపారు.మాకు జిల్లాస్థాయిలో పదవులు వచ్చేలా కృషి చేసిన జిల్లా విభాగ అధ్యక్షురాలు కోట జ్యోతికిఆర్యవైశ్యమహిళామండలిజిల్లా ఉపాధ్య క్షురాలు కొండపల్లి దేవికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతిభకు...పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులు

### జ్ఞాపిక అందజేసిన ఉప విద్యాశాఖ అధికారి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శు క్రవారం నాడు మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల నుండి 5వ, తరగతి చదువుతున్న విద్యార్థులకు "ప్రతిభకు పరీక్ష"(టాలెంట్ టెస్ట్) నిర్వహించటం విశేషం... మండలంలోని పాఠశాలల నుండి 89 మంది విద్యార్థినీ విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోగా వారిలో 21 మంది పరీక్షకు హాజరైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రథమ బహుమతి కె ఆర్ సాహితీ రెడ్డి తిప్పిరెడ్డిపల్లె రెగ్యులర్, ద్వితీయ బహుమతి ఎమ్ పార్థు తిప్పిరెడ్డిపల్లె రెగ్యులర్, తృతీయ బహుమతి సి. కీర్తి చిన్న దాసరి పల్లె విద్యార్థులు తమ ప్రతిభను చాటి బహుమతులను కైవసం చేసుకున్నారు. బహు మతులను కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి అందించటం గమనార్హం..ఈ కార్యక్రమంలో పాఠశాల స్థల దాత కుటుంబీకులు, మండల విద్యాశాఖ అధికారి పి. సుజాత, బి గంగాధర్ నాయక్, అలాగే టాలెంట్ టెస్ట్ నిర్వాహక కమిటీ సభ్యులు పి .సుదర్శన్ రెడ్డి, పి. కేశవులు, కృష్ణ నాయక్, చంద్రశేఖర్, వై.వి. రమణ, నంద గోపాల్ రెడ్డి, వరలక్ష్మి, నరసింహ ప్రసాద్, హరి నాథ్, బాబు, సూర్య కుమార్, అయ్యవారు రెడ్డి, బాబు,నాగరాజు,సుబ్బారెడ్డి,మంజుల వాణి, మహా లక్ష్మి, మరియు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు..

# పదోతరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

- భూమిరెడ్డి ఉమాదేవి
- విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పదోతరగతి పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు మంచిఉత్తీర్ణతసాధించాలని ఎమ్మెల్సీరామగోపాల్‌రెడ్డి సతిమణి భూమిరెడ్డి ఉమాదేవి ఆకాంక్షించారు. శనివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పరిక్షలకు సంబంధించి సామాగ్రి పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పదోతరగతిపరీక్షలు ఉన్నత శిఖరాలు అధిరోహిం చేందుకు తొలిఅడుగు అన్నారు. ప్రణాళిక బద్దంగా చదివి పరిక్షలు బాగా రాసి, మంచి మార్కులతో ఉన్నత చదువులకు అర్హత సాధించేలా కృషి చేయా లనికోరారు.అలాగేపదికీపదిపాయింట్లుసాధించేవిధ్యార్థులకు రూ.10వేలు ప్రోత్సాహక బహుమతిని ప్రకటించారు. ఎంఇఓ వెంకట్రామిరెడ్డి మాట్లా డుతూ ఎమ్మెల్సీ ప్రోత్సాహంతో విద్యాభివృద్ధికి చేయూత అందిస్తున్న భూమిరెడ్డి ఉమాదేవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు జీవి రమణ, డివి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ పెన్షన్

- సంక్షేమ పాలనే కూటమికీ శ్రీరామరక్ష
- టిడిపి బిసి యువనేత డక్కారమేష్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పేదలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ భరోసా అని టిడిపి బిసి విభాగం యువనేత డక్కారమేష్ అన్నారు. శనివారంఅర్హులైన లబ్ధిదారులకు పెన్షన్‌నిపంపిణీచేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన అందిస్తుందని, సంక్షేమ పాలనే కూటమికీ శ్రీరామరక్ష అన్నారు.అలాగేనియోజకవర్గఅభివృద్ధికి బిటెక్‌రవి ప్రత్యేకచొరవ చూపిస్తు న్నారన్నారు. స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# అభ్యుదయానికి శాస్త్రసాంకేతిక పట్టుకొమ్మ

### – హెచ్ఓడి డా.రత్నకుమారి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మానవ అభ్యుదయానికి శాస్త్రసాంకేతిక పట్టుకొమ్మ వంటిదని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ సిఎస్సి విభాగం హెచ్ఓడి డా.రత్నకుమారి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సెన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డా.రత్నకుమారి ని కళాశాల బృందం ఘనంగా సత్కరించారు. ఆమె మాట్లాడుతూ సాంకేతిక పురోభివృద్ధి, సమస్యలపై పరిష్కారాలను కనుగొనాల్సిన ఆవశ్యకత ఉం దన్నారు. అలాగే విభిన్న పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకులు డా.ఓబుల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కిరణ్మయి, షఫివుద్దీన్, రామకృష్ణ, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా ఒక అమృత కలశము లాంటిది

- పేదల సేవే పరమావధిగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ
- పేదల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి
- ప్రజాసేవే పరమావధిగా తమ ఇంటి ముందుకొచ్చిన అభిమాన నేతకు జననీరాజనాలు పలికిన ప్రజలు





**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ 19,33వ వార్డుల్లో విద్యానగర్ ,గుంతపల్లె లో ఒక్కరోజు ముందుగానే పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా కార్యక్ర మంలో భాగంగా ఇంటి బుద్ధ కే వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి అవ్వ తాతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ నిరుపేదల కు ఎన్టీఆర్ భరోసా ఒక అమృత కలశము లాంటిదిఅని అదేవిధంగాపేదల సేవే పరమావధిగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం అన్నారు. పేదల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించిన డిసిసి బ్యాంక్ చైర్మన్‌సూర్య



నారాయణ రెడ్డి తమ ఇంటి ముందుకొచ్చిన అభిమాన నేతకు జననీరాజనాలతో ఆహ్వానం పలికిన మున్సిపాలిటీలోని వార్డు ప్రజలు . ఒకటవ తేదీ పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం సెలవు దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేయడం పట్ల పేదల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎంతో చిత్తశుద్ధి కలిగి నదోఅర్థమవు తుందన్నారు. కూటమి ప్రభుత్వము లో పెన్షన్‌లు పంపిణీ కాకపోవడంతో పెన్షన్ పై ఆధారంతో జీవించే నిరుపేదలు ఇబ్బందులకు గురి కాకూడదని ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం ఒక్క కూటమి ప్రభుత్వంలోని సాధ్యమైం దన్నారు. టీడీపీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, పోరుమవిళ్ళ మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, శంకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్, బద్వేలు మండల మాజీ అధ్యక్షుడు జయ రామి రెడ్డి, అరవ శ్రీనివాసల రెడ్డి, బద్వేలు మున్సిపాలిటీ పట్టణ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, చెరుకూరి రవికుమార్ ,కలసపాడు బాలిరెడ్డి జిల్లా మాజీ రైతు సంఘం ఉపాధ్యక్షుడు,, యువ నాయకులు ప్రహ్లాదు రెడ్డి, సుబ్బా రాయుడు ,సాంబశివరెడ్డి, పోరుమవిళ్ల మండల కార్య నిర్వహక కార్యదర్శి, గురు ప్రసాద్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, సుబ్బా రెడ్డి, శంకర్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సామాజిక సేవలతో బాధ్యత పెరుగుతుంది

– డైరెక్టర్ కుమారస్వామిగుప్తా




**వేంపల్లె మేజర్‌న్యూస్:** విద్యార్థుల సామాజిక సేవలతో వీరి బాధ్యత మరింత పెరుగుతుందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. నందిపల్లి గ్రామంలో వెలసిన శ్రీనందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సేవలందించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల పట్ల డైరెక్టర్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందించారు. వేలాది మంది భక్తులు తరలివచ్చిన నైపథ్యంలో వీరికి సేవలందించిన విద్యార్థులు, భవిష్యత్ లో కుడా మరిన్ని సామాజిక సేవలందించాలని కోరారు. సామాజిక సేవలతో సేవా దృక్పథం అలవాటు అవుతోందన్నారు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తమ వంతు కృషి చేసిన విద్యార్థులను ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, సభ్యులు అభినందించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగాడి మాధవి, శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డిలు పేర్కొన్నారు. నగరంలోని 31వ డివిజన్, కన్యకా పరమేశ్వరి వృద్ధాశ్రమం, పాత మహిళా పోలీస్ స్టేషన్ సమీపంలో శనివారం లబ్ధిదారులకు ఉదయాన్నే నేరుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ నిర్వహించారు. వృద్ధులను వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ పెంపు ద్వారా వేలాది కుటుంబాల వెలుగులు నిండాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తుందని, ఆ దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కబరస్తాన్‌కు ప్రహరీ గోడ మంజూరు

– హర్షం వ్యక్తం చేసిన మైనారిటీ నాయకులు




**కలికిరి మేజర్ న్యూస్ :** గడీలో ని కబరస్థాన్ కు ప్రహరీ గోడ మంజూరు చేయడంపై మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కలికిరి మండలం పల్లవోలు పంచాయతీ గడి లో దాదాపు 2500 మంది ముస్లిం జనాభా కలిగి వున్నారని, ఇంతవరకు అక్కడ కబరస్తాన్ కు ప్రహరీ గోడ లేక పోవడం వలన చాలా ఇబ్బందిగా ఉంది అని పీలేరు శాసనసభ్యుడు కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి కలికిరి మండల టిడిపి అధ్యక్షుడు షాబుద్దీన్ తీసుకెళ్లి మంజూరు చేయవలసిందిగా కోరడంతో వెంటనే అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో మాట్లాడి 15 లక్షలకు కాంపౌండ్ వాల్ మంజూరు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా గడీలో ముస్లిం సోదరులు కృతజ్ఞతలు ఎమ్మెల్యే సాబ్ అని బ్యానర్ తో ర్యాలీ నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు ఇస్మాయిల్, ఖాసీం, గయాజ్ షాజుద్దీన్, ముత్తు వల్లి మురాషావలి, క్లస్టర్ ఇంచార్జ్ మహబూబ్బాషా, అక్బర్ అలీ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో ప్రత్యేకత చాటుతున్న హెల్పింగ్ మైండ్స్

– ఉర్దూ హైస్కూల్ విద్యార్థులకు పరీక్ష కిట్స్ పంపిణీ



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణ,పట్టుదల విద్యార్థి విజయానికి తొలి మెట్లని,ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు కదలాలని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు. శనివారం పెద్ద మండ్యం మండలం కలిచెర్ల ఉర్దూ హైస్కూల్ విద్యార్థులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో కడప అమీన్ పీర్ దర్గా 11వ పీఠాధిపతి కెఎస్ఎస్ ఆరిఫుల్లా సాహెబ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ఒత్తిడికి లోనుకాకుండా పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు దుర్దన తబసుమ్,ఉపాధ్యాయ బృందం సాదిక్,గౌస్,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అబ్దుల్లా,అమీన్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# మాచిరెడ్డిపల్లిలో రెండవ రోజు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా

- పుత్తా కుటుంబ సభ్యుల పాల్గొనికతో హోమాలు ఘనంగా
- నేడు తాళం భజన పోటీలు – భక్తులకు ఆహ్వానం..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానములో బ్రహ్మోత్సవాల రెండవ రోజు శనివారం భక్తిశ్రద్ధ లతో కార్యక్రమాలు నిర్వహించారు, ఉదయం 8.30గంటలకు భగవన్ నృసింహ మూలామంత్ర, నృసింహగాయత్రి,నృసింహ అనుష్టుప్ మంత్రజ పాలు,అగ్నిప్రతిష్ట,ప్రధానకలశస్థాపన, చక్రజ్ఞా మండలారాధన, వాసుదేవ ద్వాదశాక్షర ఆయుత హోమం, నృసింహ మూలామంత్ర గాయత్రి హోమం, పంచసూక్త హోమం, పూర్ణాహుతి, శాత్తుమొర తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వ హించారు, మూలవిరాట్ లక్ష్మీనరసింహస్వామికి వేద పండితులు విశేష పంచామృత అభిషేకాలు నిర్వహించారు, ఆలయ ధర్మకర్త, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సతీమణి సరళమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, నృసింహ గాయత్రి హోమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సతీమణి చైతన్య రెడ్డి పాల్గొన్నారు, అలాగే పుత్తా సోదరుడు రామ చంద్రారెడ్డి దంపతులు, టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి దంపతులు, పుత్తా అల్లుడు డాక్టర్ యశ్వంత్ రెడ్డి సతీమణి దివ్యశ్రీ తదితరులు హాజరై స్వామివారి సేవలో పాల్గొన్నారు, సాయంత్రం 5.30 గంటల నుంచి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, అష్టోత్తర శతవార పురుషసూక్త హోమం, శాత్తుమొర నిర్వహించారు, ఉదయం 9 గంటలకు కోలాటం పోటీలు, రాత్రి 9 గంటలకు రంగస్థల పద్యాల పోటీలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు, మూడవ రోజు నేడు ఆదివారం స్వామివారికి ప్రత్యేక హోమాలు నిర్వహించ నున్నారు, రాత్రి తాళం భజన పోటీలు జరగనున్నాయి, పాల్గొనదలచిన భజన బృందాలు గంట ముందు తమ బృందాల పేర్లు దేవస్థానంలో నమోదుచేయించుకోవాలనినిర్వాహకులు తెలి పారు, ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు..



# సర్ సివి రామన్‌కు ఘన నివాళులు

**నందలూరు మేజర్‌న్యూస్:** సముద్రపు నీరు నీలి రంగులో ఉండడానికి కారణం కాంతి పరిక్షేపణం అని గుర్తించిన గొప్ప భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని వక్తలు కొనియాడారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ప్రధానోపాధ్యా యులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. సైన్స్ ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, విజయ కుమారి, రాజేంద్ర తదితరు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికి చెందిన శాస్త్రవేత్త సర్ సివి రామన్ ఆసియా ఖండంలోనే మొట్టమొదటి నోబెల్ బహుమతిని పొందడంతో పాటు భారతరత్న గా వెలిగారన్నారు. సైన్స్ దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి ప్రియ, గౌరీ, గీత, ఆర్ వి రమణమ్మ, గొంటుముక్కుల వెంకటరమణ, సురేశ్, సంపత్ పవన్ కుమార్, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి తదితరులు పాల్గొన్నారు.



## ముందు రోజే అవ్వతాతలకు పింఛన్లు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ తేదీ సెలవు కావడంతో ముందు రోజుపింఛన్ పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి సూచనల మేరకు శనివారం ఉదయం ఇంటి దగ్గరికి పింఛన్లు పంపిణీ కార్యక్రమన్ని టీడీపీ నాయకులు సింగసాని రమణయ్య, తెలుగుయువత నాయకులు కొంకుల రవి కుమార్, టీడీపీ యువ నాయకులు సూరే ప్రశాంత్ బద్వేల్ మున్సిపాలిటీ 5వ వార్డులో సచివాలయం సిబ్బందితో కలిసి వృద్ధులకు పింఛన్ పంపిణి చచేపట్టామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** టీడీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పేదలు, అవ్వాతాతలు,దివ్యాంగులు,ఒంటరి మహిళలు,హిజ్రాలు, మంచానికే పరిమితమైన వారికి ఒక్కటో తేదీ ఆదివారం కావడంతో,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రమంతటా శనివారం ఒక రోజు ముందుగానే పంపిణీ చేయడం జరుగుతుందని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ తెలిపారు.ఈ సందర్భంగా మన్నూర్ అక్బర్‌తో కలిసి క్లస్టర్ ఇన్‌చార్జి బుజ్జన్న లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు.టీడీపీ అంటే పేదలకు కూడు, గూడు, గుడ్డా అందించి ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే పార్టీ అని అదే తెలుగుదేశం పార్టీ అని మన్నూర్ అక్బర్ పేర్కొన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,విద్య,ఐటీశాఖలమంత్రినారాలోకేష్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధి కల్పన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో దాదాపు 20 లక్షల ఉద్యోగాల భర్తీ జరగనున్నదని, రాష్ట్రాన్ని "ఉద్యోగాంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఈ పంపిణీలో డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్ రెడ్డి ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పెనగలూరు మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి

**పెనగలూరు మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరు నియోజవర్గం పెనగలూరు మండలంలో ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఎంజర్ల నారాయణరెడ్డి ఉదయాన్నే మండలంలో పలు పంచాయతీల్లో నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంజర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ పెన్షన్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ఇంటి దగ్గరకి అందజేసి ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు మార్చి ఒకటో తేదీ ఆదివారం కావున ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తుగానే పెన్షన్లు అందజేశామనిస్పష్టంచేశారుఈకార్యక్రమంలోపుచ్చకాయల రవి, తాటిబోయిన ధన,షాక్‌షామీర్‌భాష,పార్టీ సీనియర్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బంగారయ్య కొట్టాలలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని 29వవార్డు బంగారయ్య కొట్టాలు నందు శనివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణి చేసి, దేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్రంలో జరిగే పెన్షన్ పంపిణీ ఎక్కడా లేదని 4000 రూపాయలు పెన్షన్ అందజేసే ప్రభుత్వం తెలుగు దేశం కూటమి ప్రభుత్వమని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక కమిషనరు రవిచంద్రారెడ్డి, మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి, రాష్ట్ర వక్స్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకిర్ అహ్మమ్మద్,



టిడిపిపట్టణఅధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్, జిల్లా ప్రభుత్వఆసుపత్రిమెంబరు బద్వేలి శ్రీనివాసులరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబిబుల్లా, పట్టణ మాజీ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ ఛైర్మన్‌బొగ్గులసుబ్బారెడ్డి, స్థానిక నాయకులు జింకా రామకృష్ణ,పోలంకిరాజారామ్,బద్వేలి రవి, ఆరవేటి నారాయణ స్వామి, మార్తల శేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి, ఉలశాలసురేష్,ఉమ్మడిశెట్టిశేఖర్,జింకా రాజశేఖర్, అలావురు శ్రీను, మార్తల గురివిరెడ్డి, చీమల రాజశేఖర్‌రెడ్డి, వేంకట రమణ, మధు, ఉమ్మడిశెట్టి కుమార్, జింక గురుస్వామి, నందం కుమార్, ఉమ్మడిశెట్టిచౌదయ్య,రమణ,నాగమయ్య, వీరారెడ్డి, నాగేంద్ర, గొరిగే శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు జిలాని, కమాల్ బాషా, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, సుబ్బారెడ్డి, హనుమంత రెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళి, రామాజి ప్రసాద్, నరేంద్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేసానుసారం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి శనివారం ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ ద్వారకనగర్ కాలనిలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛను తీసుకుంటున్న వారికి ప్రభుత్వం ఒక రోజు ముందుగానే పెన్షన్ అందించిందని, వాస్తవానికి ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ పంపిణీ జరుగుతుందని, కానీ నేడు ఆదివారం కావడంతో ప్రభుత్వ కార్యాలయాలకు బ్యాంకులకు సెలవు ఈ కార్యక్రమంలో పింఛన్ దారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్లను ఒకరోజు ముందుగానే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు దీని ప్రకారం ఫిబ్రవరి 28తేదీ అంటే ఇవాల్టి నుంచే గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు వెళ్లి నేరుగా పింఛన్‌సొమ్మును అందించారు. ఈ కార్యక్రమంలో గోపవరం మాజీ సర్పంచ్ జూటూరు అల్లబకాష్,



మాజీ ఎంపీటీసి వెంకట రమణ, మాజీ వార్డు సభ్యులు గిద్దలూరు సుబ్రమణ్యం, మాజీ వార్డు సభ్యుడు పారి వెంకటరమణ, మాజీ వార్డు సభ్యుడు కస్తూరి సుధాకర్, జిల్లేల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు దేశిరెడ్డి గురివిరెడ్డి, కంభం రామాంజనేయ రెడ్డి కాంట్రాక్టర్, టప్పా మహబూబ్ బాషా, కదిరి రామకృష్ణారెడ్డి, ఆవుల రామిరెడ్డి, వెంకట రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో సైకిల్ ర్యాలీ

**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి పోలీస్ ఆధ్వర్యంలో మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతో శుక్రవారం పట్టణంలో అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొని మహిళల పట్ల గౌరవం, సమానత్వం, భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ పోలీస్ సర్కిల్ కార్యాలయం మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు సాగింది. ర్యాలీ అంతటా విద్యార్థినులు "స్త్రీ లేనిదే మానవ సృష్టి లేదు", "మహిళా సాధికారతే దేశాభివృద్ధి" వంటి నినా




దాలుచేస్తూమహిళలప్రాముఖ్యతను తెలియజేశారు. పట్టణ ప్రజలు ర్యాలీని వీక్షించి విద్యార్థినులను అభినందించారు. నాలుగు రోడ్ల కూడలిలో విద్యార్థినులు మానవహారం ఏర్పాటు చేసి మహిళల ఐక్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని అన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, హింసలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తోందనితెలిపారు.మహిళల హక్కులను పరిరక్షించడంప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ పి.వి. రమణ, ఏఎస్ఐ మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుళ్లు రాజేంద్రప్రసాద్, రమేష్, పిసీలు విజయ్, రాజు, నాగరాజు, మహిళా పోలీసులు గాయత్రి, సరస్వతి, రెడ్డి కుమారి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోనిపలుపాఠశాలల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆపరేషన్‌లో ఎలాంటి పత్రాలు లేని మోటార్ బైక్ స్వాధీనం



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని పెద్దకూడాల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసుల కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప ఎస్డీపీఓ బి. మురళి పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు.ఈ ఆపరేషన్‌లో పులివెందుల రూరల్ సీఐ శాంతిలాల్, లింగాల ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి, పులివెందుల సబ్‌డివిజన్‌కు చెందిన ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా ఎలాంటి పత్రాలు లేని ఒక మోటార్ బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి తెలిపారు. అదేవిధంగా కాలనీ వాసులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, లింకులు, ఓటీపీలు పంచుకోవద్దని సూచించారు. మహిళా భద్రత, మహిళా చట్టాలపై కూడా వివరించారు. కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ ద్వారా ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు.

## శ్రీ ప్రత్యూష హై స్కూల్‌లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్;** పుల్లంపేటలోని శ్రీ ప్రత్యూష హై స్కూల్‌లో ఈరోజు నేషనల్ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దాదాపు 80కు పైగా సైన్స్ ప్రయోగాలను సిద్ధం చేసి ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత అందరినీ ఆకట్టుకుంది.పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం మన జీవితంలో ఎంత ముఖ్యమో వివరించారు. హెడ్‌మాస్టర్ నరసింహులు విద్యార్థులను శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఇన్‌చార్జిలు రవీంద్రబాబు రాధా కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. సైన్స్ ఉపాధ్యాయురాలు ప్రసన్న మేడం మరియు మహబూబ్ బి మేడం విద్యార్థులకు మార్గనిర్దేశనం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలవేణి, సరళమ్మ, వాసు దేవరాజు, రహిమాన్, సురేష్, బోడిచెర్ల కృష్ణ, నందిని, నాగలక్ష్మి, శ్రావణి, దివ్య, రజిని, రెడ్డమ్మ మొదలగు వారు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ఉత్తమ ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడింది.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటింటికీ - అర్హులందరికీ అందేలా కృషి



■ ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్రం అభివృద్ధి దిశగా ■ లేబాక నాగేశ్వర్ రెడ్డి..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అర్హులైన ప్రతి ఒక్కరికి సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ తెల్లవారుజామున నుంచే ఇంటింటికీ వెళ్లి అర్హులైన వారికి పెన్షన్ అందజేయడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు, ఒకటో తారీకు రాకముందే ప్రజల ఇళ్లకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం విశేషమని ఆయన అన్నారు, ప్రతి కుటుంబానికి నెల మొదటి రోజున ఖర్చులు, అవసరాలు ఎక్కువగా ఉంటాయని, అలాంటి సమయంలో ఒక రోజు ముందుగానే పెన్షన్ అందించడం వల్ల కుటుంబాలకు ఊరట కలుగుతుందన్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేధావితనం, దూరదృష్టి కారణంగానే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు, రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సంతోషంగా జీవించాలనే ఆయన ఆశయంతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు, ఎన్టీఆర్‌భరోసాపెన్షన్ పథకం ఎన్నో కుటుంబాలకు అండగానిలుస్తోందని,కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని చెప్పారు, దేశమంతా మన రాష్ట్రాన్నిఆదర్శంగాచూసేలాప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాను సారం వల్లూరు మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా దగ్గరుండి పర్యవేక్షించినట్లు తెలిపారు, ప్రజల అవసరాలను అర్థం చేసుకుని ముందుగానే స్పందించడం మా ప్రభుత్వ ప్రత్యేకత. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తాం అన్నారు..

# పదవీ విరమణ తర్వాత ఆరోగ్యంపై దృష్టి సారించాలి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** క్రమశిక్షణ, అంకితభావంతో నిర్విరామంగా సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలాఖరున పదవీ విరమణ పొందిన కడప టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ దేవ ప్రసాద్ ను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందచేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలో ప్రత్యేకస్థానంలోఉండడానికిమీలాంటిసిబ్బంది సేవలు కీలకమన్నారు. అప్పటి పరిస్థితులు ధీటుగా ఎదుర్కొంటూ కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహించడం,ఎన్నిసమస్యలున్నా బాధ్యత అనేది పోలీస్ శాఖలో సమస్యలను అధిగమించేలా చేస్తుందన్నారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడుపుతూఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలనిఎస్.పిసూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్.ప కె.ప్రకాష్ బాబు , పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- సి.వి.రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు అవగాహన



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నందుకు సి.వి.రామన్‌కు నోబెల్ బహుమతి ప్రదానం చేసిన జ్ఞపకార్థంగా ఈ వేడుక జరిగింది.ఈ సందర్భంగా ఎఐలో సైన్స్ అండ్ టెక్నాలజీని అన్వేషించండి, సాధన చేయండి మరియు ఆవిష్కరించండి అనే థీమ్‌తో సాంకేతిక పత్ర ప్రజెంటేషన్‌లు నిర్వహించబడ్డాయి.జాతీయ అభివృద్ధిలో సైన్స్,ఇంజనీరింగ్ మరియు సాంకేతికత యొక్క కీలక పాత్రపై డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడానికి,పరిశోధనలో పాల్గొనడానికి మరియు వారి సాంకేతిక పత్రాలను పేటెంట్లుగా మరియు ఆచరణాత్మక అనువర్తనాలుగా మార్చుకోవాలని, ఆలోచనలు డాక్యుమెంటేషన్‌కు మించి ముందుకు సాగాలని మరియు సమాజానికి సేవ చేయడానికి మరియు దేశపురోగతికి దోహదపడటానికి అమలు చేయాలని ఆయన నొక్కి చెప్పారు.సి.వి.రామన్ నిశితమైన పరిశీలన,ఉత్సుకత మరియు పట్టుదల ద్వారా రామన్ ఎఫెక్ట్‌ను ఎలా కనుగొన్నారో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు హైలైట్ చేశారు.లైబ్రరీ వనరులు మరియు పరిశోధనా పత్రికలను సమర్ధవంతంగా ఉపయోగించు కోవాలని,నాణ్యమైన పరిశోధనా పత్రాలను రాయాలని మరియు పరిశోధన సంస్కృతిని బలోపేతం చేస్తూ మరియు విద్యా నైపుణ్యాన్ని నిలబెట్టుకుంటూ వినూత్న ఆలోచనలను పేటెంట్లుగా మార్చాలని విద్యార్థులను కోరారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం,విద్య పరిశ్రమ వంటి రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) యొక్క భావన మరియు పరివర్తన ప్రభావాన్ని కన్వీనర్ డాక్టర్ ఎస్.మునిరత్నం వివరించారు.సామాజిక అభివృద్ధి కోసం వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి ఏఐ సాధనాలను ఉపయోగించమని విద్యార్థులను ప్రేరేపించారు.అలాగే,స్థిరమైన అభివృద్ధి కోసం పరిశోధన, కన్సల్టెన్సీ మరియు వ్యవస్థాపక నైపుణ్యాల ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ ప్రొఫెషనల్ సొసైటీ సెల్స్ కార్యకలాపాలను కూడా హైలైట్ చేశారు.ఈ కార్యక్రమం ధన్యవాదాలతో ముగిసింది.

# గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించండి : డిఎల్పిఓ నాగరాజు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని 21 పంచాయతీల గ్రీన్ అంబాసిడర్ లకు డిఎల్పిఓ నాగరాజు, ఏవో థామస్ రాజాలు చెత్త వాహనాలు (మూడుచక్రాల సైకిల్స్) తోబాటు ప్లాస్టిక్ టబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ నాగరాజు మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ లు పంచాయతీలలోని మారుమూల గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి సారించి ప్రతిరోజు ఉదయాన్నే చెత్త శుభ్రం చేసి తడి పొడి చెత్తను వేరుచేసి డంపింగ్ యార్డ్ లో ఎరువు తయారీ చేపట్టాలన్నారు. పారిశుధ్యం తో పాటు మురికినీటి కాలువలు శుభ్రం తాగునీటి కాలుష్యం లేకుండా అప్రమత్తంగా ఉండి ఐవిఆర్ సర్వేలోపాజిటివ్గా ఉండేలాపనులుచేపట్టాలనిసూచించారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందిసురేంద్ర, అధికారపార్టీనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# భారత వైజ్ఞానిక ప్రతిభను ప్రపంచానికి చాటిన సర్ సి.వి.రామన్

- మిట్స్ యూనివర్శిటీలో ఘనంగా నేషనల్ సైన్స్ డే



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎన్ ఎస్ ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో శనివారం నేషనల్ సైన్స్ డేని ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ చంద్రశేఖర్,ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ రాజేష్ తదితరులు సర్ సీవి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సీవి రామన్ అగ్రగణ్యుడని,ప్రతిష్టాత్మక దేశ పౌర పురస్కారం భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటమన్నారు.నేడు మన భారతీయ వైజ్ఞానిక ప్రతిభ ప్రపంచానికి తెలిసిన రోజుగా పరిగణిస్తామని,వైజ్ఞానిక రంగంలో నొబెల్ అందుకున్న దేశం మనదేనన్నారు.విజ్ఞానం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని,అది మన జీవితాన్ని మార్చగల శక్తి అని ఆయన పేర్కొన్నారు.ప్రశ్నించే మనసు, పరిశోధించే తత్వం,సాధించాలనే పట్టుదల ఉంటే ప్రతివిద్యార్థిశాస్త్రవేత్తగాఎదగగలడనిఆయన అన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అంతరిక్ష సాంకేతికత, పునరుత్పాదక శక్తి వనరులు వంటి రంగాలలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువతతమప్రతిభనుదేశాభివృద్ధికి వినియోగించాలని తెలిపారు.నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మరియు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీన్–స్కూల్అఫ్‌కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువైద్య శాస్త్ర కళాశాలను సందర్శించిన మాచనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మాచనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు శనివారం స్థానిక పశువైద్య శాస్త్ర కళాశాలను విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు అనాటమీ, పరాన్నజీవి శాస్త్రం (ప్యారాసిటాలజీ), పాథాలజీ, లైవ్‌స్టాక్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ మరియు లైవ్‌స్టాక్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాలను సందర్శించారు. ఎల్‌పీఎం విభాగంలో విద్యార్థులు ఆవు, ఎద్దు (బఫెలో), గొర్రె, మేక, పంది, కుక్క, పిల్లి, గుర్రం మరియు కుందేలు జాతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే జంతువులను అదుపులో ఉంచేందుకు ఉపయోగించే పరికరాలు, పాలు ఉత్పత్తి పరికరాలు, వివిధ పశుసంవర్ధక గృహ నమూనాలు మరియు పశుసంవర్ధక నిర్వహణ నమూనాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు పశువైద్య కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఇందిర, డాక్టర్ జాన్, డాక్టర్ వివేక్, డాక్టర్ వంశీ, డాక్టర్ ప్రశాంత్ మరియు డాక్టర్ చరిత పాల్గొన్నారు. విద్యార్థులకు పశుసంవర్ధక రంగంపై అవగాహన పెంపొందించడానికి ఈ విద్యా పర్యటన ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.



# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

- ఎస్సై తయ్యర్ హుస్సైన్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఇష్టారీతిన ఎక్కడబడితే అక్కడ వాహనలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై తయ్యర్ హుస్సైన్ హెచ్చరించారు. శనివారం వేంపల్లె పట్టణంలోనీ ప్రధాన రోడ్లపై ఉన్న దుకాణదారుల బోర్డులను తొలగించారు. అలాగే డ్రైనేజ్ కాల్వ లోపలికి బోర్డులను పెట్టాలని, రోడ్డు పనుల నిమిత్తం వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా తమవంతు సాకారాన్ని అందించేటట్లు ఉండాలన్నారు. ఇష్టారీతిన వ్యవహారిస్తే జరిమానా విధిస్తామని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం

టిడిపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు సీఎంచంద్రబాబుకే సాధ్యమని టిడిపిరాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఎర్రముక్కపల్లి 21వ డివిజన్లో శనివారం ఎన్టీఆర్‌భరోసా పెన్షన్‌వృద్ధులకు, వితంతువులకు, వయోవృద్ధులకు సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు లబ్ధిదారులఅవసరాలనుగుర్తించి,ఒకటోతారీకుఆదివారంవస్తే,ఒక్కరోజు ముందుగానే పెన్షన్ అందించి, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల దీవెనలు అందుకుంటున్నారని చెప్పారు.కార్యక్రమంలోస్థానికనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థికి "పరిశోధనా దృక్పథం" అవసరం



ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ :** విజ్ఞాన సామాజిక శాస్త్రాలు ఏవి చదివినా పరిశోధనా దృక్పథాన్ని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పేర్కొన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయంలో జాతీయ శాస్త్ర దినోత్సవం (ఎన్.ఎస్.డి-2026) వేడుకలు"సైన్స్‌లో మహిళలు: వికసిత భారత్ ను ఉత్ప్రేరక పరచడం" అనే థీమ్ నిర్వహించారు. ముందుగా వి.సి ఆచార్య రాజశేఖర్, ప్రిన్సిపల్ ప్రొ టి.శ్రీనివాస్ సైన్స్ డీన్ ప్రొ ఎ.జి.దాము, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ తాను మొదట బి.టెక్ చదివి ఆతర్వాత ఎంబీఏ ఎంఎ,సైకాలజీ, ఎడ్యుకేషన్ పూర్తి పరిశోధన వైపు వచ్చానని రీసెర్చ్ అనేది అందరికీ సంబంధించిన అంశమని ప్రతి విద్యార్థి శాస్త్రీయ ఆలోచన దృక్పథంతో సమస్య కు పరి ష్కారం కనుగొనేలా ఉండాలన్నారు. వేదిక మీద ప్రఖ్యాత సైంటిస్టులు ఉన్నారు, కొన్నేళ్ల తర్వాత వారి స్థానంలో మీరు ఉండాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా విశ్వ విద్యాలయ విద్యార్థులకు సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేయుటకు హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ నుంచి డిపార్ట్‌మెంట్ ఆఫ్ యానిమల్ బయాలజీ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఎమెరిటస్ ప్రొఫెసర్ రెడ్డన్న పళ్ళు, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ ప్రొఫెసర్ ఎస్.నాగేందర్‌కుమార్,స్కూల్ఆఫ్ కెమిస్ట్రీప్రొఫెసర్ డాక్టర్ దేవలపల్లి బి. రామాచారి,సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎలక్ట్రానిక్స్ సైన్స్ అండ్ టెక్నాలజీఎస్.వి.ఎస్ నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ సైన్స్ ప్రాధాన్యత వివిధ రంగాల్లో పరిశోనలు , సామాజిక ప్రయోజనాలు, భవిష్యత్తు పరిశోధన గురించి అవగాహన కల్పించారు. నిపుణులైన వీసీ మార్గ దర్శకంంలో అన్ని రంగాలలో రాణించాలని, విశ్వ విద్యాలయంలో అంతర్జాతీయం గుర్తింపు దిశగా పరిశోధనలు నిర్వహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వేల అరటి చెట్లు అగ్నికి ఆహుతి

- ఆకతాయిల చేష్టలకు 30 లక్షలు నష్టం





**పుల్లంపేట, మేజర్‌న్యూస్;** ఆకతాయిలు అనుచితంగాఅరటితోటలకు మంటలు అంటించడంతో దాదాపు 16 వేలకు పైగా అరటి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. మండల పరిధిలో ని అనంతసముద్రం పంచాయతీ పాపక్క గారి పల్లి గ్రామంలో శనివారం ఈ సంఘటన నెలకొంది. బాధితుల తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. సర్వేనెంబర్ 1390/3లోని 4.50 సెంట్లు భూమిలో చెవ్వు శ్యామల , 1390/ 2 లోని 4ఎకరాలలో ఇండ్లూరు సరోజనమ్మ, 1415 లోని 4 ఎకరాలలో చింతా రెడ్డి వరలక్ష్మమ్మ, 1383/3 లోని 4.50 ఎకరాలలో ఇండ్లూరు బలరామిరెడ్డి అరటి మొక్కలు నాటి జీవనం సాగిస్తున్నారు. తమ తోటలోని అరటికాయలు పక్వ దశకు చేరుకున్నాయి. అరటికాయలకు మంచి రేటు ఇప్పుడు పలుకుతుంది. తమ ఉన్నతిని ఓర్చుకోలేని కొందరు ఆకతాయులు తమకు అరటి కాయలు చేతికి వచ్చే సమయంలో తమ తోటకు నిప్పు పెట్టినట్టు తెలియజేశారు. అందువలన తమ పొలం పరిధిలోని అరటి చెట్ల తో పాటు, మామిడి చెట్లు, పనస చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయని వాపోయారు . పశువులు,



అడవి పందులు రాకుండా అడ్డుగా వేసిన ఇనుప ముళ్ళకంచి కూడా అగ్నికి ఆవుతయినట్టు తెలియజేశారు అదేవిధంగా పొలంలో చెట్లకు నీరు అందించేందుకు ఏర్పాటుచేసిన డ్రిప్ పైపులు, లేటర్ కూడా కాలి బూడిద అయినట్టు తెలియజేశారు. అందువలన తమకు దాదాపు 30 లక్షలు మేర నష్టం వాటిలినట్లు తెలియజేశారు.సకాలంలో అగ్నిమాపక సిబ్బంది వచ్చి తమ పొలాలలో ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తెచ్చినట్లు తెలియజేశారు. తమను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వంలక్ష్యం

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం - టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి తెలిపారు మండలం లోని మూలపల్లి గ్రామంలో శనివారం వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పంపిణీ చేపడుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ఆదేశాలతో మండల వ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒక పండుగ వాతావరణం లో జరుగుతుందని ప్రతి అవ్వ తాత చిరునవ్వుతో ఉన్నారని గ్రామంలో సమస్య పరిష్కారం కోసం ఆదివారం సాయంత్రం గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక గ్రామాలు పట్టణాలు అభివృద్ధి బాట పడుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వో గౌస్ పీర్, పంచాయతీ కార్యదర్శి రియాజ్ మామిడి రమణారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోటిరెడ్డి మహిళా కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విద్యార్థినుల సృజనాత్మక మోడల్స్‌కు ప్రోత్సాహం - శాస్త్రీయ దృక్పథంపై దృష్టి..



**కడప మేజర్‌న్యూస్ :** కడపలోని కోటిరెడ్డి మహిళా కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, జంతుశాస్త్ర విభాగం మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు వివిధ శాస్త్రీయ అంశాలపై రూపొందించిన మోడల్స్‌ను ప్రదర్శించి ఆకట్టుకున్నారు, కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే దశలోనే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వైవిధ్యంగా ఆలోచిస్తేనే నూతనఆవిష్కరణలుసాధ్యమవుతాయని తెలిపారు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడం ద్వారా మూఢనమ్మకాలను పారద్రోలి సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించవచ్చని పేర్కొన్నారు, విద్యార్థినులు చిన్నప్పటి నుంచే సైన్స్ రంగంపై ఆసక్తి పెంపొందించుకుని, పరిశోధన దిశగా ముందుకు సాగితే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చని సూచించారు, ప్రదర్శనలో ఉత్తమ మోడల్స్‌గా ఎంపికైన విద్యార్థినులకు ప్రిన్సిపల్ బహుమతులు ప్రదానం చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శచీ దేవి, డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, వహీదా రిజ్వాన తదితర అధ్యాపకులు పాల్గొన్నారు..

# ప్రతిభ చాటిన విద్యార్థులకు పురస్కారం...

బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శుక్రవారం నాడు జరిగిన టాలెంట్ టెస్ట్‌లో (ఐదవ తరగతి విద్యార్థులకు)) తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం నాడు కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి తన తన వంతు సహాయంగా మొదటిబహుమతి5000/- రెండవ బహుమతి 3000/- మూడవ బహుమతి 2000/- రూపాయలు ప్రకటించి ఆయన తన స్వహస్తాలతో పిల్లలకి ఇవ్వటం విశేషం...తదనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పు త్తా. నరసింహారెడ్డి తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఇంచార్జ సంగటి పెద్ద గంగిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సుజాత టాలెంట్ టెస్ట్ ఆహ్వాన కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యతను వెలుగు తీసేందుకే సైన్స్‌వేర్



**పులివెందుల మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి పాఠశాల నందు శనివారం సైన్స్ వేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు సైన్స్ వేర్ కార్యక్రమాన్ని ఎంఈఓ 1 చంద్రశేఖర రావు ఎంఈఓ 2 రామానాయుడులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యతను బయటికి తీసేందుకే సైన్స్ వేర్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వివిధ రూపాలలో ఏర్పాటుచేసిన సైన్స్ కు సంబంధించిన పరికరాలు అందరిని ఆకట్టుకున్నాయి సైన్స్ వేర్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందన్నారు విద్యార్థులు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల మంచి క్రమశిక్షణను అలవర్చుకుంటారన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవి కుమార్ నాయుడు హెచ్ఎంలు వరలక్ష్మి హేమాదేవి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# ఆర్ రాచపల్లెలో 28వ జాతీయ సైన్స్ దినోత్సవం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని ఆర్ రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్ నమూనాలను ఉపాధ్యాయినీలు డి సురేఖ, టి రేవతి ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఇన్ చార్జ ప్రధానోపాధ్యాయుడు జి గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ దాగి ఉందని, దానిని గుర్తించి ఉపాధ్యాయులు అపురూపమైన ప్రాజెక్టులకు రూపకల్పన చేయించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.



# జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు

■ సభ్యత్వ నమోదు ప్రతి కార్యకర్తకు భరోసా ■ రాజు కుంట ఎంపీటీసీ నానబాల నాగార్జున



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్, జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 26వ తేదీ నుండి ప్రారంభమైందని. జనసేన పార్టీలో సభ్యత్వం పొందడానికి 400 రూపాయలు రుసుము చెల్లించి సభ్యత్వం పొందవచ్చని జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజు కుంట ఎంపీటీసీ నాన బాల నాగార్జున, తెలియజేశారు. శనివారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్వేలి మండల వ్యాప్తంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందేనన్నారు. ఈ సభ్యత్వ నమోదుకు రెండు కోట్లు విరాళం పార్టీ అధినేత అందించారని పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకునిపార్టీసిద్ధాంతాలుఆశ యాలు ఆకాంక్షకులకు అనుగు ణంగా పని చేసేందుకు ముందుకు వచ్చే పార్టీ సభ్యత్వం తీసుకునే వారిని ఉద్యమిగా పిలుస్తామని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్,ప్రకటించా రన్నారు. సభ్యత్వ నమోదు ప్రయోజ నాలు ఐదు లక్షల బీమా సౌకర్యం ఉంటుం దన్నారు. ప్రమాదవశాస్తు ఏదైనా జరిగితే ఐదు లక్షల ప్రమాద భీమా, లేదా ఆస్పత్రుల ఖర్చుల నిమిత్తం 50 వేల ఆర్థిక సహాయం అందుతుం దన్నారు. సభ్యత్వ నమో దు వెనుక ప్రజలపై పార్టీ అధినేత తీసుకున్న స్టాండ్ కీలకమైంది అన్నారు. పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామన్నారు. పార్టీలోకొత్తరక్తాన్ని పంపిణీ చేయడానికి యువతను పార్టీలోకి తీసుకురావడానికి ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇవ్వడానికి వారి పనితీరును మెరుగుపరచడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకున్న కుటుంబాలు వారి కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారని మేమున్నామని భరోసా ఇచ్చే ఏకైక నాయకుడు ప్రజలు మెచ్చిన నాయకుడు ప్రజలు ఆరాధించేనాయకుడు పవన్ కళ్యాణ్, అని అది నేను అంటున్న మాట కాదు ప్రజల నోట వస్తున్న మాట అని అన్నారు. చిట్వేలి మండల వ్యాప్తంగానే కాకుండా రైల్వే కోడూరు నియోజకవర్గవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రతి కార్యకర్త పవన్ కళ్యాణ్, స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. ప్రతి జనసేన నాయకుడు కార్యకర్త వీర మహిళలు ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. జనసేన పార్టీ ప్రజల పార్టీ అని ఈ యొక్క సభ్యత్వ నమోదు ఒక ఉద్య మంలో సాగుతుందని తెలియజేశారు.పార్టీ సభ్యత్వ నమోదు తీసుకొని భవిష్యత్తులో కుటుంబానికి భరోసాగా ఉంటుందని భావించి జనసేనపార్టీఅభ్యున్నతకు తోడ్పడాలనిఈసందర్భంగా ఆయన కోరారు.

## లక్ష్మీపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేలు మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలం అనంతరాజు పురం పంచాయతీ (లక్ష్మీపాలెం)లో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగాజరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు కె విజయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగాఆమె లబ్ధిదారులతో కాసేపుముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలు సుకున్నారు. అనంతరం విజయ మ్మ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, పింఛన్ల పెంపు ద్వారా వేలాది కుటుంబాల్లో వెలుగులు నిండాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి , కడప పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బైసాని ప్రతాపరెడ్డి బద్వేల్ మండల క్లస్టర్ ఇంచార్జ్ బిజి వేముల రామచంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మన్యం రామిరెడ్డి, ఒంటే పిరయ్య, గానుగపెంట శ్రీనివాసులు, డీలర్ శ్రీను, సుబ్బరా యుడు, యామయ్య కుమార్, రమణ, రామరాజు, వెంకట సుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ జయరాములు, లక్ష్మీపాలం దేవస్థానం చైర్మన్ సంజీవ కుమార్ నరసింహులు మొదలైన వారు పాల్గొన్నారు...

# సైన్సు సంస్థల ఆవశ్యకత సమాజానికి ఎంతో ఉంది: జెవివి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సైన్సు సంస్థల ఆవశ్యకత ప్రస్తుత సమాజంలో ఎంతో ఉందని జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రొద్దుటూరు లోని నందిని క్లాత్ మార్కెట్ నందు గల జెవివి ఆఫీస్ ప్రాంగణంలో జెండాను జెవివి సీనియర్ నాయకులు, జిల్లా గౌరవ సలహాదారులు గోపీనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రజల జీవన విధానంలో సైన్సు, శాస్త్రీయతలకు ప్రముఖ స్థానం ఉందని, వాటిని ప్రస్తుత పాలకులు సూడో సైన్సుతో గందరగోళంలోకి నెడుతున్నారని, ప్రజలు హేతుబద్ధంగా ఆలోచించాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక 1988లో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు అనేకమంది మేధావులు, సైంటిస్ట్ లు, డాక్టర్స్, సైన్సు రంగంలో పనిచేసే వారితో ప్రారంభం అయ్యిందని చెప్పారు. జెవివి అక్షరాస్యత ఉద్యమం లో ఎందరికో చదువు చెప్పిందని,సారా వ్యతిరేక పోరాటంలో మహిళలకు తోడుగా మార్గ నిర్దేశకత్వం చేసిందని అన్నారు. జిల్లా గౌరవ సలహాదారులు గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించే తత్వం ప్రజల్లో పెరగాలని, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం రావాలని అన్నారు. జిల్లా యూత్ కన్వీనర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక విద్య,ఆరోగ్య, పర్యావరణ, మహిళా రంగాలలో పనిచేస్తోందని అన్నారు. పల్లెల్లో జెవివి పని చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నంగా రాజేష్, జెవివి నాయకులు జి.టి. ఈశ్వరయ్య, మధుసుధన్‌రెడ్డి,అల్లాబకస్,రవిబాబు, మురళీగుప్త, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## దువ్వూరులో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి తొమ్మిదవ వార్షికోత్సవం

– తెల్లవారుజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరులో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా ఊహించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి తొమ్మిది ఏళ్లు పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కలిసి ఈ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు శ్రీ గొల్లపిన్ని వెంకట లక్ష్మీ నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో మరో ముగ్గురు పురోహితులు అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మండలంలోని ఆర్యవైశ్య మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆర్య వైశ్య కమిటీ మండల అధ్యక్షులు అరవేటి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా, మధ్యాహ్నంభక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దువ్వూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారినిదర్శించుకునితీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలోఆర్యవైశ్య గౌరవ అధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య, వి.వి. స్వామి, అరవేటి రవీంద్ర, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, వాసవి కమిటీ సభ్యులు మహిళా మండల సభ్యులు పాల్గొన్నారు.

## కోళ్లు , గొర్రెలు వ్యాధి నిరోధకత పెంచేందుకు ఉచితంగా మందుల పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని రేగళ్లపల్లె గ్రామంలో తెగులు సోకి చనిపోతున్న కోళ్లు మరియు గొర్రెలు వ్యాధి నిరోధకత పెంచడానికి రైతుల నుండి కిసాన్ మిత్ర కాల్ సెంటర్ కి ఫోన్ రాగా తక్షణమే సంస్థ స్పందించి సుస్థిర వ్యవసాయ కేంద్రం సి ఎస్ ఏ సంస్థ మరియు ప్రొద్దుటూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ రైతు సంఘం వారు రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు రైతులకు తాళమాపురం గ్రామం పశు వైద్యశాల డాక్టర్ వలి రైతులకు మందులు వాడకం ఉపయోగించే విధానము దానివల్లకలిగేఫలితాలురైతులకువివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈవో విడుదల పవన్ కుమార్, సి ఎస్ ఏ సంస్థ నాచురల్ ఫార్మింగ్ కోఆర్డినేటర్ నాగవేణమ్మ, సునీత, అలాగే రైతు సంఘం డైరెక్టర్లు మాచనూర్ భాస్కర్ రెడ్డి, మోలే మల్లేశ్వర్ రెడ్డి, అలాగే ఏజే బయో రిసోర్స్ సెంటర్ అధినేత అభిషేకం, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికే స్వచ్ఛ రథంలు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ రథంలకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇంటింటికి వచ్చే స్వచ్ఛ రథానికి ప్లాస్టిక్, గాజు, పేపర్ వంటి పనికిరాని వ్యర్థాలను చెత్త బండి వారికి ఇస్తే తూకం వేసి వాటికి బదులు నిత్యావసర వస్తువులు లేదా డబ్బులు ఇస్తారన్నారు. గ్రామాల వారీగా ఫిబ్రవరి 28 నుండి మార్చి 31 వరకు ఈ స్వచ్ఛ రతం గ్రామాలలో తిరుగుతూ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినిగం చేసుకొని గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థం వెలుగు సంస్థలో అన్నవితరణ

– సర్వేయర్ వెంకటరత్నం వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సర్వేయర్ వెంకట రత్నం,తల్లి స్వర్గీయ సరోజమ్మ జ్ఞాపకార్థం అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల,వృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం వెలుగు సంస్థకు సర్వేయర్ వెంకటరత్నం తన కుటుంబ సభ్యులతో విచ్చేసి దివ్యాంగులను మరియు వృద్ధులను ప్రేమతో పలకరించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తన తల్లి స్వర్గీయ సరోజమ్మ జ్ఞాపకార్థం వెలుగు దివ్యాంగులు,వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేయర్ వెంకట రత్నం తన కుటుంబ సభ్యులతో వెలుగు సంస్థ కు విచ్చేసి ప్రతి సంవత్సరం అనవాయితీగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిజేస్తూ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్ర మంలో సర్వేయర్ వెంకటరత్నం,వారి కుటుంబ సభ్యులు వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,వెలుగు చిన్నారులు,వృద్ధులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

– భూమిరెడ్డి ఉమాదేవి

**చక్రాయపేట మేజర్‌న్యూస్:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతిమణి భూమిరెడ్డి ఉమాదేవి ఆకాంక్షించారు. శనివారం చక్రాయపేట మండలంలోని కస్తూర్బా, గురుకుల, ఆయా ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి పరీక్షల సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని, ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు వెంకట సుబ్బయ్య, రవికిరణ్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఎరికల్ రెడ్డి, శివారెడ్డి, ఆంజనేయులు, నరసింహారెడ్డి, రవీంద్రారెడ్డి,పాల్గొన్నారు



## టైలర్స్ డే సందర్భంగా వృద్ధులకు అల్పాహారం




**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** టైలర్స్ డే సందర్భంగా ఖాజీపేట మండలంలోని మాస్టర్స్ అండ్ వర్కర్స్ ఆధ్వర్యంలో భూమాయపల్లె సమీపంలోని అమ్మ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు శనివారం ఉదయం అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ టైలర్ వృత్తి సమాజానికి ఎంతో సేవ చేసే వృత్తిగా నిలిచిందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా దుస్తులను కుట్టిజీవనోపాధి సాగించేకుట్టుదారులు కష్టపడి పనిచేసే కార్మికులని పేర్కొన్నారు.ఫ్యాషన్‌మార్పులకుఅనుగుణంగాతమనైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటూ సమాజానికి సేవ చేస్తున్న టైలర్ల సేవలు అభినందనీ యమ న్నారు.సమాజ సేవలో భాగంగా అనాథలు, వృద్ధులకు సహాయం చేయడం తమబాధ్యతగా భావించిఈకార్యక్రమాన్నినిర్వహించినట్లు తెలిపారు. ఆశ్రమం లోని వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టైలర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## కనక రుద్రమ్మ తిరునాళ్లకు చాందిని వాహనాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి : ఎస్సై చిన్న రెడ్డప్ప

**పుల్లంపేట మేజర్ న్యూస్ :**తిరుపతి జిల్లా పుల్లంపేట పోలీస్ స్టేషన్ మండల పరిధిలోని పీబీజీ పల్లి గ్రామ సమీపంలో సోమవారం 2 తారీఖున జరగనున్న కనక రుద్రమ్మ వారి తిరునాళ్ల సందర్భంగా ఆసమయంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై చిన్నారెడ్డప్ప తెలిపారు తిరునాళ్లకు సంబంధించి చాందిని వాహనాలు (లైటింగ్ వాహనాలు) ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు తప్పనిసరిగా ముందుగా పుల్లంపేట పోలీస్ స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని అనుమతి లేకుండా ఎటువంటి వాహనానికీ ఉత్సవ ప్రాంగణంలో ప్రవేశం ఉండదని ప్రజలు శాంతి భద్రతలను కాపాడే దిశగా పోలీసులకుసహకరించాలని కోరారు. ఈ విషయాన్ని గ్రామ పరిధిలో చాందిని వాహనాలు ఏర్పాటు చేసే వారందరికీ తెలియజేయాలని ఎస్ఐ సూచించారు.

## తెలుగుభాష పరిరక్షణకు కృషి చేయాలి

– కాంగ్రెస్ నేత డా.తులసిరెడ్డి




**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగుభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. అమలాపురంలోని కిమ్స్ మెడికల్ కళాశాల ఛైర్మన్ చైతన్య రాజు అధ్యక్షతన మూడో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభల్లో తులసిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలుగుభాష వారసత్వ ఆస్తి అని, దీన్ని పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. ఆ జీఓ ను ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కొనసాగించడం మరింత శోచనీయం అన్నారు. శ్వాస, భాష ఒకటేనని, శ్వాస ఆగితే మనిషి చస్తాడని, భాష ఆగితే జాతి చస్తుందన్నారు. జీఓ 85 ని రద్దు చేసి ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడే తెలుగుభాష రక్షింప బడుతుందన్నారు.

## భారత భారతీ సాహిత్యరత్నాకర పుత్తా పుల్లారెడ్డి వ్యాయ సమాలోచన జాతీయ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే వరద

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**
కడప శంకరాపురం ఐ.ఎం.ఎ హాల్‌లో శనివారం కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో భారత భారతి సాహిత్యరత్నాకర పుత్తా పుల్లారెడ్డి వ్యాయ సమాలోచన జాతీయ సదస్సు కార్యక్రమంలోఎమ్మెల్యేనంద్యాలవరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కేంద్ర సాహిత్యఅకాడమీఅవార్డుగ్రహీతఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు, ఉపకులపతి డాక్టర్ వై.యస్.ఆర్ ఆర్కిటెక్చర్ & ఫైనాన్స్‌యూనివర్సిటీకడపఆచార్య బి.జయ రామిరెడ్డి, పుత్తా పుల్లారెడ్డి 'శృంగార శాకుంతల (బాల నందినీ వ్యాఖ్య)' గ్రంథావిష్కర్త, ఉపకులపతి సురవరంప్రతాపరెడ్డితెలుగు విశ్వవిద్యాలయం ,హైదరాబాద్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, శృంగార శాకుంతల (బాలనందినీ వ్యాఖ్య) సమీక్ష అవధాన జగదేక సమ్రాట్ తిరుపతి డాక్టర్ మేడసాని మోహన్, మహాభారత విజ్ఞాన సర్వస్వం (ప్రత్యేక ఉపన్యాసం) విశ్రాంత ఆచార్యులు శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం అనంతపురం ఆచార్య శలాక రఘునాథ శర్మ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత.డి.కె. చదువుల బాబు, ఉపాధ్యక్షులు వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంత రావు, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, సభా సమన్వయం, సంయుక్త కార్యదర్శి వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం భూమిరెడ్డి స్వరూప రాణి, లయన్, ప్రముఖ ఆడిటర్ కె.ఖాసీం ఖాన్ తదితర రచయితలు పాల్గొన్నారు.



## బద్వేల్ అవోపా వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

– అవోపా అధ్యక్షుడు నూకలరెడ్డయ్య



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆర్థోపెడిక్ వల్ల నొప్పుల సమస్యలతో సతమతమవుతున్నప్రజలకుహైదరాబాద్ పట్టణానికి చెందిన ఓీనియర్ డాక్టర్ అంజనీ కుమార్ ఎమ్మెస్ ఆర్తో వారి ఆధ్వర్యంలో ఉచితముగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆవోపా అధ్యక్షుడు నూకల రెడ్డయ్య తెలిపారు. బద్వేల్ ల్ చుట్టు పక్కల పరిసర ప్రాంతాలలో ప్రజలు ఆదివారం బద్వేల్ పట్టణం అమ్మవారి శాల వీధిలోని శ్రీ వాసవి కళ్యాణ మండపములోఅవోపా ఆర్యవైశ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో ఉచిత మూగ వైద్య శిబిరం సిబ్బంది ద్వారా ప్రజలకు ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు చూడబడనని ఆయన తెలిపారు ఈ వైద్య శిబిరంలో ఎముకల మెరుగుదల గుర్తించే 2000 రూపాయల విలువగల పరీక్షలను ఉచితంగా చేయబడునని అనంతరం డాక్టర్ పేషెంట్లు పరీక్షించి వారికి వచ్చిన వ్యాధికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య శిబిరంలో మోకాళ్ళ నొప్పులకు సంబంధించిన వ్యాధులకు నివారణ కొరకు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా ఆయన తెలిపారు.

## సర్వైకల్ క్యాన్సర్ ముప్పును పూర్తిగా నివారించడమే హెచ్ పీవీ టీకా ధ్యేయం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సర్వైకల్ క్యాన్సర్ ముప్పును పూర్తిగా నివారించడమే హెచ్ పీవీ టీకా ధ్యేయమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్‌ఆఫీసర్ శోభారాణి తెలిపారు. శనివారం స్థానిక వైవిఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో ఈ విషయమై ఆమె మాట్లాడుతూ బాలికలకు అందరికి 28న దేశవ్యాప్తంగా ఉచితంగా హెచ్‌పీవీ టీకాను దేశంలోని కౌమార దశలో ఉన్న బాలికలకు ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) నుండి రక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించిందని, ఈ నెల 28వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 14–15 ఏళ్ల వయస్సు గల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించిందని వివరించారు. ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ ముప్పును పూర్తిగా నివారించడమని తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించ నున్నారని, దశలవారీగా బాలికలకు ఈ టీకా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఈ టీకా మహిళలను వేధించే ప్రధాన క్యాన్సర్లలో సర్వైకల్ క్యాన్సర్ ఒకటి. చిన్న వయస్సులోనే (14–15 ఏళ్లలో) ఈ టీకా తీసుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, భవిష్యత్తులో ఈ క్యాన్సర్ సోకకుండా అత్యుత్తమ రక్షణ లభిస్తుందని వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్, ఎం.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూఈఅవకాశాన్ని అర్హులైన బాలికలందరూ ఉపయోగించుకోవాలని భవిష్యత్తులో అమ్మాయిలందరూఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. స్కూల్‌హెడ్మాస్టర్, విజయభాస్కర్, ఉపాధ్యాయులు, శిల్పలత, తులసి ఆశ పాల్గొన్నారు




## అంగరంగ వైభవంగా దుర్గమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు

– జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:**
స్థానిక సాయినగర్‌లో వెలసిన శ్రీదుర్గాదేవి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు, ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవి కుమార్ రెడ్డి వెల్లడించారు. మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు మహోత్సవాలకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేద పండితుల నేతృత్వంలో వివిధ విశేష,ప్రత్యేకపూజలు నిర్వహిస్తామని, విగ్రహా, ప్రాణ ప్రతిష్టలతో పాటు పార్వతీ పరమేశ్వరుడి కళ్యాణోత్సవం, అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశామన్నారు. అలాగే తన సతిమణి మాజీ సర్పంచ్ రాధిక రెడ్డి సంకల్పంతో ఆలయాన్ని నిర్మించారని వివరించారు. ప్రజలు ఈ మహోత్సవాల్లో పాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు.

## భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్‌గా భూమి రెడ్డి భాస్కర్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ గా భూమి రెడ్డి భాస్కర్ రెడ్డిని జిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డి శనివారం నియమించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అర్బన్ వన్ పట్టణ కమిటీ భూమిరెడ్డి భాస్కర్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో దార్మిక సెల్ జిల్లా కన్వీనర్ గా నియమించినజిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డికి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కి, జమ్మలమడుగుశాసనసభ్యులుచదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డికి, ఎంపీ సీఎం రమేష్ కి, మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగలశశిభూషణ్‌రెడ్డికి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డికి, ఎన్టీఆర్ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డికి అందుకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదములుతెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రొద్దుటూరు అర్బన్ వన్ పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర రావు, పట్టణ వన్ ప్రధాన కార్యదర్శి చెన్నా మోహన్ ముత్యాల శ్రీశ్రీ కార్యదర్శి హరికృష్ణ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరమేశ్వరరావు ఓ బి సి మోర్చా పట్టణ అధ్యక్షుడు వన్ తుపాకుల చౌడయ్య మరియు శివకుమార్, ముత్యాల యజ్ఞావలిఖి పాల్గొన్నారు.



# నడిమి చర్ల గ్రామం అగ్రహారం హరిజనవాడలో పౌర హక్కుల దినోత్సవం

**కలకడ మేజర్ న్యూస్ :** నేడు అన్నమయ్య జిల్లా, కలకడ మండలం నడిమిచెర్ల పంచాయతీ అగ్రహారం ఎస్సీ కాలనీ నందు పౌరహక్కుల దినోత్సవం మండల డిప్యూటీ తహసిల్దార్ భార్గవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు మేరకు మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రతి నెల చివరి వారంలో ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే )నిర్వహించి ఎస్సీ, ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి అట్రాసిటీ నివారణ అధికారులు కృషి చేయాలని కోరారు. మండలంలో 14 ప్రభుత్వ శాఖల అధికారులు ఉంటే అందులో నాలుగు శాఖల అధికారులు హాజరవ్వడం చాలా బాధాకర విషయం అని ఇది అట్రాసిటీ గానే భావించాలని కావున హాజరుకాని అధికారులకు



షోకస్ నోటీసులు ఇవ్వాలని డిప్యూటీ తాసిల్దార్ కి ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ఎస్సీ ,ఎస్టీ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వీరు కోరారు అదేవిధంగా ఇంక మీదట జరిగే ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలకు మరియు పౌర హక్కుల దినోత్సవాలకు హాజరయ్యే మండల స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో రికార్డులు (ఫైల్స్) లతో హాజరుకావాలని అలా హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునేందుకు కలెక్టర్‌కు నివేదిక పంపిస్తానని వీరు తెలిపారు. అనంతరం గిరిజన సంఘ జిల్లా నాయకులు కిల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా స్మశాన వాటికి దారి సమస్య లేకుండా ఉందని, గ్రామంలో త్రాగునీటి సమస్యకు కొరతగా ఉందని మరియు విద్యుత్ లైను కిందికి దిగజారి పోయిందని కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపాలని అధికారులను క కోరడంతో డిప్యూటీ తాసిల్దార్ భార్గవి మాట్లాడుతూ ఈ కాలనీలో నెలకొన్న సమస్యలను గురువారం లోగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు మరియు ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను వారికి అందేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ దేవి, వెలుగు ఏపిఎం పురుషోత్తంరెడ్డి,ఏపీఓసుజాత, ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతమ్మ, కాలనీవాసులు విజయ్ కుమార్ ,శివరాం, రమణ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

– ఆకట్టుకున్న విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** తరిగొండ రోడ్డులోని గ్రేస్ గార్డెన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం మానవ అభివృద్ధికి మూలాధారమన్నారు. సి. వి. రామన్ జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. సైన్స్ దినోత్సవం ద్వారా శాస్త్రీయ దృక్పథం,పరిశోధనా ఆసక్తి మరియు విజ్ఞాన చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించవచ్చున్నారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలను ఆమె పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ గార్డెన్ డైరెక్టర్ బాబు జాన్,బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ,ఉపాధ్యాయులు మల్లిఖార్జున,జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ప్రభుచరణ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నీలాపురంలో నూనె గింజల పంటలపై రైతులకు అవగాహన

– ఏరువాక సమన్వయకర్త డాక్టర్ కృష్ణప్రియ

**దువ్వూరు,మేజర్ న్యూస్ :** రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, నూనె గింజల సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించాలని కడప జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్. కృష్ణ ప్రియ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని భారత నూనె గింజల పరిశోధనా సంస్థ (ఐఐఓఆర్ ) ఆధ్వర్యంలో అమలవుతున్న షెడ్యూల్ క్యాస్ట్ ప్రణాళిక ( ఎస్ సి ఎస్ పి ) ప్రాజెక్టులో భాగంగా, దువ్వూరు మండలం నీలాపురం గ్రామంలో నూనె గింజల పంటల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ కృష్ణ ప్రియ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో పంటల విభిన్నీకరణ అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. నూనె గింజల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూఇతర పంటలతో పోలిస్తే నూనె గింజల సాగుకు పెట్టుబడి తక్కువ. తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో కూడా ఇవి మంచి దిగుబడిని ఇస్తాయి. పంట మార్పిడి పద్ధతిలో నూనె గింజలను సాగుచేయడంవల్ల భూసారం పెరుగు తుంది.



రైతుల ఆదాయ వృద్ధికి ఈ పంటలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నీలాపురం గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సాగు పద్ధతులపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు (విఏఏ ) జెరుషా రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు.

# దువ్వూరు జడ్పీ హైస్కూల్‌లో సైన్స్ దినోత్సవ వేడుకలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దువ్వూరులో జాతీయ సైన్సు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో తొలుత భారతరత్న సి వి రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులందరు పూలమాల వేసి నివాళులర్పించారు. రామన్ సైన్స్ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడడం జరిగింది. విద్యార్థులు కూడా సైన్స్ బాగా చదివి శాస్త్రవేత్త లుగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు జె. చెన్నయ్య, యం శ్రీలత, ఎ. సంజీవరాయుడు, వై. విజయలక్ష్మి ప్రధానపాత్ర వహించి పిల్లలకు మిఠాయులు పంచారు. అనంతరం సైన్స్ పోటీలలో విజేతలైనవారికి బహుమతుల పంపిణీతో కార్యక్రమం ముగిసింది

# కనపర్తి లేఔట్‌ను పరిశీలించిన గృహ నిర్మాణ సంస్థ పీడీ వి.రాజారత్నం

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా అధికారి వి. రాజారత్నం మండలంలోని కనపర్తి లేఔట్‌ను శనివారం గృహ నిర్మాణ శాఖ ఏఈ మినీల్‌తో కలిసి పరిశీలించారు. కనపర్తి లేఔట్‌లో ఆప్షనల్ త్రీ విధానంలో ఇళ్ల నిర్మాణ పనులు గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన పీడీ రాజారత్నం, కాంట్రాక్టర్ తిరిగి ముందుకు వచ్చి పనులను పునఃప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆప్షనల్ త్రీ ద్వారా ఇల్లు నిర్మించు



కుంటున్న లబ్ధిదారులు ఎవ్వరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రతి లబ్ధిదారుడి ఇల్లు తప్పకుండా పూర్తి చేయబడుతుందని హామీ ఇచ్చారు. అలాగే గృహ నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయిన ఉపాధి హామీ పని దినాల నగదును కాంట్రాక్టర్‌కు అప్పగించాలని సూచించారు. ఇప్పటికే డబ్బులు చెల్లించిన లబ్ధిదారుల ఇళ్లను పూర్తి చేస్తామని,ఉపాధి హామీ డబ్బులు ఖాతాలో పడినా ఇంకా చెల్లించని వారు వెంటనే చెల్లించాలని ఆయన తెలిపారు. ఇదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం గృహ లబ్ధిదారులకు అదనపు సాయం అందిస్తుందని వెల్లడిం చారు. ఎస్సీ,బీసీ లబ్ధిదారులకు అదనంగా రూ. 50,000, ఎస్టీ లబ్ధిదారులకు అదనంగా రూ. 75,000 సహాయం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తంగా కనపర్తి లేఔట్‌లో గృహ నిర్మాణ పనులు త్వరలో పూర్తి స్థాయిలో కొనసాగుతాయని, లబ్ధిదారులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని జిల్లా అధికారి మరోసారి భరోసా ఇచ్చారు.

# ఫించన్లు పంపిణీ చేసిన షేక్ అమానుల్లా

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని 27 వ డివిజన్ గౌస్ నగర్ లో శనివారం ఉదయం 7 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణి కార్యక్రమం ప్రారంభమైంది. తెదేపా జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి,కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి ల ఆదేశాల మేరకు ఫించన్లు పంపిణీ చేశారు. 27వ డివిజన్ తెలుగు దేశం పార్టీ నాయకులు,165 వ పోలింగ్ బూత్ ఇన్చార్జి షేక్ అమానుల్లా,సచివాలయ సిబ్బందితో కలిసి 4 బూతులు తిరిగి వృద్ధులు,దివ్యాంగులు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెల సామాజిక ఫించన్లు ఈనెల 28 వ తేదీనే పంపిణీ చేయాలని ఆదేశించిన సీఎం చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నెలాఖరునే అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. వారి దీవెనలు ఎల్లప్పుడూ మన సీఎం నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే మాధవి కి ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు



# లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం పాల్గొని, జగడం పల్లి బాలాజీ నగర్ పరిధిలో ఉన్న అర్హులైన లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి , కూడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డిఆదేశానుసారం,వీఆర్వో ఈశ్వరయ్య , సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని నిర్వహించారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని సకాలంలో అందుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సయ్యద్ మెహతాజ్



బేగంమాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోంది. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా సమాజంలోని బలహీన వర్గాలకు భరోసా కల్పించడం జరుగుతోంది. పేదల ఇంటి తలుపు వద్దకే ప్రభుత్వ సహాయం చేరేలా తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అని అన్నారు. అదేవిధంగా గతంతో పోలిస్తే ఈ ప్రభుత్వం పెన్షన్ల పంపిణీలో పారదర్శకతను పెంచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా వ్యవస్థను మరింత బలోపేతంచేసిందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, నిరాశ్ర యులు, దివ్యాంగులు ఆర్థికంగా ఆత్మగౌరవంతో జీవించేందుకు ఈ పథకం దోహదపడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం,సీఎంచంద్రబాబు నాయుడు దూరదృష్టి పాలన వల్లే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లోనిజమైనమార్పుతీసుకొస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీనాయకులు,సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లబ్ధిదారులు తమకు ఇంటివద్దకే పెన్షన్ అందజేయడంపై సీఎం చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వెటర్నరీ వైద్యుడి నిర్లక్ష్యం,బాధ్యతారాహిత్యం

■ అతడి అవినీతి,అధికార దుర్వినియోగంపై విచారణ జరపాలి ■ వైకాపా మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి బీరంగి రేవతి డిమాండ్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని ఓ వెటర్నరీ వైద్యుడి బాధ్యతారాహిత్యం వల్ల అనేక మూగ జీవాలు బలైపోయాయని,అతని అవినీతి, అధికార దుర్వినియోగంపై విచారణ జరపాలని వైఎస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి బీరంగి రేవతి పేర్కొన్నారు.శనివారం స్థానిక ది మదనపల్లె ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైకాపా మున్సిపల్ ఏరియా సెక్రెటరీ నాగమణితో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ డాక్టర్‌సిరిల్‌లారెన్స్‌వెటర్నరీలో అసిస్టెంట్ సర్జనుగా విధులు నిర్వహిస్తూ,అదేసమయంలో హోప్ హైస్కూల్ కరస్పాండెంటుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.దీనిపై వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ లక్ష్మయ్య ఆకస్మిక తనిఖీ చేసి లారెన్స్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించారని అతనిని అసిస్టెంట్ సర్జన్ హోదా నుండి తొలగించిన విషయాన్ని గుర్తుచేశారు. సిటిఎం,అంగళ్లులో వెటర్నరీ వైద్యుడిగా అనేక అవకతవకలకు పాల్పడినట్లు నిర్ధారించినట్లు ఆయన వెల్లడించారని తెలిపారు.ఒక ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సంపాదన ఆశతో ఇతర కార్యకలాపాలపై దృష్టి పెట్టడం సమంజసం కాదన్నారు.అదేవిధంగా సిటిఎంలో పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఒక ఎయిడెడ్ పాఠశాలను తన ఆర్థిక స్వార్థం కోసం ఇతరులకు దారాదత్తం చేశారని విమర్శించారు.అదేవిధంగా ఆరోగ్యవరం టిబి ఆసుపత్రిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, మదనపల్లె ఎం.ఎల్.ఎల్ హాస్పిటల్ వద్ద ఒక జంతువుల చికిత్స క్లినిక్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇకపోతే వైద్యం కోసం తీసుకెళ్లిన తన టైగర్ డాగ్ మృతి చెందిందని,లారెన్స్ క్లినిక్ లో పనిచేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఇది జరిగిందన్నారు.దీనిపై తాను కోర్టును ఆశ్రయించానని, న్యాయం జరిగే వరకు పోరాడుతానని స్పష్టం చేశారు.లారెన్స్‌ని సస్పెండ్ చేయడంతో జంతు ప్రేమికులు ఎంతో ఆనంద పడుతున్నారని ,క్రిస్టియన్ మైనార్టీలలో ఇలాంటి చీడ పురుగు లేకుండా క్రైస్తవపెద్దలుచర్యలుతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా లారెన్స్ అధికార, దుర్వి నియోగంపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారం జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి : బీటీఏ



**కడప మేజర్‌న్యూస్ :** దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్య లను వెంటనే పరిష్కరించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షులు జ్యోతి బాబు, జిల్లా కోశాధికారి పెంచలయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి కొండయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర శాఖ ఇచ్చిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా శనివారం వారు కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయ్ కుమార్ కు మరియు డిఈవో ఆఫీస్ ఎడీలకు వారు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పే రివిజన్ కమిషన్ ను వెంటనే నియమించి 30శాతం మధ్యంతర భృతి (ఐ. ఆర్) ప్రకటించాలని,పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలు వెంటనే మంజూరు చేయాలని, నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవుల, బిల్లులు సత్వరమే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,ముఖ్యంగా 2003 డీఎస్సీ వారికి మెమో నెంబర్ 57 ప్రకారం వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని,ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 34 వేల కోట్ల బకాయిలను చెల్లించుటకు తగిన రూట్ మ్యాప్ ను ప్రకటించాలని,ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత చదువులకు ఉద్దేశించిన 342 జీవో కు అనుగుణంగా జిల్లావిద్యాశాఖ కార్యాలయం లోనే ఫర్మిషన్ ఇవ్వాలని,తక్కువ రోల్ పేరుతో పాఠశాలల మూసివేతను నిలుపుదల చేయాలని, నూతనంగా అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెగా డిఎస్సీ 2025లో జరిగిన అవకతవకలను వెంటనే పరిష్కరించాలని, మెరిట్ కమ్ రోష్టర్ను కాపాడాలని, మెరిట్ కమ్ రోష్టర్ ప్రకారం సీనియరిటీ లిస్టులు సిద్ధం చేసి పదోన్నతులు చేపట్టాలని,ఆశ్రమ, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో పదోన్నతులు వెంటనే చేపట్టాలనీ, అన్‌ట్రైన్డ్‌కిందసెలెక్ట్ అయిన ఎస్టీ ఉపాధ్యాయులకు ఇన్‌సర్వీసు లో ఉన్నత చదువులు చదువుకొనుటకు ఫర్మిషన్ ఇవ్వాలనీ, వారు డిమాండ్ చేశారు.

# శ్రీ వైష్ణవి స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

– విద్యార్థుల అద్భుత సైన్స్ ప్రదర్శనలు – సమస్యను గుర్తించి పరిష్కరించడమే "సైన్స్" – డాక్టర్ రామచంద్ర



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో "జాతీయ సైన్స్ డే"ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రామచంద్ర (అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ కెమిస్ట్రీ డిపార్ట్ మెంట్ కడప ఆర్ట్స్ కాలేజ్ ).మరియు పాఠశాల ఫౌండర్ ఆర్ రామానుజన్, పాఠశాల కరస్పాండెంట్ డా,,ఆర్. వి రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ప్రయోగాలను, నూతన నమూనాలను ముఖ్య అతిథి డాక్టర్ రామచంద్ర చూసి విద్యార్థులను అభినందించి,వారికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ డే అనేది మన భారత సైంటిస్ట్ అయినటువంటి సర్. సి.వి రామన్ అద్భుతంగా ఆవిష్కరించిన "రామన్ ఎఫెక్ట్" సందర్భంగా మనం సైన్సు దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాము. సైన్స్ అంటే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించడం మరియు ఎందుకు? ఎలా? ఏమిటి? అనే ప్రశ్నల ద్వారా సైన్స్ ఉద్భవిస్తుంది. కావున ఇప్పటినుండే మీరు ఇలా ఆలోచించడం మొదలు పెట్టాలని విద్యార్థులకు సూచించారు.అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఫౌండర్ రామనుజులు మాట్లాడుతూ సైన్స్ అనేది మన చుట్టూ ఉన్న పరిసరాలను చూసి గమనించిభిన్నంగాఆలోచించాలి. అలాగే భిన్నంగా ఆలోచించడం వలన సైన్స్ ఉద్భవిస్తుంది అని తెలిపారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ డా,, ఆర్ వి రామకృష్ణ మాట్లాడుతూ పుస్తక జ్ఞానమే కాకుండా నిజజీవితంలో ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా ఎంతో ముఖ్యమని అది ఇప్పటి నుండే మీరు తర్ఫీదు పొందాలని తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ సైన్స్ ఆవిష్కరణకువేరులాంటిదిసమస్యను విశ్లేషించడమే. కావున మొదటగా సమస్యను గుర్తించి దాన్ని పరిష్కరించడమే సైన్స్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఇంచార్జ్ శ్రీ కేశవరాయుడు మరియు సీ.బీ.ఎస్.ఈ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నమిత ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అల్లం వెంకటసుబ్బయ్య సతీమణికి మంచూరు పరామర్శ

**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం వేమలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లం వెంకటసుబ్బయ్య సతీమణి సుబ్బలక్షుమ్మ అనారోగ్యం కారణంగా కడప లోని శ్రీకర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శనివారం హాస్పిటల్ కు వెళ్ళి సుబ్బ లక్షుమ్మ ను పరామర్శించారు అనంతరం ఆమె ఆరోగ్య స్థితి గురించి డాక్టర్ల ను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు సుబ్బలక్షుమ్మ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మూరుగురుప్రసాద్‌రెడ్డి ఓబుల్‌రెడ్డి, రమణారెడ్డి, తుంగ కొండయ్య, పాలకొండు అయ్యవార్ రెడ్డి, అల్లం శ్రీనువాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## దేశ ప్రగతికి పరిశోధనలే మూలం

– ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

– ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**వేంపల్లె మేజర్ న్యూస్:** దేశ ప్రగతికి పరిశోధనలే మూలమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శనివారం ఫిజిక్స్ విభాగం హెచ్ఓడి మెహఫూజ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పుస్తక జ్ఞానం,సృజనాత్మకతఆలోచనలతోపరిశోధన దృక్పథాన్ని పెంచుకోవాలన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సెంట్రల్ డీన్ కొండారెడ్డి, ఐక్యూఏసి డీన్ కోటేశ్వరి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ సలహాదారులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణం తంబాబావి వీధికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సుంకు శెట్టి పాండు తల్లి వెంకటమ్మ శనివారం మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి హైదరాబాద్ నుండి నేరుగా స్మశాన వాటిక దగ్గరకు వెళ్లి ఆమెమృతదేహానికిపూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాగార్జున రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

స్టేట్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పేదల సేవలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో 28వ తేదీ అనగా ఒకటో తేదీకి ఒకరోజు ముందే వృద్ధాప్య వికలాంగుల వితంతు మరియు అనేక రకాల పింఛన్ లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది తెలుగుదేశం క్యాడర్ కలిసి ఏపీ స్టేట్ నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సంక్షేమము అభివృద్ధి రెండు చేసి చూపిస్తున్న నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటూ గ్రామాలు నగరాలు తద్వారారాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్టేట్ ముస్లిం కమిటీ ఆర్గనైజర్, బూత్ కన్వీనర్ ఖాదర్ బాషా, మాధవరం వన్ యూనిట్ కన్వీనర్ నాగూరు బషీర్ భాష, టీడీపీ గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళ మురళి రాయల్, సచివాలయ సిబ్బంది మరియు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాలి వాహనంపై ప్రసన్న వెంకటేశ్వర స్వామి దర్శనం..



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మండలం లక్ష్మీ పాలెం గ్రామంలో వెలిసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవ రోజు శనివారంయాలి వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు పురవీధులలో భక్తులకుదర్శనం భాగ్యం కలిగించారు. లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారము ఉదయము శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ని ఆలయ ప్రధాన అర్చకులు మొగదలై భరద్వాజ్ ఆధ్వర్యంలో పురోహితులు పూలతో శ్రీవారిని అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు కీర్తిశేషులు మాకినేని జంగయ్య కుటుంబం వారు వీరి దత్తు కుమారులు కీర్తిశేషులు వంకరాజు పిచ్చయ్య కుటుంబం వారు స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాలి వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు భక్తుల దర్శన అనంతరము శ్రీవారిని గ్రామోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . స్వామివారిని దర్శించుకున్న భక్తులు కాయా కర్పూరం అందించి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి దర్శించుకున్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆదివారం సింహ వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ చైర్మన్ సత్య సంజీవ కుమార్ తెలిపారు.

## భక్తులకు అన్నప్రసాద వితరణ



సిద్ధవటం మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 28 వ తేదీ శనివారం పెంచలకోన శ్రీ లక్ష్మీ నరసింహ క్షేత్రం లోని కాకతీయ సేవా సమాజం లో దివంగతులైన తమ తల్లితండ్రులు కీర్తిశేషులు శ్రీ తరిగోపుల నరసింహుల నాయుడు, కీర్తి శేషులు తరిగోపుల సుబ్బమ్మ గార్ల జ్ఞాపకార్థం చక్కటి రుచికరమైన 17 రకాల వంటకాలతో తెలుగుదేశం పార్టీ రాజంపేట పట్టణ మాజీ అధ్యక్షుడు తరిగోపుల సంజీవ రావు మరియు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మరియు కాకతీయ సేవా సమాజం అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ లు శ్రీ నరసింహ స్వామి దర్శనమునకు వచ్చిన భక్తులకు అన్ని దానముల కన్నా అన్న దానం మిన్న ..అనే నానుడితో అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు బుజ్జిబాబు నాయుడు, శివాజీ నాయుడు .శ్రీ సుధాకర్ నాయుడు , సింగన నారాయణ నాయుడు తో పాటు రాజంపేట కు చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు డాక్టర్ చెన్నూరు సుధాకర్, ఇడమడకల కుమార్, మనుబోలు వెంకటేశ్వర్లు, అంజిబాబు, బ్రహ్మయ్య ఆచారి, నాసిర్. తదితరులు తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు

నందలూరు మేజర్ న్యూస్: విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో 25% సీట్లను వివిధ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు కేటాయించనున్నారని మండల విద్యాశాఖ అధికారి అనంత కృష్ణ పేర్కొన్నారు.రాయచోటి డిప్యూటీ డీఈవో నాగయ్య పర్యవేక్షణలో శనివారం ఉదయం నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో ఆయన ప్రభుత్వం పంపిణీ చేసిన ఫ్లెక్సీ ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం 1వ తరగతిలో చేరబోయే విద్యార్థులకు ఈ అవకాశం ఉంటుందని, ఆర్థికంగా వెనుకబడిన ఓసి, బీసి కులాల వారికి మరియు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు, దివ్యాంగులకు ఈ సీట్లు కేటాయిస్తారని ఆయన తెలిపారు.కనుక అర్హులైనటువంటి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పదో తేదీ లోపల తమ పిల్లల పేర్లతో సచివాలయం, ఇంటర్నెట్, ఎంఈఓ ఆఫీస్, మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, విజయ కుమారి, గౌరీ, గీత, ఆర్ వి రమణమ్మ, రాజేంద్ర, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



## సమయపాలన పాటించి సిబ్బంది ఒత్తిడిని అధిగమించాలి

### – ఆర్టీసీ శిక్షణ తరగతుల్లో ఎన్ఎంయు నాయకులు సూచనలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి ఆదేశాల మేరకు కడప జోన్ నందు ఉన్న ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి శిక్షణ తరగతులను మదనపల్లి పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోమ్ శనివారం ఘనంగా ప్రారంభించారు.రెండు రోజులుపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 150 మంది సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగినది.ఈ శిక్షణా తరగతుల ముఖ్య ఉద్దేశం సంస్థ నందు సిబ్బంది సంక్షేమం కోసం జారీ చేసిన సర్క్యులర్లు మరియు జీవోలు అమలుపై అవగాహన,లీడర్షిప్ క్వాలిటీస్ పైన తగు సమాచారము,విధి నిర్వహణలో ప్రయాణికులతో ఎలా నడుచుకోవాలనే విషయాలపైన శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశము గౌరవ అన్నమయ్య జిల్లా డిపిటిఓ పి.రాము జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై,రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి రమణారెడ్డి పరిచయం వాక్యములతో ప్రారంభించబడింది. మోటివేషనల్ స్పీచ్ కు సంబంధించి, లీడర్షిప్ క్వాలిటీస్,సిబ్బంది ఆరోగ్యం,యోగ మెడిటేషన్ తదితర అంశాలపై ఆయా రంగాలలో నిపుణుల చేత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి తిరుపతి,చిత్తూర్,అన్నమయ్య జిల్లాలకు సంబంధించి 19 డిపోల నుండి రాష్ట్ర నాయకులు జోనల్ నాయకులు జిల్లా నాయకులు,డిపో నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ శిక్షణ తరగతులు జోనల్ అధ్యక్షులు పి.వినోద్ బాబు,జోనల్ కార్యదర్శి ఎం.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## ఘనంగా టైలర్స్ డే..



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలోని టైలర్స్ డే ని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ ఆధ్వర్యంలో ఉమ న్ తి నాగిరెడ్డి షాపు నందు టైలర్స్ డే జరుపుకోవడం జరిగినది ముఖ్య అతిథులుగా వచ్చిన మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ మాట్లాడుతూ టైలర్స్ అందరూ ఒక యూనిటీగా ఉండి ముందుకు పోవాలని టైలర్స్ కి ఏసహాయమైనా చేయడానికి ముందుకు ఉంటానన్నారు అంబకపల్లి నారాయణస్వామి మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటాను టైలర్స్ కష్టజీవులు ఎప్పుడూ కూర్చొని కుట్టడం వల్ల చిన్న వయసులోనే మోకాళ్ల నొప్పులు వెన్నుపూస నొప్పులు చూపు తగ్గడం జరుగుతుంది గవర్నమెంట్ ట్రైలర్లను దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా కోరుచున్నాను అన్నారు నూర్ భాషా సంఘం మాజీ అధ్యక్షుడు ఓతూరు రసూల్ మాట్లాడుతూ చేతివృత్తులలో టైలరింగ్ కూడా చాలా కష్టంతో కూడుకున్న పని ఈ పనికి ఆదరణ కరువైంది ప్రభుత్వాలు టైలర్స్ కు చేదోడుగా నిలవాలి అన్నారు పులివెందుల టైలర్స్ సంఘం అధ్యక్షుడు బాదుల్లా మాట్లాడుతూ టైలర్స్ కు గత వైయస్సార్సీపి ప్రభుత్వంలో జగనన్న చేదోడు ద్వారా 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించింది ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ప్రభుత్వం మా టైలర్స్ కి 100 యూనిట్ల లోపు విద్యుత్ షాప్ నడుపుతున్న టైలర్ కి ఉచితంగా ఇస్తే బాగుంటుంది టైలర్స్ కొంత ఆర్థికంగా నిలబడే అవకాశం ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ సోపాల వీర రిషికేశవరెడ్డి పులివెందుల టైలర్స్ అందరూ పాల్గొని కేక్ కట్ చేసి అందరూ భోజనాలు చేసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు.

## చిన్న కుడాలలో శనగల కొనుగోలు కేంద్రం పరిశీలన

**– తూకాలు, నాణ్యతపై డీసీఎంఎస్ క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు**

లింగాల మేజర్ న్యూస్:– లింగాల మండలంలోని చిన్న కుడాలలో ఏర్పాటు చేసిన శనిగల కొనుగోలు కేంద్రాన్ని కడప నుండి వచ్చిన డీసీఎంఎస్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శనిగల నాణ్యత, తూకాల కచ్చితత్వం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.

డీసీఎంఎస్ క్వాలిటీ కంట్రోల్ ఇన్‌చార్జ్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో తూకాలు సరిగా ఉన్నాయా లేదా అన్నది పరిశీలించామని, రైతుల నుండి సేకరించిన శనిగల నాణ్యతను కూడా తనిఖీ చేశామని వారు తెలిపారు. రైతుల సంతకాలు, వేలిముద్రలు రికార్డుల్లో సక్రమంగా నమోదు అయ్యాయా లేదా అన్నది కూడా పరిశీలించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్ర మేనేజర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. సూపర్వైజర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం శనిగల కొనుగోలు జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల డీసీఎంఎస్ ఇన్‌చార్జ్ సారెడ్డి గంగాధర్ రెడ్డి, రైతులు , సిబ్బంది పాల్గొన్నారు.



## శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకే సైన్స్ డే వేడుకలు



సంబేపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పరిశోధన దృక్పథం శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ డే వేడుకలు ఎంతో ఉపయోగపడతాయని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ మోడల్స్ ప్రాజెక్టులు ప్రయోగాలను ప్రదర్శిస్తూ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తల సేవలను స్మరించుకుంటూ దీప ప్రజ్వలన గావించారు. పునరుత్పత్తి శక్తి పర్యావరణ పరిరక్షణ డిజిటల్ టెక్నాలజీ ఆరోగ్య విజ్ఞానం వంటి విభిన్న అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం సమాజ అభివృద్ధికి బలమైన పునాది లాంటిది అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రయోగాత్మక అభ్యాసం వైపు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు సైన్స్ పోస్టర్ మేకింగ్ మోడల్ ప్రజెంటేషన్ తదితర పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# శాస్త్రీయ విజ్ఞానం ద్వారా దేశ సుస్థిరాభివృద్ధి కోసం కృషి చేయండి

## – ప్రొద్దుటూరు ఉప విద్యా శాఖాధికారి మీనాక్షి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శనివారం సర్ సి వి రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు చాపాడు ఎంఈఓ-2 వి. వంశీకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఏ. హరి నారాయణ, ప్రొద్దుటూరు ఎంఈఓ-1.బి.సావిత్రమ్మ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ హైస్కూల్, నడింపల్లి విద్యార్థినిలచే పర్యావరణ పరిరక్షణ నృత్యం మరియు వైవిఎస్ మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులచే సైన్సు నృత్యాలు ప్రదర్శించబడ్డాయి. సర్ సివి రామన్ సైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి.బి.అల్లా బకాష్ సి వి రామన్ యొక్క జీవిత విశేషాలను వివరించారు. వంశీకృష్ణ మాట్లాడుతూ సర్ సి వి రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొని ప్రజలకు తెలిపిన రోజున జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు సుస్థిరాభివృద్ధి కోసం శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని పర్యావరణ పరిరక్షణ ప్రకృతి సంపద పరిరక్షణ చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు. కరస్పాండెంట్ హరి నారాయణ మాట్లాడుతూ నిత్యం శాస్త్ర విజ్ఞానాన్ని తరగతులలో బోధిస్తూ ప్రయోగశాలలో ప్రయోగశాల ద్వారా నిరంతర కృషిచేసి విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలన్నారు. ఎంఈఓ-1 బి. సావిత్రమ్మ మాట్లాడుతూ విజ్ఞానం ద్వారా మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చునని తెలిపారు. క్లబ్ గౌరవాధ్యక్షులు, గోపీనాథ్ రెడ్డి గౌరవ సలహాదారులు రవి ప్రకాష్ , సలహాదారులు ఐ.మనోహర్ రెడ్డి విజయ మోహన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రవి ప్రకాష్, చంద్రశేఖర్ చెన్నకేశవరెడ్డి మరియు గోవర్ధన్ రెడ్డి లు విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ గురించి వివరించారు. ప్రశ్నా పత్రాల ఆవిష్కరణ తర్వాత విద్యార్థులకు పరీక్ష నిర్వహణ కమిటీ టాలెంట్ టెస్టును మొత్తం 150 మంది పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ఉప విద్యాశాఖ అధికార బహుమతి ప్రధాన సభలో మాట్లాడుతూ మన రాష్ట్ర ఇతివృత్తం సైన్స్ లో మహిళలు వికసిత్ భారత్ ద్వారా ఉత్తేజిత పరచడం మరియు దేశం కోసం సుస్థిరభివృద్ధి ద్వారా పాఠశాలలో సైన్స్ జిజ్ఞాసను పెంచాలన్నారు.అన్ని పాఠశాలలలో ప్రయోగాశాలలను ఉపయోగించి



విద్యార్థుల కోసం ప్రయోగాలను నిర్వహించి శాస్త్ర సాంకేతికతను పెంచాలన్నారు. రవి ప్రకాష్ ఫలితాలను ప్రకటించారు. ప్రథమ బహుమతి రూ.5000, ద్వితీయ బహుమతి రూ.3000, తృతీయ బహుమతి రూ.2000, మరియు 8 మందికి కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ఈ క్రింది వారికి అందజేశారు.

### ప్రథమ బహుమతి – కె. భరత్ రెడ్డి

ద్వితీయ బహుమతి లక్ష్మీ వెంకట్, తృతీయ బహుమతి చౌడేశ్వరి పూర్ణ, కన్సోలేషన్ బహుమతులు జె. నిరంజన్, సుమంత్, సుహానా, సంగీత, రవిచరణ్, శృతి, మహాలక్ష్మి, శివకేశవ్ నిలిచారు. ఈ సందర్భంగా గోపీనాథ్ రెడ్డి సైన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా శ్రీనివాసులు రెడ్డి, అధ్యక్షులుగా వై విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కె.తిరుమల కొండు, ఉపాధ్యక్షులుగా ఓ.రాజగోపాల్ రెడ్డి, కె.వెంకటాచలం, పి.సతీష్, శివగణపతి, జాయింట్ సెక్రటరీగా ఎస్ వి కళ్యాణ్ కుమార్ ఆర్థిక కార్యదర్శిగా ఆర్. సి.కే.గోవర్ధన్ రెడ్డి, పి. శ్రీనివాసరెడ్డి జిల్లా కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రొద్దుటూరు డివిజన్ లోని ప్రతి మండలానికి ఒక ఎగ్జిక్యూటివ్ సభ్యుని మొత్తంగా 18 మందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, శివప్రసాద్ రెడ్డి, ఆర్. గోవర్ధన్ మరియు దాతలు జి. వి. శేష శర్మ, శ్రీధర్ శర్మ, డి. నాగార్జున రెడ్డి, వి. సూర్య నారాయణ, డి. వి. సుబ్బా నాయుడు, ఐ.మనోహర్ రెడ్డి ఓ 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రామాలయ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

సుండుపల్లె మేజర్ న్యూస్ : ఆలయాల నిర్మాణంతోనే,ఆధ్యాత్మిక, భక్తి భావం పెరుగుతుందని,దైవచింతన మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శనివారం నాడు సుండుపల్లె మండలం,రాయవరం గ్రామం,కుడుముల్ల పల్లె నూతన రామాలయ ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రామాలయం అభివృద్ధికి కృషి చేస్తానని,గ్రామస్తులందరూ భవ్యమైన రామాలయం నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అంతకుముందు భూమి పూజ చేసిన అనంతరం రామాలయంలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ ముఖ్య నాయకులు,భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకులు హల్చల్...

### దేహశుద్ధి చేసిన స్థానిక ప్రజలు..



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలో నెల్లూరు రోడ్డు లో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో నిర్వహిస్తున్న బారులో యువకులుఅధికంగా మద్యం సేవించిన యువకులు మద్యం మత్తులో హల్చల్ చేస్తూరహదారి వెంబడి వెళుతున్న ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్న యువకులను గమనించిన స్థానిక ప్రజలు వారిని నివారించేందుకు ప్రయత్నించగా ప్రజలపై దాడికి యత్నించారు. వెంటనే స్థానికులు మద్యం మత్తులో దాడులకు పాల్పడు తున్న యువకులను అడ్డగించి దేహశుద్ధి చేశారు. దాడుల వల్ల కొద్దిసేపు ట్రాఫిక్ఇ అంతరాయం జరగడంతో వాహనదారులు అయోమయంలో గురయ్యారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించిఅదుపు చేయకపోతే నిత్యం లాంటి ఘర్షణలు చూడవలసి వస్తుందని స్థానిక ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

## మే 3వ తేదీన మండలంలో సంతృప్తి చంద్రగ్రహణం

లింగాల మేజర్ న్యూస్ : సంతృప్తి చంద్రగ్రహణం దర్శనమివ్వనుంది. ఈ సందర్భంగా గ్రహణ ప్రారంభం మధ్యాహ్నం 3:21 గంటలకు, పాక్షిక గ్రహణం మధ్యాహ్నం 3:50 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. సాయంత్రం 6:46 గంటలకు సంపూర్ణ గ్రహణం ప్రారంభమై, రాత్రి 6:50 గంటలకు గరిష్ట స్థాయికి చేరుకుంటుందని పేర్కొన్నారు. గ్రహణం



మొత్తం వ్యవధి సుమారు 3 గంటల 38 నిమిషాలు ఉంటుందని, దాదాపు 59 నిమిషాల పాటు సంపూర్ణ దశ కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయి. గ్రహణ కాలంలో భక్తులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రహణ సమయంలో బయట తిరగకుండా ఇంట్లోనే ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. గ్రహణం ముగిసిన తర్వాత స్నానం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని పురోహితులు రామ్ కుమార్ శర్మ తెలిపారు.

## గండికోట మైలవరంను సందర్శించిన కస్తూర్బాగాంధీ విద్యార్థినిలు

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు: కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి లోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు ఉపాధ్యాయ సిబ్బంది కడప జిల్లాలోని మైలవరం గండికోట ప్రాంతాలను సందర్శించుటకు కస్తూర్బా గాంధీ విద్యాలయ విద్యార్థునులు ఉపాధ్యాయ బృందం బోధన సిబ్బంది శనివారం ఉదయం గండికోట వైభవాన్ని సందర్శించడం కోసం విద్యార్థులతో కలసి వెళ్లడం జరిగింది. కస్తూర్బా గాంధీ ( బాలికల) విద్యార్థులు గండికోటా మైలవరం సందర్శించినబద్వేలు రెవిన్యూ డివిజన్ లోనీ కలస పాడు మండలం లోని పెండ్లిమర్రి కస్తూర్బాగాంధీ విద్యార్థినిలు ఉపాధ్యాయ బృందం మైలవరం గండికోట లోని కళాకృతులను విద్యార్థులలో వీక్షించారు మరియు గండికోట ప్రాముఖ్యతను గురించి సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు పసుపుల శ్యామల మేడం,ఉపాధ్యాయ రాలు, ఉమా దేవి లు విద్యార్థినులకు పరిసర ప్రాంతాల్లోనీ పుణ్య క్షేత్రాలను గురించి ఇంకా విద్యార్థినిలు భవిషత్ లో మరెన్నో విషయాలు తెలుసుకోవడం జరుగు తుందని తెలిపారు. విద్యార్థి సమాజంలో ఎలా నడుచుకోవాలి మన ఆశయం ఆలోచన ప్రతినిత్యం చదువుపై దృష్టి కేంద్రీకరించి సమాజానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలలకు మంచి పేరు తెచ్చుకునేందుకు విద్యార్థి దశలోనే నిరూపించుకునే అనుభవాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించి విద్యా బుద్ధులతో పాటు క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకొని మరెన్నో ప్రశంసలు అందుకునే అవకాశాలు ఉన్నాయని వాటిని అందుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే సమాజం లో మనకు మంచి పేరు తెచ్చుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు.




## ఘనంగా జాతీయ వైజ్ఞానిక వేడుకలు

కలసపాడు మేజర్ న్యూస్: జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా శనివారం కలసపాడు నందలి యస్.కే. కళాశాల, విద్యా సంస్థల ఆధ్వర్యంలో బోధనా సిబ్బంది విద్యా సంస్థల విద్యార్థిని, విద్యార్థులు మరియు బోధన సిబ్బంది జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా యస్.కే.విద్యా సంస్థల విద్యార్థిని విద్యార్థులు,యస్ కే.విద్యాసంస్థల సీ.ఏ.ఓ.షేక్ హెచ్ యం ఖాద్రి కళాశాల విభాగం ప్రిన్సిపాల్, వీ శ్రీని వాసులు, భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు రసాయన శాస్త్రం ఉపాధ్యాయుడు రాంప్రసాద్ నాయుడు రసాయం శాస్త్రం అధ్యాపకులు కే వెంకటేశ్వర్లు ప్రతాపరెడ్డి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు రాంప్రసాద నాయుడు రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు మురళీమోహన్ రెడ్డి, రాజారెడ్డి తదితర అధ్యాపక పాఠశాల ముఖ్య అధ్యాపకులు భాషు, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు, రవిప్రతాప్ రెడ్డి రాంప్రసాద్ నాయుడు మురళి మోహన్ రెడ్డి, రాజారెడ్డి అధ్యాపక ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.






## జాతీయ సైన్స్ డే సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ మూలవంకలో శాస్త్ర ప్రదర్శన

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : జాతీయ సైన్స్ డే సందర్భంగా కడప సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మూలవంక లో శనివారం శాస్త్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాల స్టాళ్లను జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎండి మునీమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టేందుకు ఇప్పటినుంచే కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలు శాస్త్రంపై వారి ఆసక్తిని ప్రతిబింబించాయని, ప్రయోగాత్మక అభ్యాసం ద్వారా విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన ఉత్తమ నమూనాలను రూపొందించిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తార్, ఫైజీ, సతీష్, ఖదిరుద్దీన్, నజీర్ బాషా, షాహినా పాల్గొన్నారు.

## కడపలోని శ్రీ చైతన్య హైస్కూల్ -4లో ఘనంగా సైన్స్ ఫెయిర్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ప్రకాష్ నగర్‌లోని పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సుబ్బరామరాజు, ఏజీఎం రమణయ్య హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు ప్రయోగాత్మక నమూనాలను రూపొందించారు. విజ్ఞాన శాస్త్రంపై తమ ఆసక్తి, సృజనాత్మకతను ప్రతిబింబించేలా వివిధ అంశాలపై వినూత్న ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన ప్రిన్సిపాల్ సుబ్బరామరాజు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఏజీఎం రమణయ్య కూడా విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసిస్తూ, విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని మరింతగా పెంచుకోవాలని సూచించారు. ఫెయిర్‌లో ఉత్తమంగా నిలిచిన ప్రాజెక్టులను ఎంపిక చేసి, ఆయా విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంది.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు సీఐ వెంకటేశులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి మూడు రోడ్ల కూడలి వరకు విద్యార్థులచే సైకిల్ యాత్ర వచ్చి మనవహారంగా నిలబడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశులు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో జరుపుకుంటారు. జాతీయ, జాతి, భాషా, సాంస్కృతిక, ఆర్థిక లేదా రాజకీయ విభజనలతో సంబంధం లేకుండా మహిళలు సాధించిన విజయాలకు గుర్తింపు పొందే రోజు ఇది. ఆ తొలినాళ్ల నుంచి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలోని మహిళలకు ఒక కొత్త ప్రపంచ కోణాన్ని సంతరించుకుంది. నాలుగు ప్రపంచ ఐక్యరాజ్యసమితి మహిళా సమావేశాల ద్వారా బలోపేతం చేయబడిన పెరుగుతున్న అంతర్జాతీయ మహిళా ఉద్యమం, మహిళల హక్కులు మరియు రాజకీయ మరియు ఆర్థిక రంగాలలో భాగస్వామ్యం కోసం మద్దతును పెంపొందించడానికి ఈ సంస్మరణను ఒక ర్యాలీ పాయింట్‌గా మార్చడంలో సహాయపడింది అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పిటిఎం ఎస్సై పరమేష్ నాయక్, అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేఎస్ఆర్ఎమ్‌లో ప్రాజెక్ట్ ఎక్స్ పో-2026





చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : కడప నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ (అటానమస్) లో నేషనల్ సైన్స్ డే--2026 సందర్భంగా "ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2026" పేరుతో ప్రతిష్టాత్మక సాంకేతిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వర్ధమాన ఇంజనీర్లు, ఆవిష్కర్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఉత్తమ అవకాశంగా నిలిచింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఉద్దేశించిన వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారని తెలిపారు. ఈ ఎక్స్‌పో విద్యార్థుల ఆలోచనా శక్తిని, సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రతిబింబించిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇడుపులపాయలోని (ఆర్‌జీయూకేటీ) ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వి.ఎస్.ఎస్. కుమారస్వామి గుప్తా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మేధో ఉత్సుకతను పెంపొందించుకుని సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. అంకితభావం, పట్టుదలతో ఆవిష్కరణలను కొనసాగించాలని ప్రేరేపించారు. సాంకేతిక ప్రతిభను పెంపొందించడంలో కళాశాల చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తుకు సమర్థ ఇంజనీర్లను తీర్చిదిద్దడంలో ఆచరణాత్మక అభ్యాసం కీలకమని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2026 విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలిచిందని వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు పరిశ్రమలకు సిద్ధమైన నిపుణులను తయారు చేయడంలో, క్యాంపస్‌లో ఆవిష్కరణ సంస్కృతిని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. కన్వీనర్ డాక్టర్ పి. శ్రీనివాస్ నేతృత్వంలో, విభాగాల సమన్వయకర్తల అంకితభావంతో కార్యక్రమం సజావుగా సాగింది. ఎక్స్‌పోలో నిర్మాణ రంగం, కృత్రిమ మేధస్సు (ూ×), ఐఓటీ (×శీ), పునరుత్పాదక శక్తి, ఆటోమేషన్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వంటి విభిన్న రంగాలకు చెందిన ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థుల విస్తృత సాంకేతిక దృక్పథాన్ని ఈ ప్రదర్శనలు ప్రతిబింబించాయని అధ్యాపకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఘనంగా స్వచ్ఛతా పక్షోత్సవాలు..



పులివెందుల మేజర్ న్యూస్: యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఖజ×ూ) తుమ్మలపల్లిలో ఫిబ్రవరి 16 నుండి 28 వరకు స్వచ్ఛతా పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాలలో భాగంగా రాంగోలి పోటీలు, వ్యర్థాల నుండి ఉపయోగపడే వస్తువులు తయారీ, క్విజ్ కార్యక్రమం మరియు స్వచ్ఛతకు సంబంధించిన నినాదాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మరియు పాల్గొన్న ఖజ×ూ ఉద్యోగులు, ూమీూ ఉద్యోగులు , కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ఖజ×ూ జీఎం శ్రీసుమన్ సర్కార్ , డీజీఎం కిషోర్ భగత్ మరియు ఇతర అధికారులు హాజరయ్యారు. డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న ఖజ×ూ అధికారుల పిల్లలకు కూడా బహుమతులు అందించి ప్రోత్సహించారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తుమ్మలపల్లిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పులివెందుల జీచీఖ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ గెస్ట్ లెక్చరర్‌గా హాజరై స్పీచ్ అందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ సైన్స్ యొక్క ప్రాముఖ్యత, దాని అభివృద్ధి మరియు సమాజంపై దాని ప్రభావాన్ని ఎంతో చక్కగా వివరించారు. కార్యక్రమంలో ఖజ×ూ అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం ఖజ×ూ జీఎం సుమన్ సర్కార్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ ని శాలువాతో సత్కరించగా, డీజీఎం కిషోర్ భగత్ వారికి మెమెంటో అందజేశారు. అదనంగా, స్వచ్ఛత -- పరిశుభ్రతపై తుమ్మలపల్లి గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ప్రభాస్ రంజన్ ,బాధవత్ శ్రీను , పి. కే.నాయక్ ,మోహన్ రెడ్డి,రాజు,విజయ్ కుమార్,తారకేశ్వర్ రావు,వాసు దేవ రెడ్డి,హర్ష, గౌతంకొల్లూర్, టీ సి స్ రెడ్డి,యశ్వంత్,సాంబ శివ రెడ్డి,కెమికల్ భాష,మల్లికార్జున రెడ్డి అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియాను అరికట్టాలి

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగేశ్వరరావు

కమలాపురం మేజర్ న్యూస్ : సిపిఐ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో భాగంగా కమలాపురం ఆందోళన చేయాడం జరిగింది. జి. నాగేశ్వరరావు సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ మాఫియా పెద్దఎత్తున విజృంభిస్తోందని, నిన్న జరిగిన పార్లమెంట్లో ఓ మహిళా ఎంపీ వైద్య రంగంలో జరుగుతున్న మోసాలను లోపాలను గురించి అనేక అంశాలుగా పాలకులు ముందు లేవనెత్తడం జరిగిందన్నారు. హెలు సంబంధించిన ఇన్సూరెన్స్ కంపెనీలు దృష్టిలో పెట్టుకొని దేశంలో వైద్యం జరుగుతోందన్నారు. పేషెంట్ హాస్పిటల్కు వెళ్తే వ్యాధి గురించి అడగకుండా ఏ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి హెల్త్ ఇన్సూరెన్స్ ఉందని రోగిని అడిగి వైద్యానికి ఉపక్రమించడం సిగ్గుచేటన్నారు. ఇటువంటి దారుణమైన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయని పార్లమెంట్లో కూడా చర్చ జరిగిందన్నారు. వైద్యం చేసే వైద్యుడిగా రాజ్యాంగం కల్పించిన దానిని ఉపయోగించుకుని ప్రజల ఆరోగ్యంపైన దాడి చేస్తున్నారని అన్నారు. కేవలం లాభాపేక్షతప్ప వైద్యో నారాయణ హరి నినాదాన్ని పక్కనపెట్టి డబ్బులు సంపాదనే ధ్యేయంగా వైద్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఉన్నత ఆశయాలతో వైద్య విద్య, మంచి సేవాభావంతో వైద్యం అందిస్తున్న డాక్టర్లు ఉన్నారని అలాంటి వారిని తమ పార్టీ గౌరవిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఏరియా కార్యదర్శి వర ప్రసాద్ నాయకులు రాయప్ప. అబ్రహం. చంద్ర పాల్గొన్నారు.



## నిరాశ్రయులకు అన్నదానం, పండ్లు పంపిణీ




కడప టౌన్, మేజర్ న్యూస్:- నగరంలోనో జిల్లా పరిషత్ కార్యాలయం దగ్గర ఉన్న ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహం లోని నిరాశ్రయులకు అన్నదానం, పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని షా సోషల్ జస్టిస్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ నిరాశ్రయులకు అన్నదానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడతామని తెలిపారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంత గొప్పదని చెప్పారు. ఈ కార్యక్రమంలో షా సోషల్ జస్టిస్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హుమెన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర మహిళా సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ మౌలాని, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి. రియాజ్ ఖాన్, రాష్ట్ర పబ్లిక్ రిలేషన్స్, స్పోర్ట్స్ విజయ్ సాయి, హెల్త్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ సుజాత, ఉమెన్ సెల్ సెక్రెటరీ సప్న, జిల్లా మీడియా ఇంచార్జ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిలో కూలీలకు ప్రత్యేక సదుపాయాలు



వీరబల్లి మేజర్ న్యూస్ : వీరబల్లి మండలం నూతనంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకంలో కూలీలకు అదనపు పని దినాలు ప్రత్యేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో జవహర్ బాబు ఏపీఓ చంద్రకళ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలకు గతంలో ఉన్న 100 రోజుల పనిని.. కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పెంచింది అన్నారు. కూలీలకు నిరుద్యోగ భృతి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పనిచేసిన తక్షణం నిర్ణీత సమయంలో వేతన చెల్లించే అవకాశం ఉందన్నారు. ఆలస్యమైతే తగు పరిహారం కూలీలకు ఇస్తామన్నారు. ప్రత్యేకంగా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసి గ్రామ సభల ద్వారానే గుర్తించి పనులకు ఆమోదించడం జరుగుతుందన్నారు. కొత్త పథకంతో సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతంగా అమలుపరుస్తున్నట్లు చెప్పారు. దీని వల్ల కూలీల వార్షిక ఆదాయం 25% పెరుగుతుంది అన్నారు. గుంతలు తీసే పనులకే పరిమితం కాకుండా చెరువుల పునరుద్ధరణ, రోడ్లు, గిడ్డంగుల నిర్మాణం లాంటి శాశ్వత ఆస్తుల కల్పనతో గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది జరుగుతుందన్నారు. వ్యవసాయ రైతులు ఇబ్బందులు పడకుండా పంట సాగు కోతల సమయంలో కూలీల కొరత రాకుండా ఏటా 60 రోజుల విరామం ఇచ్చే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఏ ఐ బయోమెట్రిక్ విధానాలతో అవినీతికి తావు లేకుండా వేతనాలు నేరుగా కూలీల ఖాతాల్లోకి జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రకళ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో ఇంటి పన్ను వసూలు చేయాలి..

**- డిఎల్‌పిఓ నాగరాజు**

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండలం లోని 21 పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది మార్చి నెల 5వ తేదీ లోపు 100% ఇండ్ల పన్నులు వసూలు పూర్తి చేయాలని డి ఎల్ పి ఓ నాగరాజు హెచ్చరించారు. శనివారం ఆయన అధికారుల సమీక్ష మాట్లాడుతూ మండలంలో ఇండ్ల పన్నులు రూ 27.60 లక్షలు డిమాండ్కు గాను రూ 17.54 లక్షలు వసూలు చేశారని ఇంకా రూ 10.08 లక్షలు వసూలు చేయాల్సింది ఉందని చెప్పారు. పన్ను వసూళ్లలో తంబళ్లపల్లె, కోసువారిపల్లి, రెడ్డి కోట, కొటాల పంచాయతీలు వెనుకబడినట్లు చెప్పారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలన్నారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో తాగునీటి కాలుష్యం పై అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళంలో డయేరియా సంఘటన దృష్టిలో ఉంచుకొని సచివాలయ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉదయం పారిశుధ్యం పై దృష్టి సారించి ఐవిఆర్ సర్వే కాల్ పాజిటివ్ గా పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి కాలుష్యం లేకుండా చూడాలని మరోమారు హెచ్చరించారు. ఆయన వెంట ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవో మారుతి కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**- సింగిల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు**



సిద్దవటం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజల సంక్షేమ పథకాలలో ముఖ్యంగా ఉన్న పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పిలుపుమేరకు రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సిద్దవటం మండలం సింగిల్ విండో (గ్రూజా) చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం బాధ్యతగా స్వీకరించి ఒకటవ తేదీ ఆదివారం వచ్చిన కారణంగా ఒకరోజు ముందుగానే పెన్షన్ లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ పింఛన్ పంపిణీ నిర్వహిస్తున్నదని, నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో డబల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ గా దూసుకు వెళుతున్నదని గత రాక్షస పాలన నుంచి ప్రజలకు స్వేచ్ఛ వాయువును అందిస్తున్నామని అనేక సంక్షేమ పథకాలను రెట్టింపు చేసి అమలు చేస్తూ కొత్తగా మన ప్రభుత్వం రైతులకు బాసటగా గోకులం షెడ్ల నిర్మాణం, గ్రామాల్లో అభివృద్ధి ధ్యేయంగా సిసి రోడ్లు, విద్యుత్ దీపాల పునరుద్ధరీకరణ, తల్లికి వందనం, స్త్రీలకు ఉచిత బస్సు, సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా దీపం పథకం ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే నిర్వహిస్తున్నామని ప్రజలందరూ గుర్తించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు సీనియర్ టిడిపి నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, టిడిపి యువ నాయకుడు మహేశ్వర్ రెడ్డి, తదితర టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ గొప్పదనాన్ని చాటి చెప్పిన మండల స్థాయి ప్రదర్శన



పుల్లంపేట మేజర్ న్యూస్:తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని టి. కమ్మపల్లి హైస్కూల్లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ శిబకతుల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని హైస్కూల్‌ల విద్యార్థులు పాల్గొని తాము రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎగ్జిబిషన్‌ను జిల్లా ఉపవిద్యాధికారి నాగయ్య, మండల విద్యాధికారులు చక్రధర్ రాజు, నాగ తిరుమలరావు తిలకించి విద్యార్థులతో ప్రాజెక్టుల పనితీరు, ఉపయోగాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా భారతీయ ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సైన్స్ గొప్పదనాన్ని గ్రహించి కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అధికారులు పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని హైస్కూల్‌ల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి**



వీరబల్లి మేజర్ న్యూస్: వీరబల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న బస్సు రెడ్డి శనివారం పదవీ విరమణ పొందారు. ఆయనకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో మండల ఎంపీపీ వైఎస్ఆర్సిపి నాయకులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అది తప్పనిసరిగా ఇరమణ పొందాల్సిందేనని ఆయన తెలిపారు. ఉద్యోగం పొందిన రోజే పదవీ విరమణ రోజు కూడా మనకు ఇచ్చిన సర్వీస్ పుస్తకంలో రాయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ఉద్యోగి 60 సంవత్సరాలకే పదవి విరమణ పొందేవారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డికాలంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి 62 సంవత్సరాలు పదవీ విరమణ కాలము పొడిగించడం జరిగింది. చాలామంది పదవి విరమణ పొందే సమయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు సంవత్సరాలు పెంచడంతో చాలామంది ఉద్యోగంలో ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం కలిగిందన్నారు. అనంతరం ఆయనకు సాల్వాలతో, పూలదండలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు జిల్లా పరిషత్ సభ్యులు శివరాం గౌడ్, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు శ్రీరాములు రెడ్డి, సర్పంచులు నాగిరెడ్డి, నేతి ఆంజనేయులు, శివరాం, నాగార్జున చారి, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**కలసపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన సామా జిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాలా ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పేద బడుగు బలహీనవర్గాల వారికి టిడిపి నియోజకవర్గ నేత మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజక వర్గ ఇంచార్జ్ యువనేత కొండిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు కలసపాడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గత ప్రభుత్వం కంటే నా అధికార టిడిపి ప్రభుత్వం ముందంజలో ఉందని కలసపాడు గ్రామ కమిటీ చైర్మన్ యువ నాయకుడు బుసికే. శ్రావణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బంది పాల్గొని లబ్ధిదా రులకు అందరికీ అందుబాటు ఉండి వారికి పంపిణీ చేయాల్సిన పెన్షన్ పరిశీ లించారు. లబ్ధిదారులకు గ్రామ ప్రజలు వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు. అక్కివారిపల్లె కలసపాడు గ్రామాలా అన్నివర్గాల వారికి అండగా టిడిపి నేతలు అందుబాటులో ఉండి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను పొందేందుకు కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి శంకవరం టిడిపి నాయకులు పట్టాభి రెడ్డి తెల్లపాడు టిడిపి నాయకులు రోసి రెడ్డి సలీం సుబ్బారావు టిడిపి నాయకులు సచివాల సిబ్బంది పెన్షన్ దారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## - హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హార్టికల్చర్ అధికారి శ్రీనివాస రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ లో లోతైన పరిశోధనలు చేసి కొత్త కొత్త ఆవిష్కరణలు చేసే భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని అందుకు సివి రామన్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు. సైన్స్ దినోత్సవ సందర్భంగా కళాశాలలో బోటనీ, జువాలజీ ఫిజిక్స్ , రసాయన శాస్త్ర విభాగాలకు సంబంధించిన పరిశోధనలు ప్రదర్శనకు ఉంచారు. ఈ ప్రదర్శనకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు , శ్రీ వెంగమాంబ పాఠశాల విద్యార్థులు వారి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకట రావు, డాక్టర్ హరిబాబు, డాక్టర్ సబిత, పర్వీన్, ఎంబడి ఈశ్వరయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరంలోని అప్సర సర్కిల్ వద్ద శనివారం సాయంత్రం వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి కడప డిఎస్పి వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మైనర్ లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరుగుతుందన్నారు. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లు కాకుండా మార్చివేసి అధిక శబ్దం వచ్చి ధ్వని కాలుష్యం కలిగించే ఇతర సైలెన్సర్లు బిగించి నడిపే ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేయడం జరుగుతుందనిహెచ్చరించారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు సహకరించాలని కడప డి.ఎస్పీ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్.ఐ ప్రతాప్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : కడప పట్టణంలో బుగ్గ వంక ప్రాజెక్టు నందు వెలసిన శ్రీ చైతన్య పాఠశాలలు కడప -10 నందు జాతీయ సైన్స్ దినోత్సవం లో భాగంగా ఏజీఎం శ్రీ. డి.రమణయ్య గారు మరియు కడప రిమ్స్ డెంటల్ హాస్పిటల్ ప్రిన్సిపల్ అండ్ హెచ్వోడి డాక్టర్.జోష్ణ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,ఏజిఎం రమణయ్య సార్ గారు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి మరియు సాంకేతికత నైపుణ్యాలలో అభిరుచిని పెంపొందిస్తూ అలాగే వారిని మన దేశ కీర్తిని పెంచేలా ఉండాలి మరియు యువ శాస్త్రవేత్తలు అవ్వాలని ముచ్చటించారు, అలాగే డాక్టర్ జోష్ణ గారు మాట్లాడుతూ సివి రామన్ లాంటి మరెందరో శాస్త్రవేత్తలు విద్యావ్యవస్థలో రావాలని విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను సందర్శించి విద్యార్థుల అందరితో ముచ్చటించారు మరియు ఈ కార్యక్రమానికి హాస్టల్ బ్రాంచ్ రీజినల్ ఇన్చార్జ్ శ్రీ భాస్కర రావు గారు మరియు అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ కుటుంబరావు గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి నాగలక్ష్మి గారు, సి బ్యాచ్ ఇంచార్జ్ హరికృష్ణ గారు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఈ కార్యక్రమము విజయవంతం చేసి, ప్రాజెక్టులో బాగా చేసిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.




# నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

## - అసాంఘిక కార్యకలాపాల పైన కఠినంగా వ్యవహరించాలి

## - కడప పోలీస్ సబ్-డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు ఎస్.పి దిశా నిర్దేశం





కడప క్రైమ్ మేజర్ న్యూస్ : రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కడప సబ్ - డివిజన్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా , స్వేచ్ఛాయుతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు వీలుగా రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడినవారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భూ వివాదాలు, ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన ఎడల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల, లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.'శక్తి' టీముల డే బీట్స్ పర్యవేక్షిస్తూ స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీస్ లు, వ్యాపార సముదాయాల వద్ద, రద్దీ ప్రాంతాలలో తప్పనిసరిగా పోలీస్ సిబ్బంది బీట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎస్.పి ఆదేశించారు. స్కూళ్ళు, కాలేజీలలో 'మహిళా భద్రత'పై, సోషల్ మీడియా వల్ల కలిగే మహిళలు, బాలికల వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు.

ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని , ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా రిసెప్షనిస్ట్ ల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దొంగతనాల నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని, వివిధ రకాలైన, వివిధ ప్రాంతాలలో జరిగే దొంగతనాలను మ్యాపింగ్ చేసి సదరు ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. షాపులు, లాడ్జిలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్ మెంట్లు తదితర జన సమ్మర్థమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు.వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై, హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.సమావేశంలో కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, సబ్ డివిజన్ లోని సిఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలి

## - ఫార్మా కంపెనీల ధన దాహానికి బలవుతున్న ప్రజల ప్రాణాలు కాపాడాలి

## - పాలక ప్రభుత్వాలు వైద్యం ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలి

## - పులివెందుల ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన




పులివెందుల మేజర్ న్యూస్: రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన మెడికల్, మరియు ఫార్మా రంగాల్లో నెలకొన్న మాఫియా ధోరణి అరికట్టాలని, వైద్యం ప్రైవేటీకరణ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు పులివెందుల ఆర్డీవో మరియు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కార్యాలయాల వద్ద సిపిఐ పులివెందుల సమితి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు ఆర్డీవో చిన్నయ్య కు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముఖ్యంగా రాష్ట్రంలో మెడికల్ రంగం ఒక పెద్ద మాఫియాగా రూపాంతరం చెందిందని రాష్ట్రంలో బోగస్ మందుల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని నిలువల పేరుతో డ్రగ్స్ కంట్రోల్ విభాగం నుంచి అనుమతులు పొంది ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నారని రాష్ట్రంలో ఒక చిన్న పిల్లలకు సంబంధించిన నిషేధిత టానిక్ మార్కెట్లో విస్తృతంగా విక్రయిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని అదేవిధంగా ఎలాంటి అర్హత లేని వారు బోగస్ సర్టిఫికెట్లతో మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు గా మారారని అన్నారు బీఫార్మసీ ఎం ఫార్మసీ వంటి అర్హత కలిగిన వారు ఎంతమంది ఉన్నారో స్పష్టత లేదని రాష్ట్రంలో ఉన్న 60 వేల మందుల దుకాణాల్లో సగానికి పైగా అర్హత లేని వారు ఉన్నారని అదేవిధంగా మెడికల్ డ్రగ్స్ యంత్రాంగం ముడుపులు తీసుకుని బోగస్ మాఫియా తయారీదారులను, పంపిణీదారులను ప్రోత్సహిస్తుందని ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసి నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరచి వీటన్నిటికీ అడ్డు కట్టే వేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్రంలోని ప్రజలతో పెద్ద ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం, సిపిఐ వేముల మండల కార్యదర్శి చాంద్ భాషా, సిపిఐ ఏరియా సమితి సభ్యులు జకరయ్య, సిపిఐ పులివెందుల టౌన్ నాయకులు సుభాన్ భాష, తదితరులు పాల్గొన్నారు



## మహాత్మా గాంధీ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

పులివెందుల మేజర్ న్యూస్: విద్యార్థులందరూ తమ నైపుణ్యాలను ఉపయోగించి ఎన్నో అద్భుతమైన ప్రాజెక్టులను తయారు చేశారు. సింహాద్రిపురం నుంచి వచ్చిన శ్రీమేధ హైస్కూల్ విద్యార్థులు మరియు వివేకానంద హైస్కూల్ విద్యార్థులు ప్రాజెక్టులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిలుగా విచ్చేసినటువంటి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు.కె.కేశవ రెడ్డి , వైసీపీ యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి , రాఘవేంద్ర రెడ్డి లు మాట్లాడుతూ చిన్నారులు అద్భుతమైన ప్రాజెక్టులను తయారు చేశారని. విద్యార్థులు మంచి నైపుణ్యాలను కలిగి ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నారని విద్యార్థులందరిని అభినందించారు. విద్యార్థుల మేధస్సుకు,నైపుణ్యాలకు ,అభివృద్ధికి కారణమైన ఉపాధ్యాయులందరిని అభినందించారు. తమ విద్యాసంస్థను కేవలం విద్యారంగం లో మాత్రమే కాకుండా పోటీ పరీక్షల రంగం వైపు సాంకేతిక రంగం వైపు తీసుకెళ్తున్న మహాత్మా గాంధీ పాఠశాల కరస్పాండెంట్ జి.చిన్న హరి కుమార్ ని ప్రత్యేకంగా సన్మానించారు. పాఠశాల కరెస్పాండెంట్ చిన్న హరి కుమార్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల కృషి , విద్యార్థుల క్రమశిక్షణ పాఠశాల అభివృద్ధికి కారణమని.. ఇంకా ఎన్నో సాధిస్తామని సగర్వంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శరత్ రెడ్డి టీచర్స్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ కేసులో అరవింద్ కేజ్రీవాల్ కి కోర్టు క్లీన్ చిట్

### – ఆప్ మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జి సయ్యద్ రహీమ్ హర్షం



మదనపల్లె,మేజర్ న్యూస్ : అరవింద్ కేజ్రీవాల్ నిజాయితీని వీడరని కోర్ట్ క్లీన్ చీట్ ఇవ్వడం ద్వారా న్యాయం గెలిచినట్లు రుజు వైందని,ఆమ్ ఆద్మీ పార్టీ మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జి రహీమ్ సయ్యద్ ఢిల్లీ బాషా పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ప్రజారంజక పరిపాలన అందిస్తున్న అరవింద్ కేజ్రీవాల్ ను,నాణ్యమైన విద్యను ప్రతీ సామాన్యుడికి అందించడానికి యజ్ఞంలా అమలు చేస్తున్న ఢిల్లీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సిసోడియాను,అక్రమంగా అరెస్ట్ చేయడం వల్ల ఢిల్లీ రాష్ట్రానికి జరిగిన నష్టానికి భాద్యులు ఎవరని ప్రశ్నించారు.లిక్కర్ కేసును బూచిగా చూపించి ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీలో ఓడించిన 2025 ఎన్నికల సంగతి ఏమిటని నిలదీశారు.లిక్కర్ కేసులో ఆది నుండి అర్వింద్ కేజ్రీవాల్ ఒక్కటే మాట చెప్తూ వచ్చారని గుర్తు చేశారు.అరవింద్ కేజ్రీవాల్ అవినీతి పరుడైతే,ఈ దేశంలో నీతిమంతుడే ఉండరన్నారు.ఆఖరికి అదే నిజమైందని గుర్తుచేశారు.మోడీ చేసిన అనేక తప్పులకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్పే రోజులు వస్తాయిన్నారు.రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలలో దేశ ప్రజలు బీజేపీ పార్టీని తప్పక ఓడిస్తారన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ మార్కు పరిపాలనను రుచి చూసేందుకు దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

## స్వచరథం ప్రారంభించిన ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్

కలసపాడు మేజర్ న్యూస్ : మండలంలో శనివారం ఉదయంస్వచ్ఛ రథం ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని యొక్క ముఖ్య ఉద్దేశం నివాస ప్రాంతాల నుంచి మీ పొడి చెత్తను స్వచ బండిలో వేసి అందుకు సమానమైన విలువ గల నిత్యావసర వస్తువులు తీసుకొని మీ అవసరాలకు వాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోపవరం వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షుడు పట్టాభిరెడ్డి, లింగారెడ్డి పల్లె ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లె చిన్న రంగారెడ్డి, రా చెరువు నీటిసంఘం అధ్యక్షుడు అన్నా రెడ్డి శ్రీనివాసుల రెడ్డి, తంబళ్లపల్లె ఉమామహేశ్వర్ రెడ్డి కలసపాడు యువ నాయకుడు బుసికే శ్రావణ్ కుమార్ రెడ్డి, మాజీ విలేఖరి సుబ్బారావు చింతలపల్లె శేషయ్య లింగారెడ్డి పల్లె జయరామిరెడ్డి, కలసపాడు సీనియర్ తెదేపా నేత రసూల్ మండల ఏవో సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## విశ్వం కళాశాలలో
# విజయవంతంగా ముగిసిన వర్క్‌షాప్..

కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ మరియు ఏఐ అండ్ డిఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఎమర్జింగ్ పారడైజెమ్స్ ఇన్ జనరేటివ్ ఎఐ ఫర్ ఇంటెలిజెంట్ రోబోటిక్స్ అనే అంశంపై ఒక వారపాటు వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది.చివరి రోజయిన శనివారం ఈ కార్యక్రమానికి నరేంద్ర మాదినేని,సీఈఓ రేషాప్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ విలువైన సహకారం లభించింది.వర్క్‌షాప్ సందర్భంగా నరేంద్ర మాదినేని గారు జనరేటివ్ ఏఐ యొక్క ప్రాథమిక మరియు ఆధునిక అంశాలను, అలాగే వాటి ఇంటెలిజెంట్ రోబోటిక్ సిస్టమ్స్‌లో వినియోగాన్ని సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్స్-ఆన్ ప్రాక్టికల్ శిక్షణ,లైవ్ డెమోన్స్ట్రేషన్లు ఇంటరాక్టివ్ చర్చలు నిర్వహించబడటంతో విద్యార్థులు జనరేటివ్ ఎఐ మోడళ్లను అమలు చేయడంలో ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. ఆధునిక రోబోటిక్స్‌లో ఎఐ సాంకేతికతలు ఎలా సమీకరించబడుతు న్నాయో తెలుసుకొని వారి సాంకేతిక నైపుణ్యాలు మరియు పరిశ్రమ సిద్ధత మరింతగా అభివృద్ధి చెందాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి జనరేటివ్



ఎయఐలో వెలుగులోకి వస్తున్న ధోరణులు మరియు భవిష్యత్తు అవకాశాలపై ప్రసంగిస్తూ అకాడమిక్ మరియు ఇండస్ట్రీ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్.గౌస్ బాషా ప్రస్తుత కాలంలో ఇంటెలిజెంట్ రోబోటిక్స్ వైద్యరంగం, తయారీ,వ్యవసాయం,రక్షణ మరియు సేవారంగాలలో విస్తృతంగా ఉపయోగించబడుతున్న విధానాన్ని వివరించారు.కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించి నందుకు అభినందిస్తూ భవిష్యత్తులో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని జ్ఞానపరమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ వర్క్‌షాప్‌ను వి.హేమశ్రీ (హెచ్.ఓ.డి - ఎఐ అండ్ డిఎస్),డాక్టర్ ఆర్.వసంత్ సెల్వకుమార్ (హెచ్.ఓ.డి - సీఎస్ఈ) మరియు పి.విశ్వనాథ రెడ్డి సమర్థవంతంగా సమన్వయం చేసి విజయవంతంగా పూర్తి చేశారు.మొత్తం 200 మంది విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో పరీక్ష నిర్వహించి,ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

## ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తలను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం

### – ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ ఎంఎస్ఎంఈ అసోసియేషన్ జేఏసీ ఆవేదన

కడప టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తల ను కూటమి ప్రభుత్వం నట్టేట ముంచిందని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ ఎంఎస్ఎమ్ఈ అసోసియేషన్ జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది.కడప నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కన్వీనర్ రామ్మూర్తి నాయక్,ఆర్,యన్ రాజా,టీడీపీ మాజీ శాప్ డైరెక్టర్ దుద్యాల జయచంద్ర,బీఎస్పీ నాయకులు సగిలి గురప్ప లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీల ఎంఎస్ఎమ్ఈ సబ్సిడీలను మొత్తం రిలీజ్ చేస్తామని ఆనాడు ప్రకటించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాని ఊసే ఎత్తకపోవడం, ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులు ఉద్యమ రూపంలో ముందుకెళ్తా ఉంటే కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులను ఉద్యమాలు చేయనీయకుండా పర్సెంటేజ్ ల రూపంలో కొంతమంది కి మాత్రం 40 శాతం రిలీజ్ చేయ్యడం జరిగిందన్నారు.మరి కొంతమందికి ఆ పర్సెంటేజ్ కూడా రానివారు గత నెలలో స్టేట్ కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఆఫీసు యందు రిలే దీక్షలు చేపడితే మళ్ళీ దశ రాని వారికి 20 శాతం విడుదల చెయ్యడం జరిగిందని చెప్పారు.ఆ 20 శాతం కూడా మరి కొంతమందికి రాలేదని వారు వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి మాకు రావాల్సింది 700 క్లోట రూపాయలు మాత్రమే మీరు మా బాధను,మా ఆవేదనను అర్థం



చేసుకుంటే మీకు 10 నిమిషాల పని అని అన్నారు.మీ ఆర్థిక ఇబ్బందులు మీ అప్పులు, మిమ్మల్ని బ్యాంక్ వారు ఇబ్బంది పెడితే మా కూటమి ప్రభుత్వానికి ఏమి మీ చావు మీరు చావండి అని ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంటే మాత్రం వేల కుటుంబాలు రోడ్డు మీద పడతాయన్నారు. ప్రభుత్వం ఇంకా ఎక్కువ కాలం పొడిగిస్తే మాకు మా కుటుంబ సభ్యులకు చావు తప్ప వేరే దారి లేదని వారు తెలిపారు. ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రివర్యులు అర్థం చేసుకొని మా బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సబ్సిడీలు మంజూరు చెయ్యాలి అని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కైపు రామాంజులు,కొట్టం సుబ్బారావు,మల్లికార్జున,అంజి, పొన్నోలు సుబ్బారాయుడు, వెంకట సుబ్బయ్య,పైయింటి సునీల్,కనకరాజు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో మహిళ నూతన కార్యవర్గం ఎంపిక

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల ఏపీ ఎన్జీవో అసోసియేషన్ యూనియన్ సంబంధించి ఏపీ ఎన్జీవో మహిళ నూతన కార్యవర్గాన్ని అధ్యక్షులు జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మెడికల్ డిపార్ట్మెంట్ సంబంధించి చైర్మన్ గా అనసూయ దేవి కోచ్ చైర్మన్ లుగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి చెందిన రేష్మా జి. అరుణ లక్ష్మి తాయారమ్మ విజయ జ్యోతిలను కో చైర్మన్గా ఎన్నుకున్నారు ఆర్గనైజింగ్ సెక్రటరీగా మెడికల్ డిపార్ట్మెంట్ చెందిన సుభాషిని. కో కన్వీనర్ లు గా లక్ష్మీ శిరీష దీప లను ఎన్నుకున్నారు ట్రెజరీగా మౌనిక కుమారి పబ్లిసిటీ సెక్రటరీగా చిలుకూరమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పులివెందుల ఏపీఎన్జీవో సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన మహిళా కార్యవర్గాన్ని




ఎన్నుకున్నందుకు అధ్యక్షులు జగన్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్లాస్టిక్‌ను వాడటం మానేయండి
### జంతువులను బతకనివ్వండి..

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల వారు జాతీయ సేవా పథకము కార్యక్రమంలో భాగంగా "ప్లాస్టిక్ ను వాడటం మానేయండి - జంతువులను బతకనివ్వండి" అనే అంశం మీద అవగాహన ర్యాలీ కార్యక్రమం పులివెందులలో 28 ఫిబ్రవరి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని అవి జంతువులకు కూడా హానికరమని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి అరుణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణహితమైన క్లాత్ బ్యాగ్స్ వాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి శ్రీమతి అరుణ, అధ్యాపకులు ఎన్.వి సుబ్బారెడ్డి, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## విధాత సినిమా అద్భుత విజయం సాధించాలి
### - బి.కొత్తకోట వైఎస్ఆర్సిపి నాయకులు ఆకాంక్ష
### - నిర్మాత అప్పినపల్లి భాస్కరాచారికి ఘన సన్మానం



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కథానాయకుడిగా ఏబిసి ప్రొడక్షన్స్ నిర్మాణంలో తానే స్వయంగా నిర్మిస్తున్న విధాత సినిమా మార్చి 5వ తేదీ రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలకు సిద్ధమైంది.ఈ నేపథ్యంలో శనివారం హీరో మరియు ప్రొడ్యూసర్ అయిన అప్పినపల్లి భాస్కరాచారిని వైఎస్సార్సీపీ బి.కొత్తకోట టౌన్ ప్రెసిడెంట్ సి.ఆర్ చిన్ని క్రిష్ణ,నాయకులు చాంద్ బాషా,బావాజాన్ బ్రిక్స్,డి.ప్రసాద్,లక్ష్మీ నారాయణ,రామాంజులు,కె.బి లలిత్ కుమారాచారి తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఆర్ చిన్నికృష్ణ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన భాస్కరాచారి సినిమాను నిర్మించడం సామాన్యమైన విషయం కాదన్నారు.తెలుగు సినీ చరిత్రలో మదనపల్లి పేరు ప్రతిష్టలను ఈ సినిమా పెంచుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని వారు పిలుపునిచ్చారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

మైదుకూరు మేజర్ న్యూస్ : మైదుకూరు పట్టణం కడప రోడ్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎ.రాముడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్" గురించి, ఆయన యొక్క జీవిత విశేషాలను గురించి, పొందిన అవార్డులను గురించి తెలియజేశారు. తర్వాత పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ పిల్లలు సైన్స్ ప్రాముఖ్యత ,శాస్త్రీయ దృక్పథం గురించి,మూఢనమ్మకాలు నమ్మరాదు అని దేశం లో శాస్త్రీయ ప్రగతి గురించి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు మూడే సురేంద్రనాయక్, సునీత, సీనియర్ ఉపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు, కె.ఆనంద్ రావు, ఎస్.వెంకటేష్ , రాజేంద్ర ప్రసాద్, ధనలక్ష్మి, చౌడేశ్వరి, రమాదేవి, స్వర్ణలత, మాధవీలత, నీరజ , స్వర్ణ లక్ష్మి , రవీంద్రా రెడ్డి పీడీలు రామ్ నాయక్, ఫాతిమా, గురుమోహన్, తేజ, మధురిమ, ప్రభాకర్ పాల్గొన్నారు.



# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ఏర్పాట్లు

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : తిరుపతి జిల్లా పోలీసు అధికారి ఎల్. సుబ్బరాయుడు ఉత్తర్వుల మేరకు, రేణిగుంట డిఎస్పీ శ్రీ వై. శ్రీనివాస్ రావు ఆదేశాల ప్రకారం, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వజ్ర ప్రహర్ కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, రైల్వే కోడూరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, ఓబులవారిపల్లి ఎస్సై పి. మహేష్, రైల్వే కోడూరు ఎస్సై ప్రసాద్ రెడ్డి, రైల్వే కోడూరు రూరల్ సిబ్బంది కలిసి ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామంలోని 1వ, 2వ వీధుల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ వినియోగాన్ని అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, గృహాలను సమగ్రంగా తనిఖీ చేశారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు సమాజంలో నేరాల పెరుగుదలకు కారణమవుతున్నందున, వాటి నిర్మూలనకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.అదేవిధంగా ప్రజలకు గంజాయి అమ్మకం, నిల్వ వినియోగం చట్టవిరుద్ధమని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అవగాహన కల్పించారు. గంజాయి సంబంధిత సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.అలాగే మహిళలపై నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు మరియు దొంగతనాల నివారణపై కూడా అవగాహన కల్పించారు.జిల్లాలో గంజాయి నిర్మూలన , శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తుందని అధికారులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి గంజాయి రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సిఐ డి శ్రీనివాసులు కోరారు.



# మిట్స్ యూనివర్శిటీలో స్మృతి సంగమం అల్యూమినీ మీట్
## - అనుభవాలను పంచుకున్న పూర్వ విద్యార్థులు

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు మిట్స్ అల్యూమిని రిలేషన్స్ వారి ఆధ్వర్యంలో స్మృతి సంగమం - 2026 అనే పేరుతో శనివారం అల్యూమినీ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ నందు 2024 మరియు 2025 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో మరియు ప్రస్తుత విద్యార్థుల భవిష్యత్ రూపకల్పనలో అల్యూమిని విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.పరిశ్రమల్లో స్థిరపడిన అల్యూమిని విద్యార్థులు తమ అనుభవాలు,నైపుణ్యాలు,కెరీర్ మార్గదర్శకత్వాన్ని ప్రస్తుత విద్యార్థులతో పంచుకోవడం ద్వారా వారికి సరైన దిశానిర్దేశం లభిస్తుందన్నారు. అలాగే ఇంటర్న్‌షిప్స్, ప్లేస్‌మెంట్స్,స్టార్టప్ అవకాశాలు,పరిశోధన కార్యకలాపాల్లో తమ సహకారం సంస్థకు మరింత బలాన్నిస్తుందని పేర్కొన్నారు.



అల్యూమిని యూనివర్సిటీ మధ్య బలమైన అనుబంధం కొనసాగితే విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని,సమాజానికి ఉపయోగపడే నాణ్యమైన ఇంజినీర్లను తయారు చేయడం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అల్యూమిని పి.జయప్రకాశ్,రషీద్ అహ్మద్ మరియు సయ్యద్ సమద్ లు మాట్లాడుతూ తమ ఉద్యోగ జీవితానికి బలమైన పునాదిని అందించిన మిట్స్ యూనివర్సిటీ మరియు అనుభవజ్ఞులైన అధ్యాపకుల నాణ్యమైన బోధన,ఆధునిక ల్యాబ్ సౌకర్యాలు తమను పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా తీర్చిదిద్దాయన్నారు.ప్రస్తుత విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.భవిష్యత్తులో కూడా సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఆర్.కల్పనా, అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగాశ్వేత,అసిస్టెంట్ డైరెక్టర్-ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎమ్ బాలాజీ,అల్యూమినీ కోఆర్డినేటర్ ఎస్తర్ మెర్లిన్,డాక్టర్ చొక్కనాథన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ,వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకుల సందడి
## - మదనపల్లి నుండి హాజరైన సింగం రామకృష్ణారెడ్డి

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : స్థానికంగా జరిగిన పలు శుభకార్యాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని సందడి చేశారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి,ఏపీ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డిలు ఈ వేడుకలకు విచ్చేసి పలువురికి తమ శుభాకాంక్షలు అందజేశారు.గృహప్రవేశ వేడుకలో వేంపల్లి మండలం,టి.యలంవారిపల్లికి చెందిన రుద్ర శంకర్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డి,రామకృష్ణారెడ్డిలు విచ్చేశారు.ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెడుతున్న శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు వారు తమ ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వేంపల్లి పట్టణంలో జరిగిన మరో శుభకార్యంలో వారు పాల్గొన్నారు.సింగం శ్రీనివాస్ రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరైన నూతన వధూవరులను కలిసి,వారి వైవాహిక జీవితం ఆనందమయంగా సాగాలని మనసారా ఆశీర్వదించారు.ఈ రెండు కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకులతో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ శుభకార్యాలకు హాజరై నాయకులు,కార్యకర్తలతో మమేకమైనప్పుడే పార్టీ బలోపేతానికి బాటలు ఏర్పడతాయన్నారు. దేశంలో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకోరాడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.





## వైసిపి కార్యకర్తను పరామర్శించిన డాక్టర్ ఇక్బాల్

కలికిరి మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స తీసుకుంటూ ఇంటికి వచ్చిన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కలికిరి మండల వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వాసునూరి శివయ్య ను స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ పరామర్శించారు. కలికిరి మండలం, పత్తేగడ పంచాయతీ, కొటాల కు చెందిన వాసునూరి శివయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ విషయం తెలుసుకుని అతని ఇంటికి వెళ్లి అతని ఆరోగ్యం విషయాలపై ఆరా తీసి, వారికి మనోధైర్యాన్ని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. శనివారం ఆయన ప్రత్తేగడ పంచాయతీ, కొటాలకు విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులుతో కలిసి, పార్టీకి సంబంధించి పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున, కలికిరి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివయోగి జగన్నాథ్ కుమార్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు కొంద్రు మల్లికార్జున, మాజీ ఎంపీ.టీ.సీ సభ్యులు జరుగుమల్లు ప్రభాకరయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను పరిశీలించిన కమిషనర్ రాకేశ్ చంద్రం



కడప క్రైమ్ మేజర్ న్యూస్: కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్రం శనివారం నగరంలోని సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ, ప్రకాష్ నగర్ ఎర్రముక్కపల్లి, సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శుల అటెండెన్స్ రిజిస్టర్, మూవ్‌మెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. కార్యదర్శులందరూ సమయానికి విధులకు హాజరు కావాలని ఆదేశించారు. పని వేళల్లో సచివాలయ పరిధిలో అందుబాటులో ఉండాలని ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం చూపకూడదని హెచ్చరించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఆహార నాణ్యత, శుభ్రత పరిశీలించి రుచి ఎలా ఉందో తిని చూశారు. ఆహారం నిమిత్తం అక్కడికి వచ్చే పేద ప్రజలతో ఎలా ప్రవర్తించాలో అన్న క్యాంటీన్ నందు విధులు నిర్వహిస్తున్న వారికి దిశానిర్దేశం చేశారు.

## సాంకేతిక రంగం వైపు విద్యార్థులను ప్రోత్సహించాలి

### మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్ కళ్యాణ్ చక్రవర్తి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి రాష్ట్ర డాక్టర్ల విభాగం కార్యదర్శి మరియు మాజీ రాష్ట్ర ఆప్కాస్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ భౌతికశాస్త్ర వేత్త సర్ సి వి రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటా మన్నారు. రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. దేశ ప్రగతికి శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ నమూనాలను తిలకించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారిని సాంకేతిక రంగం వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు . విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. అనంతరం డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ ఘనంగా సన్మానించారు.




# నారాయణ పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే

**- హాజరైన విద్యాసంస్థల డిజిఎం కొండలరావు - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సైన్స్ ఎక్స్‌పో**

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఎక్స్‌పోను ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.కొండలరావు (డీజీఎం ది నారాయణ (గ్రూప్) హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గౌరవ అతిథిగా ఏ.ఆర్.ఫణి కుమార్ గారు (ఏజీఎం,ది నారాయణ (గ్రూప్) పాల్గొని విద్యార్థులను అభినందించారు.ప్రత్యేక ఆహ్వానితుడిగా బి.అంజనేయులు (ఆర్.ఐ) హాజరై కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు. ఈ సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ,పునరుత్పాదక శక్తి,ఆరోగ్యం, రోబోటిక్స్,అంతరిక్ష విజ్ఞానం వంటి అంశాలపై రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు,ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిని చూసిన అతిథులు విద్యార్థుల



సృజనాత్మకతను ప్రశంసించారు.ముఖ్య అతిథి జె.కొండలరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రంపై ఆసక్తిని పెంపొందించి,భవిష్యత్తులో పరిశోధన రంగంలో ముందుకు వెళ్లేందుకు దోహద పడతాయని తెలిపారు.గౌరవ అతిథి ఏ.ఆర్.ఫణి కుమార్ విద్యార్థులు నిరంతరం కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ మరియు



ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను అభినందించారు.సైన్స్ ఎక్స్‌పో విద్యార్థులకు మంచి వేదికగా నిలిచిందని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో ఎఓ ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్స్ రూబీ, నాగమణి, జయచంద్ర, రోజ, సైన్స్ టీచర్స్ మణి,శేషాద్రి, శ్వేత, కిరణ్ కుమారి, నసీమా మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**- విద్యార్థుల్లో నూతన ఉత్సాహం**

చిట్వేలి, మేజర్ న్యూస్;మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేలు నందు ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు, ఆధ్వర్యంలో 39వ. జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదటగా సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గారాజు మాట్లాడుతూ,జాతీయ సైన్స్ దినోత్సవాన్ని భారత శాస్త్రవేత్త సర్ జ.ఎ. రామన్ 'రామన్ ఎఫెక్ట్' ని 1928లో కనిపెట్టినరోజున జరుపుకుంటారు,దీనికై ఆయనకు 1930లో నోబెల్ బహుమతి లభించిందని అన్నారు.అలాగే "శాస్త్రీయ దృక్పథం కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాకూడదు,అది ప్రతి విద్యార్థి ఆలోచనా విధానంలో భాగం కావాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు,విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని తెలిపారు.రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైన జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఏ.శివన్నారాయణ గౌడ్ మాట్లాడుతూ," విజ్ఞానలో మహిళలు వికసిత భారత్‌ను ముందుకు నడిపే శక్తి " అనే థీమ్ ద్వారా ప్రభుత్వం మహిళా శాస్త్రవేత్తల పాత్రను గుర్తించి,వారిని ప్రోత్సహించడం ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు "ఉమెన్ ఇన్ సైన్స్" అంశంపై వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు మరియు సైన్స్ రంగోలి పోటీలు నిర్వహించారు. అలాగే



పాఠశాలలో వివిధ అంశాలకు సంబంధించిన విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చూపరులను ప్రత్యేకంగా ఆకర్షించాయి.రాష్ట్ర స్థాయి సైన్స్ సమగ్ర మహోత్సవం ఎంపికైన పాఠశాల ఉపాధ్యాయులు శివన్నారాయణ గౌడ్ ను శాలువా మరియు పూలమాలతో సన్మానించడం జరిగింది.సైన్స్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ మరియు ప్రశంసా పత్రము బహూకరించడం జరిగింది.అలాగే సైన్స్ సమగ్ర మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న 80 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రము మెమెంటో అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, సోఫియా, సుహాసిని, గీతా రాణి,సునీత కుమారి,తిరుమల విశ్వనాథం,పసుపుల రాజశేఖర్, నవీన్ కుమార్,అనూష,ఈశ్వర్ రాజు ,రమాదేవి,నాగలక్ష్మి మొదలగు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ..

**- టీడీపీ నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి**

**- పెంచికలపాటి వెంకట సుబ్బయ్య నాయుడు**

దువ్వూరు, మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి,పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు తెలిపారు. ఒకటో తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందు శనివారం ఉదయాన్నే పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం జరిగింది. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులోని టీచర్ కాలనీ నందు, అలాగే గుడిపాడు గ్రామంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు టిడిపి నాయకులు, భాస్కర్ రెడ్డి,వెంకటసుబ్బయ్య నాయుడు, దువ్వూరు సచివాలయం 1 అగ్రికల్చర్ అసిస్టెంట్ గురు లక్ష్మి, ఇతర సచివాలయ సిబ్బంది, పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే పెన్షన్లు పెంచి, పేద జీవితాల్లో వెలుగులు నింపారని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు లబ్ధి చేకూర్చి ప్రభుత్వం అండగా నిలిచిందని చెప్పారు. ప్రతినెల ఒకటో తేదీ ఆదివారం వస్తే, ముందు రోజే పెన్షన్ లబ్ధిదారులకు అందిస్తుండడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.





## ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్;** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ ఎం.రవిచంద్రతో కలిసి ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేది వరకు ఒంటిమిట్ట శ్రీ కోందండరామాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1వ తేదిన రాష్ట్ర పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని టీటీడీ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీ వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో శ్రీ మురళికృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదిశేషరెడ్డి సందర్శన



**వల్లూరు మేజర్ న్యూస్:** మండలంలోని తొలగంగనపల్లి గ్రామపంచాయతీలో నిర్మాణం చేపట్టిన సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్లను శనివారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డీడబ్ల్యూఎంఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదిశేషరెడ్డి పరిశీలించారు, ఎస్‌డబ్ల్యూపీసీ నుండి తొలగంగనపల్లి వరకు అంచనా వ్యయం రూ.15 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, అలాగే టీ.జీ.పల్లి రహదారి రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన పనులను ఆయన పరిశీలించి, నాణ్యతపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా షేక్ మహబూబ్ బీ ఆధ్వర్యంలో నిర్మించిన 6 జంతువుల గోకులాన్ని కూడా సందర్శించారు, ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమాధికారి డి.వి. సుధారాణి మరియు ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తిచేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించారు.

## మదనపల్లి పట్టణంలో ధర్నా చౌక్ ఏర్పాటు చేయాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో 'ధర్నా చౌక్' ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందచేసినట్లు ఆయన వివరించారు.శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలు,సంస్థలు మరియు రాజకీయ పార్టీలు నిరసనలు తెలపడం ఒక రాజ్యాంగ హక్కు అని పేర్కొన్నారు. మదనపల్లి జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ట్రాఫిక్ సమస్యలు పెరిగాయని,జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనలకు పోలీసులు అనుమతి నిరాకరిస్తున్నారని దీనిని సీపీఎం తరపున ఖండిస్తున్నట్లు తెలిపారు.నిరసనకారులకు ఇబ్బంది కలగకుండా,ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా మదనపల్లి పట్టణంలో ఒక ప్రత్యేక 'ధర్నా చౌక్'ను ఏర్పాటు చేయాల్సిన భాధ్యత పోలీసులది కాదా అని ప్రశ్నించారు.పోలీసులు మున్సిపల్, రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని ధర్నా చౌక్ ఏర్పాటు చెయ్యాలని కోరారు.చిత్తూరు బస్టాండ్ వద్ద ఉన్న ఖాళీ స్థలం ధర్నా చౌక్‌కు అనువుగా ఉంటుందని పార్టీ తరపున ప్రతిపాదిస్తున్నట్లు వివరించారు.అన్ని రాజకీయ పార్టీలు,సంఘాలతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

# అవ్వ , తాతలు , వికలాంగుల కళ్లల్లో ఆనందం

### -పింఛన్ పంపిణీ చేసిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు మార్చి నెలకు సంబంధించి ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే శనివారం పింఛన్ దారులకు కూటమి ప్రభుత్వం పింఛన్ పంపిణీ చేస్తోంది కూటమి ప్రభుత్వ తెల్లవారకు ముందే సచివాలయ సిబ్బందితో కలిసి టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం తలపించే విధంగా అవ్వ, తాతలకు వికలాంగులకు, అర్హులైన పెన్షన్ దారులకు 17 రకాల ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోంది అందులో భాగంగా శనివారం అట్లూరు మండలం లోని కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం కాలనీలలో అర్హులైన పెన్షన్ దారులకు అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాలకొండు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పెన్షన్ ను పెంచి అర్హులందరికీ కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోందని చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని ఆయన సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గతంలో రెండు వందల పెన్షన్ ను 2000 చేసిన ఘనత కేవలం చంద్రబాబుకే దక్కిందన్నారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3000 పెన్షన్ కు బదులుగా వెయ్యి రూపాయలు పెంచి దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా అవ్వ తాతలకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయల పింఛన్ ను ఇవ్వడం జరుగుతోందన్నారు గత ప్రభుత్వంలో జగన్ అధికారంలోకి వచ్చాక కేవలం 1000 పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని పెన్షన్ దారులు ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు గ్రామాల్లో ఒకటో తేదీ వచ్చిందంటే పండుగ వాతావరణాన్ని తలపిస్తోందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెసిబి సుబ్బారెడ్డి, కొల్లు సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, ఎంపీటీసీ చిన్న , పరశురాముడు, మునెయ్య, మల్లెం కొండయ్య, అశోక్, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో వైభవంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

### -"జ్ఞానమే శక్తి - శాస్త్రమే అభివృద్ధికి మూలాధారం" - బీరం సుబ్బారెడ్డి



**ఖాజీపేట మేజర్ న్యూస్:** బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థలులో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ కనుగొన్న "రామన్ ప్రభావం" స్మారకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నిర్వహించే జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు తరగతుల వారీగా సైన్స్‌కు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను సిద్ధం చేసి ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనలను ప్రతిబింబించేలా



ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల అధినేత, కడప జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు బీరం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "జ్ఞానమే శక్తి – శాస్త్రమే అభివృద్ధికి మూలాధారం" అని పేర్కొన్నారు. జ్ఞానం, అవగాహన ద్వారా వ్యక్తులు మరియు సమాజం శాస్త్రసాంకేతిక రంగంలో సాధికారత సాధించ గలరని తెలిపారు. సైన్స్ మానవాళికి అమూల్యమైన బహుమతి అని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తును అంచనా వేసి మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడంలో శాస్త్ర విజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మానవ జీవితానికి మరియు శాస్త్రానికి అవినాభావ సంబంధం ఉందని స్పష్టం చేశారు.సైన్స్ ప్రాజెక్టుల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ సుబ్బారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



**కడప రూరల్ మేజర్ న్యూస్:** కడప నగరంలోని 50వ డివిజన్ ఆలం ఖాన్ పల్లి ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన డ్రైనేజీ సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం కానుందని, రూ. 1 కోటి 50 లక్షల భారీ అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్పగారి మాధవి రెడ్డి శనివారం భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత కొన్నేళ్లుగా ఆలం ఖాన్ పల్లిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా స్మశానంలో డ్రైనేజీ నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన నేతలు, శాశ్వత పరిష్కార దిశగా ప్రత్యేక చొరవతో ఈ సమస్యను యుద్ధప్రతిపాదికన పరిష్కరిస్తున్నామని చెప్పారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ఆలం ఖాన్ పల్లి ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలుగు గంగ నీరు విడుదల

**మైదుకూరు మేజర్ న్యూస్:**మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శెట్టి వారి పల్లె, చిన్నయ్య గారి పల్లె, యల్లం పల్లె ప్రజల అవసరాల కోసం ఎస్.ఆర్.1 ద్వారా తెలుగు గంగ కాలువకు నీరు విడుదల చేశారు. నీటి విడుదల వల్ల భూగర్భ జలాలు వృద్ధి చెందాయని రైతుల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ నీరు విడుదలకు చర్యలు తీసుకున్నారని, చాలా సంతోషంగా ఉందని రైతులు చెప్పుకొచ్చారు

## శ్రీ కదిరి నరసింహా స్వామి 3వ తేదీన వైభవంగా పూజలు



**పెద్ద తిప్ప సముద్రం, మేజర్ న్యూస్:** పెద్ద తిప్ప సముద్రం మండలం మల్లెల గ్రామం గొందిపల్లి వద్ద కొండగుట్టలలో వెలిసిన శ్రీ కదిరి నరసింహ స్వామి దేవాలయం నందు 3వ తేదీన మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ఆలయంలో అభిషేకాలు. పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆరోజు రాత్రి హరి భజనలు. చెక్కల కోలాటాలు వైభవంగా నిర్వహిస్తున్నామని కదిరి పౌర్ణమి సందర్భంగా భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకోవాలని వారు కోరారు. పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## 24 సెంట్లు పబ్లిక్ పార్క్ ప్రకటించిన ఎమ్మెల్యే మాధవి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని 50వ డివిజన్ దండు సమీపంలో గల భైరవ కాలనీలో విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా కోరల నుండి విడిపించి, దానిని ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ పార్క్ గా మారుస్తూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కార్పొరేషన్ ఆస్తిగా గుర్తించిన సదరు స్థలంలో నేడు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి గారు మరియు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్పగారి మాధవి శనివారం స్వయంగా మొక్కలు నాటి పబ్లిక్ పార్క్ గా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా కబ్జాకు గురవుతున్న సుమారు 24 సెంట్ల కార్పొరేషన్ స్థలాన్ని అధికారులు గుర్తించగా, ఆ స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకుని, ప్రజలకు ఉపయోగపడేలా సుందరమైన పార్కుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే మాధవి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములను కాపాడటమే తమ ప్రాధాన్యతని, ఆక్రమణదారుల నుంచి భూములను విడిపించి అక్కడ ప్రజలకు అవసరమైన పార్కులు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్కు స్థలంలో పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు, కార్పొరేషన్ అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సుప్రీం కోర్టు క్లీన్ చిట్

**- అరవింద్ కేజ్రీవాల్,మరో 21 మందిని నిర్దోషులుగా ప్రకటన**

**- ఆప్ జిల్లా కన్వీనర్ గురజాల శశికుమార్ చౌదరి హర్షం**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్,మనీష్ సిసోడియాలతోపాటు మరో 21 మందిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా ప్రకటించిందని ఆప్ జిల్లా కన్వీనర్ గురజాల శశికుమార్ చౌదరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని మీడియా నివేదికలు చెబుతున్నాయన్నారు. ఎందుకంటే కోర్టు వారిపై ఎటువంటి ప్రాథమిక ఆధారాలు లభించలేదని మరియు దర్యాప్తు సంస్థలను విమర్శించిందని ఆయన వెల్లడించారు. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ మద్యం విధానం కేసులో అరవింద్ కేజ్రీవాల్ మరియు మనీష్ సిసోడియాను నిర్దోషులుగా ప్రకటించిందన్నారు. ఈ కేసులో కవితతో సహా మరో 21 మంది కూడా నిర్దోషులుగా ప్రకటించబడ్డారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం అరవింద్ కేజ్రీవాల్,ఆప్ పార్టీకి లభిస్తున్న ఇమేజినీ దెబ్బతీసేందుకు ఢిల్లీ మద్యం కేసులో అక్రమంగా ఇరికించిందని సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీ పెద్దలకు చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి విధానాలకు స్వస్తి పలకాలని ఆయన హితవు పలికారు.

# విగ్రహ ప్రతిష్టకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు

**- శ్రీనందీశ్వర ఆలయ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:**నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలను ఆలయ కమిటీ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. 5 రోజుల పాటు ఆలయంలో చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. గ్రామస్తుల సహకారంతో నందీశ్వర ఆలయం నిర్మాణం చేపట్టడం జరిగిందని, నిర్మాణానికి మొదటిగా రూ. 35 లక్షలతో నిర్మించాలని అనుకున్నట్లు తెలిపారు. అయితే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ రెడ్డిని కలిసి ఆలయానికి సహకరం చేయాలని కోరగా రూ. 1.60 కోట్లు మంజూరు చేశారన్నారు. మిగతా డబ్బులు దాతల ఆర్థిక సహకారంతో ఆలయం నిర్మాణం రూ. 6 కోట్లుతో నిర్మించడం జరిగిందన్నారు. అంగరంగ వైభవంగా వేడుకలు చేపట్టడం జరిగిందని, పోలీసుల సహకారంతో వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించారన్నారు.. పోలీసులకు, విద్యుత్ అధికారులకు, వైద్యం, జర్నలిస్టులు, ఆయా శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 5 రోజుల పాటు జరిగిన వేడుకలకు 2 లక్షల మంది హాజరయ్యారని, వీరందరికీ సేవా కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలజాతీయ సైన్స్ డే వేడుకలు





**బద్వేల్ మేజర్ న్యూస్:**బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు హై స్కూల్ ప్లస్ నందు జాతీయ సైన్స్ డే వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడినవి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారత మహానీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ గారు కనుగొన్న “రామన్ ఎఫెక్ట్” ఆవిష్కరణకు స్మారకంగా జాతీయ సైన్స్ డే సందర్భంగా నిర్వహించారు. శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యతను సమాజానికి చాటిచెప్పడం, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ శాస్త్రీయ ప్రదర్శనలు, మోడల్ ఎగ్జిబిషన్లు, క్విజ్ పోటీలు, వ్యాసరచన, శాస్త్రీయ ప్రసంగాలు మరియు సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలు నిర్వహించబడినవి. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబించే విధంగా పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు (రెనివబుల్ ఎనర్జీ), వర్షపు నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, డిజిటల్ సాంకేతికత, ఆరోగ్య మరియు హైజీన్ అంశాలపై అద్భుతమైన నమూనాలు రూపొందించారు.

కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, “విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను గమనిస్తే వారి లోని శాస్త్రీయ ఆలోచన, విశ్లేషణాత్మక దృష్టి, సృజనాత్మకత స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇటువంటి ఆవిష్కరణలు భవిష్యత్తులో నూతన భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేస్తాయి. ప్రపంచ పటంలో భారతదేశం మరింత ఉన్నత స్థానాన్ని పొందడానికి యువత శాస్త్ర విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించారు. బాలికల కళాశాల ఇంచార్జ్ ఇ. జకరయ్య , ఇంచార్జ్ హెడ్ మాస్టర్ ఎ. రామయ్య, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి. భారతి తదితరులు మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానం విద్యార్థులలో సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుతుందని, ప్రయోగాల ద్వారా నేర్చుకోవడం వలన జ్ఞానం శాశ్వతమవుతుందని పేర్కొన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు కొండారెడ్డి, నరసింహారెడ్డి, తిరుపాలయ్య, సరళాదేవి, రామకృష్ణయ్య, సంపూర్ణమ్మ, ఓబయ్య, వెంకటసుబ్బయ్య, కృష్ణకుమారి, శాంతి, ప్రసాద్ రావు, పద్మజాదేవి, భాస్కర్ బాబు తదితరులు విద్యార్థులకు శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యతను వివరిస్తూ, రోజువారీ జీవితంలో శాస్త్రం పాత్రను వివరించారు. విద్యార్థులను పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేయబడినవి. ఈ జాతీయ సైన్స్ డే వేడుకలు విద్యార్థులలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించి, సృజనాత్మకతకు వేదికగా నిలిచి, పాఠశాల ప్రతిష్టను మరింతగా చాటిచెప్పాయి. కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు



